తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ

: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 77 పేజీలు: 10+4 వెల: 6.50





జగ్గయ్యపేట పట్టణంలో క్రైస్తవ సహోదరుల గుడ్ ఫ్రైడే యాత్రలో శిలువ మోస్తున్న ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

## యేసుక్రీస్తు చేసిన మహాత్యాగానికి
# ప్రతీక గుడ్ ఫ్రైడే
## ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం క్రైస్తవ సహోదరుల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే శిలువ యాత్ర భక్తిభావంతో అద్భుతంగా జరిగింది. యేసుక్రీస్తు చేసిన మహాత్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అంటూ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ శిలువ మోశారు. గుడ్ ఫ్రైడే గురించి ఎంఎల్ఏ రాజగోపాల్ వివరిస్తూ మనిషి కేవలం తన కోసమే మరణిస్తాడని, ఏసుప్రభువు మనందరి పాప పరిహారార్థమై తన ప్రాణాన్ని త్యాగంచేశారని, పరిశుద్ధ రక్తాన్ని శిలువపై చిందించటం ద్వారా మనందరికీ రక్షణ తీసుకువచ్చి పాపం నుండి విడుదలచేశారని అన్నారు. అనంతరం ఆర్సీఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు కోదాడ రోడ్ లో జరిగిన శిలువ యాత్రలో పాల్గొని శిలువను భుజానికెత్తుకుని మోశారు. క్రైస్తవులందరికి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు.

# సమసిపోని గోవుల మృత్యుఘోష

>> 21 గోవులు, అక్టోబర్లో 19గోవులు, నవంబర్లో 13,డిసెంబర్లో 14గోవులు మృతిచెందాయి. 2025 జనవరిలో 18గోవులు, ఫిబ్రవరిలో 13గోవులు,మార్చినెలలో 12గోవులు వృద్ధాప్యం, వ్యాధుల కారణంతో 191 గోవులు మృతి చెం దాయనేది గోశాల అధికారుల వ్యాఖ్యలు.గోవులు మరణించడంపై అసలు విషయాలు ఏమిటనేది వెలుగుచూస్తే దాతలు, భక్తుల్లో టిటిడిపై ఉన్న విశ్వాసం సన్నగిల్లే అవకాశం లేకపోలేదు.

**గోవుల మరణాల ఉదంతంవెనుక అసలు కథేంటో!?:**
హిందువుల విశ్వాసంతో భావించి పూజించే గోమా త విషయంలో టిటిడి ధార్మికసంస్థ ఎంతో బాధ్యతతో కర్తవ్యాన్ని నిర్వర్తించాల్సిన అవసరం కూడా ఉంది. ఇందుకోసం గోసంరక్షణ ట్రస్ట్ ను కూడా నిర్వహిస్తోంది. ఈ ట్రస్ట్ కు దాతలు విరాళాలందిస్తున్నారు. దేశీయ గోవులను కూడా పలువురు దాతలైన మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్లు ఇతర రాష్ట్రాల నుండి తీసుకువచ్చి అందజేశారు. వీటికి గత ఐదేళ్ళ వైసిపి పాలనలో రెండేళ్ళుగా దేశీయగోవులు గోశాలలో ఉన్నాయి. గోవులను తల్లిలా భావించి దాణా,సమయానికి కూలంగా సంరక్షణ సపర్యలు చేస్తున్నామని ఐదురోజుల క్రిందట టిటిడి ఇఒ శ్యామలరావు మీడియాకు వెల్లడించారు.గత ఐదేళ్ళలో వైసిపి పాలకమండలి పెద్దలు కాలంచెల్లిన మందులు, పురుగులు పడ్డదాణా ఇవ్వారని విజిలెన్స్ నివేదికల్లో రికార్డుల్లో నమోదైందన్నారు. దానివల్లే గోవులు పెద్దసంఖ్యలో వయోభారం, వ్యాధులతో మరణించాయని పేర్కొన్నారు. దాణా మందుల సరఫరా కాంట్రాక్టర్లతోనూ అక్రమాలు,అవకతవకలు జరిగాయని ,ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇఒనే సంచలన వ్యాఖ్యలు చేశారు. మరీ ఇన్ని జరుగుతున్నా గత ఐదేళ్ళలో ఎన్ని గోవులు చనిపోయాయి, ఎందుకు చనిపోయాయనేది ప్రస్తుత టిటిడి అధికారులు కూడా వెల్లడించడంలేదు. కూటమి ప్రభుత్వం హయాంలోని పాలకమండలి బాధ్యతలు చేపట్టిన తరువాత వందరోజుల్లోనే గోవులు మరణించాయని భూమన బహిర్గతం చేయడంతోనే వెలుగుచూసింది.ఆయన ఆరోపణలపై ఒక్క గోవుకూడా మర ణించలేదని, 23గోవులు మాత్రమే చనిపోయాయని, కాదు 40 గోవులు, మరో అధికారి 43గోవులు వయోభారం, వ్యాధులతో మరణించాయని చెప్పడం అనుమానాలకు బలమైన కారణంగా మారింది.

**దుమారంరేపుతున్న సుబ్రమణ్యస్వామి వ్యాఖ్యలు:** టిటిడి గోశాలలో పెద్దసంఖ్యలో గోవులు మరణిస్తే ఎందుకు అధికారులు వెల్లడించలేదని, పైగా గోవుల మరణాలపై దాపరికం చేశారనేది మాజీకేంద్రమంత్రి సుబ్రమణ్యస్వామి విరుచుకుపడుతున్నారు. సామాజిక మాధ్యమం వేదికగా ఆయన ఎస్వీగోశాలలో గోవుల మరణాలపై సమగ్రదర్యాప్తుకు సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని ప్రకటించడం ఎక్కడకు దారితీస్తుందనేది ఇప్పుడు టిటిడి వర్గాల్లో సంచలనంగా మారింది. అంతేగాక గోవుల మృతిని వెలికితీసిన భూమనపై కేసులు పెట్టడాన్ని ఆయన తప్పుబట్టారు. ఛైర్మన్ బిఆర్నాయుడుపై కీలక వ్యాఖ్యలు చేశారు. సరైన సంరక్షణ లేకపోవడంవల్లే ఈ పరిస్థితి ఆయన పేర్కొన్నారు.

## గోవుల మరణాలను రాజకీయ లబ్ధికోసం వాడుకోవద్దు

>> ఆరోపణలకు ఇక ఫుల్స్టాప్ పెట్టాల్సిందిగా ఆయన కోరారు. శుక్రవారం ఉదయం తిరుపతిలోని కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గోశాల విషయాన్ని రాజకీయలబ్ధికోసం వాడుకో వద్దని, తాను చేతులుజోడించి కోరుతున్నానన్నారు. హైద్రాబాద్ నుండి సృష్టించి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించవద్దన్నారు. ఇంతటితో రాద్ధాంతం మానుకోవాలని అన్నారు. వ్యవస్థలను ధ్వంసం చేసే రీతిన బీజేపి ప్రయత్నం చేస్తోందని ఆయన దుయ్యబట్టారు. ఆర్ఎస్ఎస్ వ్యక్తులను గవర్నర్లుగా నియమించింది ,రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని అన్నారు. కొన్ని రాష్ట్రాల్లో గవర్నర్లదే పెత్తనంగా మారిందన్నారు. గవర్నర్ల నిర్ణయాలపై పలురాష్ట్రాలు సుప్రీంను ఆశ్రయించినట్లు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును ఉపరాష్ట్రపతి ఆక్షేపించడం తగదన్నారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రీఎంబర్స్మెంట్పై ప్రత్యేక దృష్టి సారించాలని ,ప్రభుత్వ తీరును ఆయన తప్పుబట్టారు.



# చత్తీస్గఢ్లో ఎన్కౌంటర్
## తప్పించుకున్న పలువురు మావోయిస్టులు
## సుకుమా జిల్లాలో 22 మంది మావోయిస్టులు లొంగుబాటు
## భారీగా నగదు, ఆయుధాలు, సామాగ్రి స్వాధీనం
## వీరిపై రూ.40లక్షల రివార్డు

**చర్ల: ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ఛత్తీస్గఢ్ దండకారణ్యంలోని నారాయణ్ పూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగినట్లు తెలుస్తుంది. ఈ ఎన్ కౌంటర్ లో పలువురు మావోయిస్టులు తప్పించుకున్నట్లు సమాచారం కోహ్కామెటా పోలీస్ స్టేషన్ పరిధిలోని కకోది కుమురాడి అటవి ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోలు తారసపడటంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు లు జరిగాయి.ఈ ఎదురు కాల్పుల్లో పెద్ద కేడర్ చెందిన మావోలు మృతిచెంది ఉంటారని భద్రతా బలగాలు భావిస్తున్నాయి. పలువురు గాయపడే అవకాశం ఉందని ఎన్ కౌంటర్ ఘటన ప్రాంతంలో భారీమొత్తంలో ఆయుధాలను మందుగుండు సామాగ్రి ఆరు లక్షల రూపాయల నగదును భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎన్ కౌంటర్ పై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది..

**22 మంది మావోయిస్టులు లొంగుబాటు:** ఛత్తీస్గఢ్ లోని సుకుమా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు.లొంగిపోయిన వారిపై 40 లక్షల రివార్డు ఉంది.వీరిలో తొమ్మిది మంది మహిళలు 13 మంది పురుషులు ఉన్నారు.సుకుమా పోలీసులు చేపట్టిన నెల్ నార్ పథకం పట్ల ఆకర్షితులై లొంగిపోయారని ఎస్పీ తెలిపారు.వీరికి ప్రభుత్వం తరుపున ఆర్థికసాయం పునరావాసం కల్పిస్తామని ఆయన తెలిపారు.

# మహిళల భద్రతకు ప్రాధాన్యం

>> శిక్షిస్తాం. ఇకపై ఎవరైనా భూ కబ్జా అనాలంటే భయపడాలి. నేరాలు చేసి ,సాక్ష్యాలు తారుమారు చేసి తప్పించుకునే వారికి కాలం చెల్లింది రాత్రి సమయంలో డ్రోన్ పెట్రోలింగ్ చేస్తాము. సీసీ టీవీ కెమెరాలు పెడుతున్నాం.. 26 సైబర్ సెక్యూరిటీ స్టేషన్లు పెడుతున్నం. నేరస్థులను వెంటనే పట్టుకుంటాం. నేను సమైక్యాంధ్రలో ప్రతి రెవెన్యూ డివిజన్ కు పోలీస్ డ్రాగ్స్ ను పెట్టి నేరాలకు అడ్డుకట్ట వేశాను. చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసారు.నేరాలను కప్పిపుచ్చేందుకు ప్రయత్నించారు.సంచలనం కలిగించిన వివేకానంద హత్య ఉదంతం తలుచుకుంటే ఆందోళన కలుగుతుంది. ఆ కేసుకు సంబంధించి 6 మంది సాక్ష్యులు చనిపోవడంపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. 2019లో వివేకా హత్య జరిగింది. మొదట వివేకా గుండెపోటుతో చనిపోయినట్టు వాట్సాప్ మెసేజ్ వచ్చింది. ఎన్నికల హడావుడిలో నేనూ అదే నిజమనుకున్నాను. నేరస్థులు ఏ విధంగా ట్రాప్ లో వేస్తారో ఇదో ఉదాహరణ. మధ్యాహ్నానికి బాడీ పోస్టుమార్టమ్ చేయాలని ఆయన కూతురు సునీత అడిగారు. ఆవిడ పోస్టుమార్టమ్ అడగకపోతే నిజం సమాధయ్యేది. అప్పటివరకూ గుండెపోటు అని ప్రచారం చేసిన టీవీ చానల్ పోస్టుమార్టమ్ తర్వాత మాట మార్చింది. నారాసుర రక్త చరిత్ర అని నాపై విష ప్రచారం చేశారు. ఇలాంటి అరాచకాలు చేసి కూడా రాజకీయాలు చేశారు. నా 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎక్కడా హత్యా రాజకీయాల మరక అంటకుండా ఉన్నాను. హత్యారాజకీయాలు చేసిన వారికి ప్రజాక్షేత్రంలో శిక్ష పడేలా చేశాను. రాజకీయ ముసుగులో నేరాలు చేసి తప్పించుకుంటానంటే ఈ ప్రభుత్వంలో సాగనివ్వను. ప్రజలకు భద్రతకల్పించడం మన బాధ్యత. నియోజకవర్గాల్లో శాంతిభద్రతల పర్యవేక్షణ ఎమ్మెల్యేల బాధ్యత. పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తాం. ప్రభుత్వం ఉదాసీనంగా ఉంటే పేట్రేగుతారు. ప్రభుత్వం కఠినంగా ఉంటే అందరూ లైన్ లోకి వస్తారు. ప్రేమ పేరుతో అమ్మాయిలను ట్రాప్ చేసేవారి తాట తీస్తాం. గత టీడీపీ ప్రభుత్వంలో గుంటూరు జిల్లా దాచేపల్లిలో చిన్నారిపై అత్యాచారం జరిగింది. 18 టాస్క్ ఫోర్స్ లు నియమించి ప్రభుత్వ యంత్రాంగాన్ని అక్కడ మోహరించాను. ప్రభుత్వం శిక్షిస్తుందనే భయంతో నిందితుడు ఉరేసుకుని చనిపోయాడు. ఆడబిడ్డల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని ఆనాడు విజయవాడలో ర్యాలీ నిర్వహించాం. మహిళల రక్షణ కోసమే శక్తి యాప్ తెచ్చాం. ఆడబిడ్డలపై అత్యాచారాలకు ఒడిగడితే అదే వారికి చివరిరోజు. అత్యవసర పరిస్థితులు లేక ఆపదలో చిక్కుకున్నప్పుడు మహిళలు శక్తి యాప్ లో ఫిర్యాదు చేస్తే చాలు...నిమిషాల వ్యవధిలో పోలీసులు వచ్చి రక్షిస్తారు. గత ప్రభుత్వంలో దిశా యాప్ అని ప్రచారం చేశారు. ఏమైంది దిక్కుమాలిన యాప్ గా మిగిలింది. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులదే. మహిళల భద్రత విషయంలో అప్రమత్తంగా లేకపోతే పోలీసులపైనా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**గుడ్ ఫ్రై డే సందర్భంగా సీఎం చంద్రబాబు సందేశం**
గుడ్ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులకు సీఎం చంద్రబాబు ఎక్స్ ఖాతాలో సందేశం ట్వీట్ చేసారు. శరీరంలోకి మేకులు దించిన సమయంలో కూడా ఆ దేవదూత శాంతినే ప్రబోధించాడు అందుకే ఆయన చూపిన మార్గం అనుసరణీయం క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన బోధనలు పాటిస్తూ సర్వ మానవ సమానత్వాన్ని, శాంతిని నెలకొల్పేందుకు కృషి చేద్దామని పేర్కొన్నారు.

# ఉచ్చులోపడి చిరుత మృతి
## విచారణకు డిప్యూటీ సిఎం పవన్ ఆదేశం



**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉచ్చులోపడి చిరుత బలి కావడంపై విచారణకు ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. అంశాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు.అన్నమయ్య జిల్లా పొన్నూటిపాళెం సమీపంలో ఉచ్చులో చిక్కుకొని చిరుత బలయిన ఘటనపై సమగ్ర విచారణ చేయాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ మేరకు పి.సి.సి.ఎఫ్. చలపతిరావుని విచారణ అధికారిగా నియమించారు. పొన్నూటిపాళెం వద్ద ఆడ చిరుత ఉచ్చులోపడిపోయి కొన్ని గంటల పాటు పెనుగులాడి చనిపోవడం, ఆ చిరుత కడుపులో రెండు కూనలు ఉండటం, ఆ కూనలు కూడా గర్భంలో చనిపోయిన విషయాలు పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చాయి. క్షేత్ర స్థాయి నుంచి అందిన ప్రాథమిక సమాచారాన్ని, శాఖాపరంగా ఇచ్చిన సమాచారాన్నిపరిశీలించారు. ఘటనచోటు చేసుకున్న అనం తరం సంబంధిత అధికారులు ఏ విధంగా స్పందించారనేవిషయాన్నీ తెలియచేయాలని ఆదేశించారు. అటవీప్రాంతాల్లోనూ, అటవీ ప్రాం తాన్ని సమీప గ్రామాల్లో జంతువుల కోసం ఉచ్చులు వేసేవేటగాళ్ళు, ఆతరహా నేరాలు చేస్తు న్నవారిపై నిఘా ఉంచాలని ఉప ముఖ్య మంత్రి స్పష్టంచేశారు. పొన్నూటిపాళెం ఘటనపై విచా రణను పర్యవేక్షించాలని అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావుకి దిశానిర్దేశం చేశారు.

## చలించిన ఉప ముఖ్యమంత్రి
# గిరిజనులకు పాదరక్షల పంపిణీ

**డుంబ్రిగుడ, రూరల్,ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉదారత భావాన్ని చాటుకున్నారు. ఈనెల 7న పోతంగి పంచాయతీ పీటీజీ గ్రామం పెదపాడులో ఆయన పర్యటించారు. ఆ గ్రామస్థులతో ముఖాముఖీ కార్యక్రమంతో మమేకమయ్యారు. సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన పాదరక్షలు లేకుండా అక్కడి గిరిజనులు ఉండడంపై చలించి పోయారు. ఆ కార్యక్రమంలో ఘనంగా స్వాగతించి చెప్పులు లేకుండా నేరుగా ఆయనతో పొంగి మిత్తు అనే గిరిజన వృద్ధురాలు పాదరక్షలు లేకుండా నడుస్తూ మమేకమయ్యారు. గిరిజనుల వినతితో గ్రామాభివృద్ధికి అన్ని పరిష్కరిస్తామని హామీనిచ్చారు. దీనిలో భాగంగానే ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎన్ఆర్జీఎస్ ఉన్నత యంత్రాంగం నుంచి చిన్నారుల నుంచి పెద్దల వరకు ఎంతమంది ఉన్నారు.

ఎన్ని కుటుంబాలు ఉన్నాయి. వారికి ఏ సైజులో చెప్పులు ఆవరసమో సర్వేను చేయించారు. సర్వేను పూర్తి చేసిన యంత్రాంగం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించి ఆ యన కార్యాలయ సిబ్బందితో గురువారం పాదరక్షలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.. ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది బోయిపల్లి పవన్తోపాటు బృంద సభ్యులు, స్థానిక సర్పంచి వెంకటరావు, వార్డు సభ్యుడు రామునాయుడు సమక్షంలో పాదరక్షలు పంపిణీ చేశారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉదారతకు ఆ గ్రామ గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. 87 కుటుంబాలు నుంచి 345 మంది గిరిజనులకు పాదరక్షలు పంపిణీ చేశారు. ఏపీఎం దొరబాబు, షీల్డ్ అసిస్టెంట్ శాంతకుమారి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మూడు రోజులపాటు తేలికపాటి వర్షాలు

>> అన్నమయ్య జిల్లాల్లో పిడుగులతో పాటు తేలికపాటి వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ,పల్నాడు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులు పడటంతో పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలకు అవకాశముందని పేర్కొంది.ఇప్పటికి నంద్యాల జిల్లా గోస్పాడు, రుద్రవరంలో 42.1 డిగ్రీలు, వైఎస్సార్ జిల్లా వేంపల్లెలో 41.5, తిరుపతి జిల్లా మంగనెల్లూరులో 41.4, కర్నూలులో 40.7డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది. 36ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయని వెల్లడించింది.

# యునెస్కో గుర్తింపు

>> ఉన్న ప్రతిభారతీయుడికి ఇది గర్వకారణమైన క్షణం. యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్లో భగవద్గీత, నాట్యశాస్త్రం చేర్చడం అంటే మన కాలాతీత జ్ఞానం, గొప్ప సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా దక్కిన ఘనమైన గుర్తింపు. గీత, నాట్యశాస్త్రం శతాబ్దాలుగా నాగరికత, చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి" అని ప్రధాని మోదీ అన్నారు.యునెస్కో తన మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్లో 74 కొత్త డాక్యుమెంటరీ హెరిటేజ్ కలెక్షన్స్ జోడించింది. దీనితో తాజాగా లిఖిత సేకరణల సంఖ్య మొత్తం 570కి చేరుకుంది. నాట్యశాస్త్రం కళా ప్రదర్శనలకు సంబంధించి ఒక ముఖ్యమైన గ్రంథంగా పరిగణిస్తారు.

# మద్యం విక్రయాల్లో కసిరెడ్డే కీలకం

>> మోసం చేసింది తనను కాదని పార్టీని.. ప్రజలనని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్, అమరావతిలో జరిగిన భేటీల్లో.. జరిగిన విషయాలపై ఉన్నతాధికారులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పానన్నారు. నాటి సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి ఈ సమావేశాలకు వచ్చారా? అని ప్రశ్నించగా.. తనకు గుర్తు ఉన్నంత వరకు వాళ్లెవరూ ఈ సమావేశాలకు రాలేదని తెలిపానన్నారు.

కిక్ బాక్స్ గురించి చర్చించారా? అని ప్రశ్నించగా.. తనకు తెలియదని చెప్పానని పేర్కొన్నారు. అలాగే రాజ్ కసిరెడ్డి వసూలు చేసినవి ఎవరికి వెళ్లాయో కూడా తనకు తెలియదనిఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అరబిందో వద్ద రూ. వంద కోట్లు అప్పుగా ఇప్పించానని.. అందుకు 12 శాతం వడ్డీకి చెల్లింపులు జరిగేలా అప్పు ఇప్పించానని సిట్ అధికారుల ఎదుట చెప్పినట్లు తెలిపారు. ఇక డీకార్ట్, అదాన్ కంపెనీలకు అప్పులు సైతం ఇప్పించానన్నారు. ఒకరికి రూ. 60 కోట్లు, మరొకరికి రూ. 40 కోట్లు ఇచ్చారని చెప్పానన్నారు. ఈ విచారణలో మరోసారి పిలిచినా వస్తానని.. సిట్ అధికారులకు తాను చెప్పానన్నారు. ప్రాంతీయ పార్టీల్లో నెంబర్ 2 స్థానం ఉండదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. పార్టీ అధికారంలో లేని సమయంలో అన్నీ తానే చూసుకున్నానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇక అధికారంలోకి వచ్చాక నెంబర్ 2 అనేది మిధ్యగా భావించానని తెలిపారు.

తనను వెన్నుపోటు దారుడనని వైఎస్ జగన్కు చెప్పారని.. దీంతో 2వ స్థానం నుంచి తాను 2 వేల స్థానంకు పడిపోయానని చెప్పారు.రాజ్యసభకు తాను పోటీలోనే లేనన్నారు. ప్రజలు కోరుకుంటే రాజకీయాల్లోకి వస్తానని చెప్పారు. కోటరీ వల్లే తాను వేదన చెంది వైసీపీని వీడానంటూ పార్టీ వీడడానికి గల కారణాన్ని విజయసాయి వివరించారు సిట్ అధికారులు తనను 4 ప్రశ్నలు అడిగారని, తన జవాబులతో సంతృప్తి చెందారని భావిస్తున్నా నన్నారు.

రాజ్ కసిరెడ్డిని ప్రశ్నిస్తే మరిన్ని వివరాలు తెలుస్తాయని వ్యాఖ్యానించారు. రాజ్ కసిరెడ్డి అనే వ్యక్తి తెలివైన క్రిమినల్ అని అన్నారు. ఇక ప్రాంతీయ పార్టీల్లో నెంబర్2 అనేది ఉండదని, కోటరీ తనపై లేనిపోనివి చెప్పి జగన్ మనసు మార్చిందని మరోసారి చెప్పారు.

కోటరీ వేధింపులు తాళలేక అనేక ఇబ్బందులు పడ్డానన్న విజయసాయి రెడ్డి, తన స్థానం నెంబర్2 నుంచి 2000కు పడిపోయిందని వ్యాఖ్యానించారు.



పెదపాడులో గిరిజనులకు చెప్పులు పంపిణీ చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

# విద్యుత్ సంస్థల్లో కీలక పోస్టుల భర్తీ

>> పాటు ఇంకొకరి పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తుంది.వారిలో ఒకరిని ఖరారు చేసే అవకాశం ఉంది. గత ప్రభుత్వంలోని పెద్దలతో అంటకాగిన కొందరు అధికారులు మళ్లీ డైరెక్టర్ పోస్టులను దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అప్పట్లో డైరెక్టర్లుగా పనిచేసి, ఆరోపణలు ఎదుర్కొన్న వారు కూడా ఇందులో ఉండడం గమనార్హం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 14 మంది డైరెక్ట రాజీనామా చేవారు. వారిలో కిందరు బహిరంగంగా ప్రభుత్వ పెద్దలకు అనుకూలంగా పనిచేశారన్న ఆరోపణలు ఉన్నాయి. అలాంటి వారంతా మళ్లీ దరఖాస్తు చేశారు. మళ్లీ వారిలో కొందరికి అవకాశం కల్పించినా కూటమి ప్రభుత్వ విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. డైరెక్టర్ల పోస్టుల కోసం మొత్తంగా 189 మంది నుంచి దరఖాస్తులు అందాయి. పోటీ తీవ్రంగా ఉండటంతో ఇంటర్వ్యూలు పూర్తిచేసినా తుది జాబితా తయారు చేయడం అధికారులకు ప్రయాస పడాల్సిన పరిస్థితి జెన్కో డైరెక్టర్ గా నేగి పేరు వినిపిస్తోంది. ఆయన దక్షిణ రైల్వేలో కీలకమైన పోస్టులో పనిచేయడంతోపాటు సింగరేణి కాలరీస్లో ఐదేళ్లు బాధ్యతలు నిర్వర్తించారు. డైరెక్టర్ గా సుజయ్, థర్మల్ డైరెక్టర్గా బాబ్జి ఫైనాన్స్ డైరెక్టర్గా ఐఆర్ఎస్ అధికారి సీతారామరాజు పేర్లు దాదాపు ఖరారైనట్లు తెలిసింది. డైరెక్టర్ ఎవరనేది తెలియాల్సి ఉంది. ట్రాన్స్కోలో డైరెక్టర్ టెక్నికల్గా టీవీరావు పేరును ఖరారు చేసే అవకాశం ఉందని సమాచారం. ఎస్పీడీసీఎల్లో డైరెక్టర్ అయూబ్ఖాన్ డైరెక్టర్ లక్ష్మీనర్సయ్య, డైరెక్టర్ గురవయ్య పేర్లు ఖరారయ్యే అవకాశం ఉంది. ఈపీడీసీఎల్లో టెక్నికల్ డైరెక్టర్గా సూర్యప్రకాష్, ఆపరేషన్స్ డైరెక్టర్గా వనజ పేర్లు వినిపిస్తున్నాయి. సీపీడీసీఎల్ టెక్నికల్ డైరెక్టర్గా మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ గా టీవీఎస్ఎన్ మూర్తి పేర్లు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈయన ఈపీడీసీఎల్ సీజీఎంగా పనిచేస్తున్నారు. చంద్రబాబు తిరిగి వచ్చిన తర్వాత సీఎండీలు, డైరెక్టర్లను ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. పదవుల కోసం కొన్ని నెలల నిరీక్షణకు వచ్చే వారంలో తెరపడే అవకాశం ఉంది. గత వైకాపా ప్రభుత్వం సీఎండీలు, డైరెక్టర్ల నియామకంలో అడ్డగోలుగా వ్యవహరించిందన్న ఆరోపణలు ఉ ఈ కారణంగా విద్యుత్ సంస్థల్లో ఒక రకంగా విధ్వంసమే జిరగింది. నియామకాల్లో సంస్థకు మేలు చేయాలన్న భావజాలం ఉన్నవారికి అవకాశం కల్పిస్తే గతంలో జరిగిన నష్టాన్ని కొంతమేర భర్తీ చేయడం సాధ్యమవుతుంది. డిస్కంలలో చేపట్టే అభివృద్ధి పనుల్లో లొసుగులు కొందరు ఇంజినీర్లకు తెలిసినంతగా మరెవరికీ తెలవదు. మూడు డిస్కంల సీఎండీలుగా విద్యుత్ ఇంజినీర్లు పనిచేసిన సమయంలో అభివృద్ధి పనుల మాటున రూ.వేల కోట్ల అక్రమాలు జరిగాయన్న ఆరోపణలున్నాయి. సీఎండీలుగా ఇంజినీర్లకు బదులు ఐఏఎస్ అధికారులున్న చోట్ల మాత్రం పరిస్థితి కొంత అదుపులో ఉంది. దీంతో సీఎండీలుగా ఐఏఎస్లను నియమిస్తే మేలన్న అభిప్రాయాన్ని విద్యుత్తు సిబ్బంది వ్యక్తం చేస్తుందిజ గత ప్రభుత్వంలో మూడు డిస్కంలకూ విద్యుత్ ఇంజనీర్లనే సీఎండీలుగా నియమించింది. ఎస్పీడీసీఎల్ సీఎండీగా తొలుత కర్నూలు జిల్లాకు చెందిన పుల్లారెడ్డి పేరు వినిపించింది. మారిన సమీకరణాల దృష్ట్యా ఆయన్ను సీపీడీసీఎల్ సీఎండీగా నియమించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉందని విశ్వసనీయ సమాచారం. ఎస్పీడీసీఎల్ సీఎండీగా కూడా ఇంజినీర్నే నియమించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

## బీసీఐ కోచైర్మన్ వై.ఆర్.సదాశివారెడ్డి పై దాడి
### దాడిని ఖండించిన ఆలూరు రామిరెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 18,ప్రభాతవార్త బ్యూరో:** బెంగళూరులోని తన చేంబర్లో బీసీఐ కో చైర్మన్ వై .ఆర్.సదాశివరెడ్డి శుక్రవారం కేసులను అధ్యయనం చేస్తూ విధి నిర్వహణలో ఉన్న సమయంలో ఒక కక్షిదారుడు చేంబర్లోకి ప్రవేశించి రాడ్లతోదాడి చేసిన ఘటన తీవ్రంగా కలచివేసింది అని,ఈ క్రూరమైన చర్య అని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ వైస్ చైర్మన్ ఆలూరు రామిరెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు. దేశంలో న్యాయవాదుల అత్యున్నత స్టాట్యుటరీ సంస్థ అయిన బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు కోచైర్మన్గా ఉన్న ఒక సీనియర్ అడ్వకేట్పై ఇలాంటి ఘటన చోటుచేసుకుంటే, సాధారణ న్యాయ వాదుల భద్రతపై ఎంతటి ప్రమాదం ఉందోస్పష్టంగా తెలుస్తోంది అన్నారు .ఇది ప్రజాస్వామ్యంపై ఒక సవాల్గా భావించాలి అని అభిప్రాయపడ్డారు.

## యాప్లను అణచివేస్తాం

>> సినీ తారాలు ప్రచారంతో నిర్వహించే బెట్టింగ్ యాప్ల వల్ల యువత జీవితాలు నాశనం అవుతున్నాయంటూ పౌరులు పెట్టిన పోస్ట్ పై మంత్రి లోకేశ్ స్పందించారు.

## వారం - వర్జ్యం

తేది : 19-04-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
కృ.షష్ఠి సా.6.18
మూల ఉ.10.18
వర్జ్యం రా.8.29-రా.10.11
దు.శే.5.50-ఉ.7.28
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృషభం:** మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఋణ వత్తిడులు తొలుగుతాయి. వస్తులాభం.

**సింహం:** కుటుంబ సమస్యలు పరిష్కారించుకుంటారు. ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కన్య :** వ్యాపారాలలో మార్పులు వుంటాయి. ఉద్యోగులకు స్థాన మార్పులు వుంటాయి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**తుల :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. ప్రయాణాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త కొంత గందరగోళం కలిగిస్తుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం:** ప్రయాణాలు లాభిస్తాయి. సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. వస్తు వస్త్రాలు కొనుగోలు.

**మీనం :** చేపట్టిన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. బంధువుల నుండి శుభవార్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
19-4-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 77 పేజీలు: 10+4 వెల: 6.50

రష్యాకు ఆయుధాలు.. జెలెన్స్కీ ఆరోపణలు అవాస్తవం

టెస్లా అధినేత మస్క్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

5లో



# భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు

## ప్రతి భారతీయుడికి ఇది గర్వకారణమైన క్షణం: ప్రధాని నరేంద్ర మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.ఏప్రిల్18:** యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు తార్కాణంగా పిలిచే పవిత్ర గ్రంథం భగవద్గీత, భరతముని రచించిన నాట్యశాస్త్రాలకు చోటు దక్కింది. భారతదేశ సంస్కృతి, చారిత్రక, తాత్విక వారసత్వానికి ప్రతీకలుగా గుర్తిస్తూ యునెస్కో ఈ గౌరవాన్ని కల్పించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఈ ఘనతపై ప్రధానిమోడీ సంతోషం వ్యక్తంచేస్తూ ఎక్స్‌లో ఇలా ట్వీట్ చేశారు. "ప్రపంచవ్యాప్తంగా >>2

# మహిళల భద్రతకు ప్రాధాన్యం



## వారి రక్షణ కోసమే 'శక్తియాప్'

## పేదల భూములకు రక్షణ

## అవగాహనకు ముమ్మర చర్యలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం స్త్రీల రక్షణ,భద్రత కోసం తీసుకున్న చర్యలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలని సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా అధికారులను ఆదేశించారు. మహిళల రక్షణకోసమే శక్తియాప్ తెచ్చామని చెప్పారు. పేదల భూములు కాపాడతామన్నారు.ల్యాండ్ గ్రాబింగ్ నిషేధం కింద కొత్త చట్టం తీసుకొస్తున్నామని వెల్లడించారు. వీటిని ప్రజలకు దగ్గరకు తీసుకుని వెళ్ళేందుకు అవగాహన చర్యలు ముమ్మరం చేయాలన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు తలెత్తాయని, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండాపోయిందని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై శాసనసభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రజలు భయం లేకుండా సంతోషంగా ఉండాలంటే లా అండ్ ఆర్డర్ చాలా ముఖ్యమని అన్నారు. గత పాలకుల అలస్వతం వల్ల రాష్ట్రంలో డ్రగ్స్ , గంజాయి వాడకం విపరీతంగా పెరిగింది. బాధ్యతకలిగిన ప్రతిపక్షంగా దీనిపై తెలుగుదేశం పార్టీ ఆందోళన చేస్తే తిరిగి మా కార్యలయంపైనే దాడులు చేశారు. ఏ రాజకీయ పార్టీకైనా పార్టీ కార్యాలయమంటే దేవాలయం. గతంలో ఎక్కడా పార్టీ ఆఫీస్ లపై దాడులు జరిగిన ఘటనలు నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో నేను చూడలేదు. రాజకీయ కక్షసాధింపులకు నేను దూరంగా ఉంటాను. గత పాలకులు కనీసం గంజాయి, డ్రగ్స్ పై సమీక్ష చేయలేదు. అసెంబ్లీలో చర్చించిన పాపాన పోలేదు. మత్తు పదార్థాలకు అల వాటు పడిన వారిలో మార్పు అంత తేలిగ్గా రాదు. వ్యవస్థీకృతంగా మారిన గంజాయిసాగు, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చాం. స్వార్థం కోసం గంజాయి పండించి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడకూడదు. ఎట్టి పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో గంజాయి పండించేందుకు వీల్లేదు. ఆధునిక టెక్నాలజీ ఉపయోగిస్తున్నాం. ఎక్కడికక్కడ ఏజెన్సీలను పెట్టి రాష్ట్ర సరిహద్దుల్లోకి కూడా డ్రగ్స్ రానివ్వము. గంజాయి సాగు చేసే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తాం.తమ పిల్లలు ఎలా ఉంటున్నారో తల్లిదండ్రులు కూడా నిరంతరం పర్యవేక్షణ చేయాలి. గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం ఎంతకైనా దిగజారారు. సోషల్ మీడియా ముసుగులో రోత పుట్టించే రాతలు రాశారు. మహిళలపై వ్యక్తిగత దూషణలు చేశారు. ఆడబిడ్డలు తలెత్తుకుని తిరగలేని విధంగా పోస్టులు పెట్టారు. అసెంబ్లీ లోపల, బయటా బూతులతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. వాటన్నింటికీ చెక్ పెట్టాం. అసెంబ్లీలో బూతులకు తావులేదు. అర్థవంతమైన చర్చ జరుగుతోంది. మరోవైపు తీవ్రవాదం అరికట్టాలి. మత సామరస్యం పెంచాలి. ముఠానాయకులు, రౌడీ అనే మాట వినపడకూడదని నేను గతంలో కూడా మెసేజ్ ఇచ్చి ఆచరణలో చేసి చూపించాను.గత పాలకులు చేసిన భూ మాఫియా అంతా ఇంతాకాదు. 22ఏ ఉపయోగించి భూ దందాలు చేశారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రభుత్వ, పేదల, ఫారెస్ట్ భూములు కొట్టేశారు. అందుకే కొత్తచట్టం తెస్తున్నాం. భూకబ్జాలకు పాల్పడితే కొత్తచట్టం ద్వారా కఠినంగా >>2

# బెట్టింగ్ యాప్‌లను అణచివేస్తాం

## మంత్రి లోకేష్



**విజయవాడ, ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** బెట్టింగ్ యాప్‌లపై తమ ప్రభుత్వ కఠినంగా వ్యవహరిస్తుందని ఏపీ మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.ఏ రాష్ట్రంలోని రీతిలో దేశానికే ఉదాహరణగా నిలిచే సమగ్ర బెట్టింగ్ వ్యతిరేక విధానంపై కృషి చేస్తున్నామని తెలిపారు.బెట్టింగ్ యాప్‌లపై ఒక యూట్యూబర్ "ఎక్స్"లో పెట్టిన పోస్టులపై మంత్రి లోకేశ్ స్పందించారు. ఆమేరకు ఆయన 'ఎక్స్' వేదికగానే లోకేష్ బదులిచ్చారు. ఇటువంటి బెట్టింగ్ యాప్ పేరుపొందిన సినితారలు, ఇతర ప్రముఖులు ప్రమోటర్స్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు.ఈ పో నిరంతర అవగాహన, బెట్టింగ్ యాప్‌లపై కఠిన శిక్షలు బెట్టింగ్ యాప్ ల నియంత్రణకు దీర్ఘకాలిక పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ ముప్పును అంతం చేయడానికి అన్ని చట్టపరమైన మార్గాలను అన్వేషిస్తామని తెలిపారు. బెట్టింగ్ యాప్‌లు జీవితాలను నాశనం చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. జూదానికి బానిసైన యువత నిరాశలోకి నెట్టబడిన వందలాది హృదయ విదారక ఘటనలు వింటున్నానని, ఇది ఆపుతామని స్పష్టం చేసారు. >>2

# విద్యుత్ సంస్థల్లో కీలక పోస్టుల భర్తీ

## ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ సంస్థల్లో పోస్టుల భర్తీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు వెల్లడించారు.ఆయా సమీక్షా సమావేశాలల్లో సీఎం చంద్రబాబు ప్రస్తావించిన అంశాలు,.సమాచారం మేరకు విద్యుత్తుసంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులతో పాటు ఇతర పోస్టులు భర్తీ చేస్తారు. రెండు డిస్కంల సీఎండీలతోపాటు ట్రాన్స్‌తో, జెన్‌కో, మూడు డిస్కంలలో డైరెక్టర్లను అధికారులు నియమించనున్నామన్నారు. ఇందుకు సంబంధించి ఇంధనశాఖ ఉన్నతాధికారులకు సమగ్ర నివేదిక పంపించాలని ఆదేశించినట్లు తెలిపారు. మూడు డిస్కంల్లో ఒక్కో పోస్టుకు ఇద్దరు ముగ్గురి పేర్లను ఖరారు చేశారు. అందులో ఎవరికి తుది జాబితాలో చోటు కల్పించాలనే దానిపైతీసుకోవాల్సి నిర్ణయం ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు.ఈ అంశంపై సీఎం చంద్రబాబునాయుడు యూరప్ పర్యటనకు వెళ్లే ముందు తుది జాబితాపై ఉన్నతాధికారులతో చర్చించనట్లు ఇంధన శాఖ వర్గాల సమాచారం. పస్తుత సీఎండీగా సంతోషరావు వ్యవహరిస్తున్నారు. ఆయన పదవీకాలం ఈ నెల 20తో ముగియనుంది. మరో డిస్కంకు సీఎండీగా నియమించేందుకు తీవ్ర ఒత్తిడి వస్తోంది. అయినా కొత్తవారికి అవకాశం కల్పించాలని ఆలోచనలో ఉన్నారు.ఇందుకుగాను మూడు పేర్లను పరిశీలిస్తున్నారు. అందులో ముగ్గురూ ఇంజినీర్లే ఉన్నట్లు తెలిసింది. గతంలో సీఎండీగా పనిచేసిన హెచ్‌వై దొర, ఈపీడీసీఎల్‌లో డైరెక్టర్‌గా పనిచేసిన శ్రీనివాసమూర్తి తో >>2

# మూడు రోజులపాటు తేలికపాటి వర్షాలు

**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వాతావరణ అనిశ్చితి ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు,వర్షాలతో భిన్న వాతావరణం నెలకొంది. పగటి పూట భానుడు నెత్తిన నిప్పుల కుంపటిని తలపిస్తున్నాడు. ఈ వేసవి చాలా హాట్ అన్న అంచనాలు నిజంచేస్తూ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. మరోవైపు సాయంత్రం కాగానే వాతావరణం చల్లబడిపోతోంది. హోరుగాలితో మొదలై చిటపట చినుకులు కురుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, పిడుగులతో వర్షాలు పడుతున్నాయి. రాబోయే 3 రోజుల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ విభాగం తెలిపింది. శుక్రవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, అనకాపల్లి, కాకినాడ, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, ఏలూరు, శ్రీ సత్యసాయి, వైఎస్సార్, >>2

## జెఇఇ మెయిన్ సెషన్-2 ఫైనల్ కీ విడుదల

# నేడు ఫలితాలు విడుదల

## ప్రకటించిన ఎన్‌టిఏ

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** దేశంలోని ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బిటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (జేఈఈ) మెయిన్స్-2కి సంబంధించిన ఫైనల్ కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) విడుదల చేసింది. ఇందుకు సంబంధించిన ఫైనల్ కీని ఎన్‌టిఏ శుక్రవారం మధ్యాహ్నం విడుదల చేసింది. మొదట జేఈఈ మెయిన్ రెండో విడత ఫైనల్ కీని గురువారమే విడుదల చేస్తామని ప్రకటించిన ఎన్‌టిఏ సాయంత్రం ఫైనల్ కీని అప్‌లోడ్ చేసింది. గురువారం సాయంత్రం జేఈఈ మెయిన్స్ ఫైనల్ కీని విడుదల చేసిన ఎన్‌టిఏ కొద్దిసేపటికే దానిని అధికారిక వెబ్‌సైట్ నుంచి తొలగించింది.దీంతో ఫలితాల కోసం ఎదురు చూసిన అభ్యర్థులు >>2

# సమసిపోని గోవుల మృత్యుఘోష

## పొంతనలేని వ్యాఖ్యలతో అన్నీ అనుమానాలే!?

**తిరుపతి,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలోని ఎస్వీగోశాలలో 191గోవులు మృత్యువాతపడిన ఉదంతంలో రాజకీయ రగడ సమసిపోలేదు. గురువారం అటు కూటమి ప్రజాప్రతినిదులు, ఇటు వైసిపి నేత సవాల్,ప్రతిసవాళ్లతో తిరుపతి ఉద్రిక్తంగా మారింది. పెద్దసంఖ్యలో గోవుల మరణాలకు కారణాలను మాత్రం టిటిడి పెద్దలు, గోశాల అధికారులు బహిర్గతం చేయలేని పరిస్థితి కనిపిస్తోంది. గోశాలలో ఉన్న గోవుల సంరక్షణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని, నాణ్యమైన దాణా,అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని టిటిడి అధికారులు వెల్లడించిన విషయాలు. అయితే ఒకే ఏడాదిలో 191 గోవులు మృతిచెందిన ఉదంతం వైసిపినేత, టిటిడి ట్రస్ట్‌బోర్డు మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి వెల్లడించే వరకు అటు టిటిడి పాలకమండలిగానీ ఇటు టిటిడి అధికారులు గానీ ఎందుకు పట్టించుకోలేదనేది ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు, గోసంరక్షకుల నుండి వ్యక్తమవుతున్న విమర్శలు. ప్రతినెలా పెద్దసంఖ్యలో గోశాలలోని గోవులు మరణిస్తే ఈ విషయాలను వెల్లడించడంచేయాలిగానీ బయటకు రానీయకుండా వాటిని ఏం చేస్తున్నారనే అనుమానాలు ఇప్పుడు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈ గోవుల కళేబరాలను రెస్టారెంట్లకు పంపుతున్నారా?అనే సందేహాలను బిజెపి సీనియర్‌నేత, మాజీ కేంద్రమంత్రి సుబ్రమణ్యస్వామి సంచలన ఆరోపణలు చేయడం అందరినీ ఆలోచనచేసేదిశగా తీసుకెళుతోంది. గోవుల మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని, దీనికోసం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని సామాజిక మాధ్యంలో వెల్లడించడం మరింత చర్చ,రచ్చకు దారితీస్తోంది. వయోభారం, వ్యాదుల కారణంగా గోవులు చనిపోతుండటం సహజమరణాలుగానే టిటిడి పాలక మండలి, టిటిడి అధికారులు మీడియాకు వెల్లడించడం కూడా బాధ్యతారాహిత్యమేనని విమర్శలు ఉన్నాయి. గోశాలలో వ్యాధుల బారిన పడినగోవులకు సరైన వైద్యం అందించలేక ,సరైన సంరక్షణ లేకపోవడం వల్ల గోవులకు ఈ పరిస్థితి దాపురించిందని ఆయన పేర్కొనడం దారుణంగా మారింది. మరీ ఈ పరిస్థితుల్లో ఇప్పటికే తిరుపతి గోశాలలో గత ఏడాది 2024 ఏప్రిల్‌లో అప్పటికే వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉం డటం, టిటిడి ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్‌గా కరుణాకర్‌రెడ్డి నేతృత్వం వహిస్తున్నాడు. ఆ సమయంలోనే 2024 ఏప్రిల్ నెలలో 17 గోవులు, మేనెలలో 18గోవులు, జూన్ నెలలో 13గోవులు మృత్యువాత పడ్డాయి. 2024 జూన్‌లో రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. 2024 జులైలో 18గోవులు, ఆగస్టులో 15, సెప్టెంబర్‌లో >>2



### గోవుల మరణాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకోవద్దు

### తిరుపతిలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**తిరుపతి,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచవ్యాప్తంగా టిటిడిపై ప్రజలు ఎంతోవిశ్వాసంగా ఉన్నారని, అటువంటి చోట రాజకీయాలు తగదని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె,నారాయణ హితవు చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసి లబ్ధిపొందేలా వివిధ రాజకీయపార్టీల నేతలు పరస్పర >>2

# మద్యం విక్రయాల్లో కసిరెడ్డే కీలకం



## సిట్ విచారణకు హాజరైన మాజీ ఎంపి విజయసాయి రెడ్డి

**విజయవాడ, ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం విక్రయాల్లో తాను ఎప్పుడు జోక్యం చేసుకోలేదని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. అప్పటి మద్యం విక్రయాల్లో కర్మ, కర్త, క్రియ అంతా రాజ్ కసిరెడ్డి అని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారంపై విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సిట్ విచారణకు విజయసాయిరెడ్డి హాజరయ్యారు. అనంతరం విజయసాయిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ రాజ్ కసిరెడ్డి మూడు కంపెనీలు ఏర్పాటు చేసి కొత్త మద్యం బ్రాండ్‌లను తయారు చేసి విక్రయించిన సంగతి తనకు తెలియదన్నారు. అందులో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి పాత్ర గురించి సైతం తనకు తెలియదని సిట్ అధికారులకు స్పష్టం చేశానన్నారు. తనను అడిగిన ప్రశ్నలన్నింటికి రాజ్ కసిరెడ్డి మాత్రమే సమాధానం చెప్పగలరని ఈ సందర్భంగా సిట్ అధికారుల ఎదుట చెప్పినట్లు విజయసాయిరెడ్డి వివరించారు. ఇక మూడు కంపెనీలను రాజ్ కసిరెడ్డి లీజుకు తీసుకున్నారా? అని ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో తాను పైవిధంగా సమాధాన మిచ్చానన్నారు. ఇక రాజ్ కసిరెడ్డి >>2

## మద్యం కుంభకోణం కేసులో

# నేడు విచారణకు రావాలని ఎంపి మిథున్‌రెడ్డికి సిట్ నోటీసులు



**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసుల్లో ఈ నెల19న విచారణకు హాజరు కావాలని ఏంపీ మిథున్‌రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది.ఈ కేసులో శుక్రవారం రావలసిన మిథున్‌రెడ్డి సిట్ నోటీసుపై హైకోర్టును ఆశ్రయించారు. తన విచారణను ఆడియో వీడియో రికార్డింగ్ చేయాలని కోరారు. ఇందుకు కోర్టు నిరాకరించడంతో ఆయన సిట్ ముందు హాజరు కావడం తప్పని సరిగా మారింది.అయితే విచారణ సందర్భంలో మిథున్‌రెడ్డితో ఇద్దరు న్యాయవాదులను వెళ్ళడాని హైకోర్టు అనుమతినిచ్చింది. అయితే వీరిలో ఒక్కరికి మాత్రమే విచారణ గమనించే అవకాశం కల్పించింది. దీంతో మిథున్ సిట్ 19న విచారణ అవసరమయ్యే దిశలో సిద్ధమవుతున్నట్లు సమాచారం.ఈ కేసులో కీలకం నిందితుడు కసిరెడ్డి రాజ్‌రెడ్డి తండ్రి ఉపేందర్‌రెడ్డి సిట్ శుక్రవారం విచారించింది.ఈ సందర్భంలో రాజ్ ఎక్కడకు వెళ్తానని ఇంట్లో చెప్పి వెళ్లారు.. ఎక్కడ ఉండే అవకాశం ఉంది.. ఎక్కువగా ఎక్క డకు వెళ్తుంటారు . ఎవరితో బాగా దగ్గరగా ఉం టారు.. వంటి ప్రశ్నలను సిట్ అధికారులు సం ధించారు. అన్నిటికీ తనకేమీ తెలియదనే సమా ధానం ఇచ్చినట్లు తెలిసింది. దరిమిలా శుక్రవారం మరోమారు విచారణకు రావాలని సిట్ అధికారులు సూచించడంతో విజయవాడలోనే ఉంటా నంటూ తాను బస చేసే హోటల్ వివరాలు చెప్పి వెళ్లినట్లు సమాచారం.




## కర్ణాటకలో రోడ్డు ప్రమాదం

# నలుగురు హిందూపురం వాసులు దుర్మరణం

**హిందూపురంటౌన్ ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రం యాద్గీర్ జిల్లా షాహాపూర్ వద్ద శుక్రవారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో హిందూపురం, పరిసర ప్రాంతాలకు చెందిన నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు పరిగి మండలం సిగిపల్లి గ్రామానికి చెందిన మురళి 40, హిందూపురం రూరల్ కెంచనపల్లి గ్రామానికి చెందిన నాగరాజు 35, సోము, నాగభూషణ్ లుగా గుర్తించారు. స్వగ్రామం నుండి కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు లో గొర్రెల సంతలో గొర్రెలు కొనుగోలు చేసేందుకు వెళుతుండగా మార్గమధ్యంలో షాహాపూర్ వద్ద బొలెరో వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మరణించాగ మరికొందరికి గాయాలయ్యాయి. వాహనం డ్రైవర్ ఆనంద్ గాయాలతో బయటపడ్డాడు. పోలీసులు అతన్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు వ్యక్తులు బొలెరో వాహనంలో ఇరుక్కుపోగా పోలీసులు అక్కడికి చేరుకుని వారిని వెలికితీశారు. ఘటనపై కర్ణాటక రాష్ట్రంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు మరణించడంతో ఆయా గ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతులు కుటుంబాలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

మాట ఇవ్వటానికి తొందరపడొద్దు. ఇచ్చిన మాట నెరవేర్చడానికి వెనుకాడవద్దు.

-లియో టాల్‌స్టాయ్

# అమలు చేయలేని చట్టాలెందుకు?

రోజా మొక్కకు ముళ్లు, మొగ్గలుంటాయి. ముల్లు గుచ్చుకున్నప్పుడు నొప్పి కలుగుతుంది. మొగ్గలు లభ్యమైనప్పుడు ముఖం వికసిస్తుంది. ఈ వికార వికాసాలు ఆయా వ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. ప్రభుత్వం చేసే చట్టాలు కొందరికి బాధ కలిగించవచ్చు. మరికొందరికి ఎంతో ఊరట కలిగించవచ్చు. పాలకులు ఇలాంటి విషయాల్లో సమగ్ర అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి ఉపయోగం, మరెవరికి నష్టం, నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి, అమలులో సాధక బాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు ఆ చట్టం అమలు చేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం సమగ్ర అధ్యయనం అనంతరం విడుదల చేశారా? అనే విషయంలో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న రెండు భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే మరొకటి పిశాచం. ఇందులో మరో వాదనకు తావులేదు. మద్యపానాన్ని పెంచి పోషిస్తూ ఆదాయ వనరులుగా మల్చుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో చట్టం చేయడం కొంతలో కొంత మేలని చెప్పొచ్చు. ఊపిరితిత్తుల కేన్సర్ లాంటి మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువని, ఎందరో వైద్యనిపుణుల అధ్యయనంలో తేలింది. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారు. భారతదేశానికి సంబంధించి దాదాపు ఇరవై కోట్ల మంది పొగాకుకు అలవాటుపడుతున్నారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రకరకాల రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో దాదాపు నాలుగు వేల ఎనిమిది వందలకుపైగా ప్రమాదకర విషవాయువులున్నాయని గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి. ఈ పొగను పారద్రోలేందుకు కేంద్ర ప్రభుత్వం దశాబ్దాల క్రితమే ప్రయత్నాలు ఆరంభించింది. అందుకు అభినందించాల్సిందే. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న కుటుంబాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో బీడీల కట్టల మీద భయం కొల్పే పుర్రెబొమ్మ, శవం బొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమైంది. జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది గిరిజన కుటుంబాలకు బీడీఆకు సేకరణ ప్రధాన ఆదాయవనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా పొగాకు వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకమనిస్తున్నది. దీంతో వారంతా సంఘటితమై ఎదురు తిరగడం రాజకీయ ఒత్తిడిలు తోడుకావడంతో ఆనాడే విరమించుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయి. మళ్లీ 2003లో బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధించే చట్టం తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం పేర్కొన్న బహిరంగ ప్రదేశాల్లో రోడ్లు లేకపోవడం పెద్ద లోపంగా కొట్టొచ్చినట్టు కనపడింది. అంతేకాదు ఈ చట్టం అమలు చేసేందుకు అవసరమైన యంత్రాంగం కూడా లేదు. అసలు వ్యవస్థే లేదని చెప్పొచ్చు. అంతా అయోమయ పరిస్థితి. ఇక పొగాకు ఉత్పత్తులపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు నలభైవేల కోట్ల రూపాయలకుపైగా పొగాకు వ్యాపారం జరుగుతుందనిఅంచనా. లక్షలాది మంది రైతులు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కూడా ఇప్పటికీ గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో పొగాకు పండిస్తున్నారు. ప్రభుత్వమే ప్రోత్సాహకాలు ఇచ్చి మరీపొగాకు పంటలను రైతులతో సాగు చేయించి అలవాటు చేశారు. రైతులతోపాటు మరెంతో మంది రైతు కూలీలు దీనిపై ఆధారపడి ఉన్నారు. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసిచేతులు దులుపుకుంటేప్రయోజనం ఉండదు. అంతేకాదు పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై వివిధ పన్నుల రూపంలో వేలాది కోట్ల రూపాయలు యేటా వసూలు చేసుకుంటున్నారు. ఈ ఉత్పత్తులను అమ్ముకునేందుకు లైసెన్సులు ఇస్తున్నారు. ఎక్కడ పడితే అక్కడ అమ్ముతున్నారు. దేవాలయాల ముందు పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల సమీపంలో ఒక చోటేమిటి మంచినీళ్లు దొరకని ప్రదేశాలు ఉన్నాయేమో కానీ సిగరెట్లు, బీడీలు దొరకని గ్రామాలు, ప్రదేశాలు లేవు. ఆదాయం కోసమే ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తూ, మరోకపక్క నిషేధిస్తామని ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వానికే చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను, వినియోగాన్ని భూటాన్ దేశంలో లాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది. ధూమపానానికి కొంత వరకైనా ఫుల్‌స్టాప్ పెట్టించినవారవుతారు.

నీలో ఉన్న శక్తిని నీవు తెలుసుకున్నప్పుడే గమ్యం చేరగలవు. కనుక ముందు నీ గురించి నీవే పరిశోధించుకో.



రామకృష్ణ పరమహంస

న్యాయం గెలవడానికి ఒక్క కారణం చాలు. అన్యాయం నిలవడానికి సవాలక్ష సాకులు కావాలి.



ఆల్బర్ట్ కామూ

## ప్రజావాక్కు



### ఒకే నిష్పత్తిలో ఉపాధ్యాయులను నియమించాలి

ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రప్రభుత్వం ఉన్నతపాఠశాలల్లో ప్రాథమిక తరగతులకు, మిగిలిన ఫౌండేషన్, బేసిక్ ప్రైమరీ స్కూళ్ల టీచర్ పీపుల్ రేషియోలో తేడాలు ఉండే విధంగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను కేటాయిస్తున్నది. అన్నిరకాల స్కూల్స్ లో ప్రాథమిక తరగతులు బోధించే ఎస్జీటీ పోస్టులు కేటాయించడంలో వ్యత్యాసాలు తగదు. ఈ విధానం అనుసరించడం వల్ల ఫౌండేషన్ స్కూల్స్ బేసిక్ ప్రైమరీ స్కూల్స్ పూర్తిగా నిర్వీర్యమయ్యే అవకాశంఉంది. కాబట్టి ప్రభుత్వం ప్రాథమిక తరగతులు ఉన్న అన్నీ స్కూల్స్ లో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ఒకే విధంగా ఉండేలా చూడాలి. బేసిక్ ప్రైమరీ స్కూల్స్ లో 20 మంది వరకు ఒక ఎస్జీటీ, 21 నుంచి 60వరకు 2ఎస్జీటీలు, 60నుంచి 90 వరకు 3ఎస్జీటీలు ప్రభుత్వం కేటాయిస్తున్నది. ఇదే ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి విధానాన్ని బేసిక్ ప్రైమరీ స్కూల్ ఫౌండేషన్ స్కూల్స్ కు కూడా వర్తింపజేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

### ఆదేశిక సూత్రాలు పాటించని ప్రభుత్వాలు

సాధారణంగా ఆదేశిక సూత్రాలు అనేవిప్రభుత్వం ఎలా నడవాలి అని తెలియజేస్తాయి. మరి ఆదేశికాలబాటలో ప్రభుత్వాలు నడుస్తున్నాయా అంటే లేదనే సమాధానమే వస్తుంది. ఒక గవర్నర్ వ్యవస్థని తీసుకోండి ఇప్పటి గవర్నర్లు సర్వాంతర్యామి అనుకుంటున్నారు. కేరళ తమిళనాడు ఉదంతాలు వాటికేఉదాహరణలు. దేశంలో ఎన్నడూ లేనివిధంగా సుప్రీం కోర్టు బిల్లులను పాస్ చేయడం గవర్నర్ వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం. గవర్నర్ కేంద్రప్రభుత్వం అధికారంలోఉన్న రాష్ట్రాలలో ఒకలాగా విపక్షపార్టీలు అధికారంలో ఉన్నరాష్ట్రాలలో మరొకలా చేయడం పరిపాటిగా మారింది.

-భారత అవినాష్, జనగామ

### శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయాలి

విద్యార్థులకు వేసవి సెలవులు అనగానే సంతోషం. ఈ సెలవులలో ఉష్ణోగ్రతల తాకిడికి, వడగాలులు వంటి వాటి నుండి వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా విజ్ఞానానికి సంబంధించిన వినోదానికి సృజనాత్మకతకు, సంస్కృతిక కార్యక్రమాలు, ఆటలుపాటలు డ్రాయింగ్‌వంటి సబ్జెక్టులను కొంత జ్ఞానం సంపాదించడానికి గాను ప్రత్యేక క్లాసులు అవసరం.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### అవినీతిపై చర్యలేవి?

టిటిడి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలలో గత ప్రభుత్వఅయిదు సంవత్సరాల పాలనలో పూర్తిగా అవినీతి జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ప్రకటించారు. దేవస్థానం చైర్మన్, పాలకవర్గ సభ్యులు కూడా గతపాలనలో అంతా అవినీతి, దోపిడీ జరిగినట్లు పలు ఆరోపణలుచేస్తున్నారు. అలాగే, గతంలో దేవస్థానానికి చెందిన పింక్ డైమండ్ దొంగిలించారని అసత్య ఆరోపణలు చేశారు. కల్తీ నెయ్యి వ్యవహారం పై కూడా గత ప్రభుత్వ పాలనలోని పాలకవర్గాల ప్రమేయంపై కూడా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇలా ఆరోపణలు, పత్రికా ప్రకటనలతో ఎటువంటి ప్రయోజనం లేదు. బాధ్యులను గుర్తించి చట్టపరమైనచర్యలనువేగవంతం చేస్తేనే భక్తుల మనోభావాలకు న్యాయం చేకూరుతుంది. ఇప్పటికే నమోదు చేసిన కేసుల పురోగతిపై దేవస్థానం ఒక శ్వేతపత్రం విడుదల చేస్తే దేవస్థానం పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతాయి.

-జి. రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### సాంక్షన్ పోస్టులకు సబ్జెక్టులు పెట్టండి

గురుకుల విద్యాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాలా కృషి చేస్తుంది. గురుకులాలలో టీచింగ్ స్టాఫ్ టీచర్స్ లెక్చరర్స్ పోస్టులు సాంక్షన్ అయ్యి టీచింగ్ స్టాఫ్ ఉన్నచోట తప్పనిసరిగా సంబంధిత సబ్జెక్టులను వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభించాలి. పేదవిద్యార్థులు చదువుకునే అవకాశంఉంటుంది. గురుకుల జూనియర్ కళాశాలలో గత సంవత్సరం పోస్టులను భర్తీ చేయడం జరిగింది. తగిన సబ్జెక్టులను కూడా ప్రవేశపెట్టాలి. పేద విద్యార్థులకు ఉన్నత విద్యలను అభ్యసించడానికి కృషి చేయాలి. పేద విద్యార్థుల విజ్ఞాన అభివృద్ధికి కృషిచేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### అభివృద్ధి అంటే ఇదేనా?

అభివృద్ధి చెందుతున్న దేశంలో పరిశ్రమలు, వాహనాలు ఎక్కువ కావడంతో గాలి, నీరు కలుషితమై ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ కలుషితమైన గాలిని పీల్చడం వల్ల కేన్సర్ అనే భయంకరమైన వ్యాధి ప్రజలను పట్టి పీడిస్తోంది. జల కాలుష్యం వల్లదాహమేస్తే నీళ్ల తాగడానికి భయపడిపోతున్నారుప్రజలు. గత్యంతరంలేక ప్లాస్టిక్‌బాటిల్‌లో నిల్వ చేసిన నీళ్లతో తృప్తిపడుతున్నారు. ఈ నీళ్ల తాగడం వల్ల ఆరోగ్యానికి మంచిది కాదనితెలిసినా తప్పడంలేదు. అభివద్ధి అంటే దేశాన్ని కాలుష్యంతో నింపే పరిశ్రమలను ప్రోత్సహించడం కాదు.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అన్నదాతల కష్టం వర్షార్పణం

**పొరుగునున్న చైనా, తైవాన్, జపాన్ లాంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనల ద్వారా పంటల దిగుబడిని పెంచడమే కాక, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుంటూ పురోగాభివృద్ధివైపు అడుగులు వేస్తుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను దాదాపు మూలకు పెట్టి దశాబ్దాల నాటి కాలంచెల్లిన వంగడాలతో పొద్దుబుచ్చుతున్నాం. పెరిగిన అవసరాలకు, వాతావరణ పరిస్థితులు తట్టుకునే విధంగా కొత్త వంగడాలు లేవు. నీటి యాజమాన్యంలో ఆధునీకరణ లేదు. ఎరువులు, పురుగు మందులు ఉపయోగించడంలో మెలకువలు కనిపెట్టడం లేదు. అ వసరం మేరకు గోడౌన్‌లు కానీ శీతల గిడ్డంగులు కానీ లేవు. అన్నింటి కంటే ముఖ్యంగా ఏ సమయంలో ఏ పంటకు గిరాకీ ఉంటుందో గిట్టుబాటు ధర వస్తుందో చెప్పే యంత్రాంగం లేదు. ఫలితంగా వ్యవసాయం నష్టాల ఊబిలో కూరుకుపోతున్నది. ఖర్చులు పెరిగి రాబడి తగ్గి అప్పుల పాలవుతున్నారు.**

దామెర్ల సాయిబాబ

'తల్లి గర్భం నుండి ధనము తేడెవ్వడు, వెళ్లిపోయెడి నాడు వెంట రాదు.. లక్షాధికారి అయిన లవణమన్నమె కాని మెరుగు బంగారం మింగబోడు విత్తమార్జన చేసి, విర్రవీగుటె కానీ, కూడ బెట్టిన సొమ్ము కుడవబోడు పొందుగా మరుగైన భూమి లోపలపెట్టి దానధర్మము లేక దాచి దాచి తుదకు దొంగలకిత్తురో దొరలకవునో తేనెజుంటీగ లియ్యవా తెరువరులకు... అని నర్సింహశతకకారుడు ఏనాడో చెప్పాడు. ఇందులోని పరమార్థం పట్టించుకునేవారు రానురాను తగ్గిపోతున్నారు. డబ్బు సంపాదన ఏకైక లక్ష్యంగా జీవనం సాగించేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈసంపాదన ఆరాటంలో మంచి, చెడు నీతినియమాలు అన్నీ వదిలేస్తున్నారు. మానవతా, నైతిక విలువలు అడుగంటిపోతున్నాయి. అందుకే స్వాతంత్య్రం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా లక్షలాది కోట్ల రూపాయలు నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆ ఫలాలు చేరవలసిన వారికి ఇంకా చేరడం లేదనే చెప్పొచ్చు. ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల్లో నాలుగోవంతు లబ్ధిదారులకు చేరినా, దేశం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదని స్వయంగా కేంద్ర పెద్దలేగతంలో బహిరంగంగానే సెలవిచ్చారు. కోట్లాది రూపాయల ధనం ఏమైపోతున్నదో, లోపం ఎక్కడున్నదో ఎవరిలో ఉన్నదో సామాన్యులకు అర్థం కాదు. అన్నింటికంటే ముఖ్యంగా వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా అరకొర వసతులతో గ్రామాల్లోనే ఉంటూ జీవనం సాగిస్తున్న కల్లాకపటం ఎరుగని కోట్లాదిమంది రైతులపై ఈభారం పడుతున్నది. భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికీ చెడిపోరనేది పాతకాలం నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపైనే ఆధారపడుతూ వ్యవసాయమే జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులు దాపురించాయి. ప్రకృతి సహాయ నిరాకరణ, మరొకపక్క తోటి మనిషి దోపిడీతో రైతు కుదేలైపోతున్నాడు. విత్తే దగ్గర నుంచి విక్రయించే దాకా రకరకాల మోసాలకు గురవుతున్నాడు. మరో జీవనోపాధి లేక, ఏ అవకాశంరాక, గ్రామాల్లోనే ఉంటున్నారు. ఏమాత్రం అవకాశం దొరికినా వ్యవసాయాన్ని, పుట్టి పెరిగిన గ్రామాన్ని వదిలిపెట్టి పట్టణాలు, నగరాల బాట పట్టేందుకు వెనుకాడడం లేదు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులు నగరాల బాట పట్టారు. కరోనా ఉధృత సమయంలో ఎన్ని కోట్లమంది వ్యవసాయ కూలీలు, రైతులు వలస వెళ్లారో బయటపడింది. ఇక మరొకపక్క ప్రకృతి కూడా రైతులపై పగబట్టినట్లు వ్యవహరిస్తున్నది. అతివృష్టి అనావృష్టితో రైతులు అతలాకుతలమవుతున్నారు. గత నెల రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న అకాల వర్షాలతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. ఆరుగాలం కష్టం వర్షార్పణం అవుతున్నది. గత పది, పదిహేను రోజులుగా తెలంగాణలో కురుస్తున్న అకాల వర్షాలు రైతులకు కంటిమీద కునుకు లేకుండాచేస్తున్నది. రైతుల సంక్షేమం కోసం వేలాది కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నామని చెప్పుకుంటున్న పెద్దలు అమ్ముకోవడానికి తెచ్చిన ధన్యాన్ని వర్షం నుంచి కాపాడుకునేందుకు పంపిణీ చేయాల్సిన టార్పాలిన్‌లు అందించలేకపోతున్నారు. చివరకు మార్కెట్లో పోసిన ధాన్యం రాసులు కూడా వర్షానికి కొట్టుకుపోతున్నాయంటే ఎవరిని నిందించాలి? ఎవరికి చెప్పుకోవాలి? ఇక ధాన్యం నిల్వలను కొనుగోలు చేసేందుకు కేంద్రాలను ప్రారంభించినా సకాలంలో కొనలేకపోతున్నారు. కొనుగోలు ప్రక్రియ నత్తనడక నడుస్తుండడంతో అన్నదాతలుపడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. కాంటా వేసే సమయంలో గరిష్టంగా రెండు నుండి ఐదు కిలోల వరకు కోతలు విధిస్తున్నారు. రైతులకు కనీస వసతులు కల్పించడంలో మార్కెట్ కమిటీలు ఘోరంగా విఫలమవుతున్నాయి. కొందరు అధికారులు సృష్టించే సమస్యను తట్టుకోలేక మరొకవైపు ఆరబోసే ఖర్చులు భరించలేక పొలాల నుంచే నేరుగా మిల్లర్లు నిర్ణయించిన ధరలకే అమ్ముకుంటున్నారు. ఇక పండ్ల తోటల రైతులపరిస్థితి మరింత దారుణంగా ఉంది. యేడాది పాటు రాత్రింబవళ్లు కష్టపడి పెట్టుబడి అంతా పెట్టి మరో నెల రోజుల్లో పంట చేతికి అందుతుందన్న సమయంలో ఒక్క రోజు ఒక గంట వీచిన ఈదురు గాలులకు మొత్తం పండ్లు రాలిపోతే ఆ రైతుల పరిస్థితి వేదనా భరితంగా ఉంది. అలాని పాలకులు వ్యవసాయం పట్ల ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వంకానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి లక్షలాది కోట్లు ఖర్చుపెట్టారు. సబ్సిడీతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. ఇన్ని ప్రోత్సాహకాలు ఇస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఎందుకు జరుగుతున్నది? మూలాల్లోకి ఎందుకు వెళ్లడం లేదు? అన్నింటికంటే ముఖ్యంగా సకాలంలో రుణసహాయం అందించడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. రుణమాఫీ ఒక రాజకీయ నినాదంగా మారింది. రుణమాఫీలు ఇచ్చినా సకాలంలో జమచేయకపోడం వల్ల వడ్డీలకు వడ్డీలు పెరిగి ఉపయోగం లేకుండాపోతున్నది. మరొకపక్క ఈ రుణమాఫీ ఆశతో సకాలంలో రుణాలు చెల్లించకుండా వేచి చూడడంతో రైతులకు అది గుదిబండగా తయారవుతున్నది. మళ్లీ కొత్త అప్పులు పుట్టడం లేదు. దీంతో ప్రైవేట్ వ్యాపారులపై ఆధారపడక తప్పడంలేదు. ఇప్పటికీ రైతు చేస్తున్న ప్రతి వెయ్యి రూపాయల అప్పులో సగానికిపైగా వడ్డీ వ్యాపారుల నుంచే తెచ్చుకుంటున్నారు. ఇక వడ్డీల విషయం చెప్పాల్సిన పని లేదు. నలభైశాతం మందికి పైగా రైతులకు సాధారణ వడ్డీకి అప్పు లభిస్తుండగా పదిహేను శాతం నుంచి ముప్పైశాతం వరకు చక్రవడ్డీలు తెచ్చుకుంటున్నారు. ఇదంతా ఒక ఎత్తైతే వ్యవసాయరంగాన్ని నకిలీ, నాసిరకం విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు సంక్షోభంలోకి నెట్టివేస్తున్నాయి. వ్యవసాయానికి మూలం విత్తనాలు అనేది అందరికి తెలిసిందే. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి పెట్టుబడి పెట్టి నెలల తరబడి ఇంటిల్లిపాది కాయకష్టం చేసి నోటికందుతున్న దశలో తాము నకిలీతో మోసపోయామని తెలిస్తే ఆ రైతే కాదు ఆయన కుటుంబం మొత్తం కుప్పకూలిపోతుంది. గిట్టుబాటు ధర కూడా పెద్ద సమస్యే. అటు ఆటుపోట్లను అన్నింటిని తట్టుకొని పంటలు చేతికి వచ్చిన తర్వాత అమ్ముకోవడం కూడా ఇటీవల గగనమైపోతున్నది. ఇలాంటి సమస్యలు ఎన్నో రైతులను కుంగదీస్తున్నాయి. గత మూడు, నాలుగు దశాబ్దాలుగా వ్యవసాయరంగాన్ని పాలకులు నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు. మనదేశంలో మొత్తం భూభాగంలో నలభై ఆరు శాతానికిపైగా వ్యవసాయోగ్యమైనదనే అంచనా. చైనా వంటి దేశాల్లో పది, పదకొండు శాతానికి మించి లేదు. పారిశ్రామికంగా సాఫ్ట్‌వేర్ వంటి సేవలపరంగా ఎంత అభివృద్ధి సాధించినా ఇప్పటికీ భారత్‌లో నూటికి అరవైశాతం మందికిపైగా గ్రామాల్లోనే ఉంటూ వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. కానీ పాలక పెద్దలు అగ్రభాగంలో ఉన్న అధికశాతాన్ని విస్మరించి ముప్పై, నలభై శాతం ఉన్న ప్రజల మీదనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. అందుకే నగరాలు, పట్టణాల్లో లక్షీపతుల సంఖ్య ఎంతో పెరిగిపోతున్నది. ఇంకొక పక్క గ్రామాల్లో నిరుపేదల సంఖ్య అంతకు పది రెట్లుగా పెరుగుతున్నది. పొరుగునున్న చైనా, తైవాన్, జపాన్ లాంటి దేశాలు వ్యవసాయరంగంలో నూతన పరిశోధనల ద్వారా పంటల దిగుబడిని పెంచడమే కాక, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకుంటూ పురోగాభివృద్ధివైపు అడుగులు వేస్తుంటే మనం మాత్రం వ్యవసాయ పరిశోధనలను దాదాపు మూలకు పెట్టి దశాబ్దాల నాటి కాలం చెల్లిన వంగడాలతో పొద్దుబుచ్చుతున్నాం. పెరిగిన అవసరాలకు, వాతావరణ పరిస్థితులు తట్టుకునే విధంగా కొత్త వంగడాలు లేవు. నీటి యాజమాన్యంలో ఆధునీకరణ లేదు. ఎరువులు, పురుగు మందులు ఉపయోగించడంలో మెలకువలు కనిపెట్టడం లేదు. అవసరం మేరకు గోడౌన్‌లు కానీ శీతల గిడ్డంగులు కానీ లేవు. అన్నింటికంటే ముఖ్యంగా ఏ సమయంలో ఏ పంటకు గిరాకీ ఉంటుందో గిట్టుబాటు ధర వస్తుందో చెప్పే యంత్రాంగం లేదు. ఫలితంగా వ్యవసాయం నష్టాల ఊబిలో కూరుకుపోతున్నది. ఖర్చులు పెరిగి రాబడి తగ్గి అప్పుల పాలవుతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. నిజమైన భారత దేశం గ్రామాల్లో ఉన్నదని గ్రామ స్వరాజ్యం సాధించిన రోజే స్వాతంత్ర్య ఫలాలు అందినట్లని మహాత్ముడు చేసిన ప్రవచనం నేటికీ ప్రామాణికమైనదే. ఆ కోణంలో ఆలోచించాలి. ఇప్పుడు రైతులకు కావాల్సింది వాచావాత్సల్యం కాదు, రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమం కాదు. •

ఒక్క మాట

# వలస జీవులకు శాపం కాలుష్యం

గొనప అప్పన్న

ప్రకృతి అందాలతో కళకళలాడిన కోనసీమ, ఒకప్పుడు పచ్చని భూమి, శక్తివంతమైన గాలి, ప్రకృతిలో నిలబడిన జీవన విధానం మరిచి, ఇప్పుడు అభివృద్ధి పేరుతో నశించిపోతున్నది. గోదావరి నది ఒడ్డున వేలాది ఏళ్లుగా శ్రేష్ఠమైన వ్యవసాయ సంపదను పోషించిన ఈ భూమి, క్రమంగా ప్రకృతి, పర్యావరణ, ప్రజల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈ మార్పు ఏ మాత్రం శాస్త్రీయంగా కాకుండా, చమురు తవ్వకాల వలన ఉద్భవించిన పరిణామాల వల్ల ఏర్పడింది. 1980లలో ఒక పరీక్షాత్మక బోర్‌వెల్‌గా ప్రారంభమైన ప్రస్థానం, నేటి వరకు శతాధిక చమురు బోర్లుగా విస్తరించింది. మొదట్లో అభివృద్ధికి చిహ్నంగా కనిపించిన ఈ తవ్వకాలు, నేడు ఒక పారిశ్రామిక వలయంగా మారి కోనసీమని చుట్టుముట్టాయి. ముమ్మిడివరం, రాయవరం, అమలాపురం మండలాల్లో ప్రతి నాలుగు కి.మీ.లకు ఒక బోరు ఉండే స్థితి ఏర్పడింది. రోజూ సగటున 17,000 బారెళ్ళ క్రూడ్ ఆయిల్‌ను వెలికి తీస్తున్నారు. ఇది దేశ ఆర్థికవ్యవస్థలోని చిన్న శాతం మాత్రమే అయినా, ప్రాంతీయంగా ఇది విపరీతమైన పర్యావరణ నాశనానికి దారితీస్తోంది. ఈ తవ్వకాలు భూకంపాలను ప్రేరేపిస్తున్నాయి. ఇది 'ఇన్‌డ్యూస్‌డ్ సీస్మిసిటీ'గా పిలవబడుతుంది. అమెరికాలోని ఓక్లహోమా రాష్ట్రంలో ఫ్రాకింగ్ కారణంగా వచ్చిన మినర్ భూకంపాలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అధ్యయనాల అంశంగా మారాయి. అదే తరహాలో కోనసీమలో ఇటీవల ఆరు నెలల వ్యవధిలో ఐదు చిన్న ప్రకంపనలు నమోదయ్యాయి. ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. కొంతమంది రైతులు తమబావుల్లో మంటలు వచ్చాయని పేర్కొన్నారు. ఇదంతా యాంత్రికంగా భూమిలోకి పంపే ప్రెషర్, చమురుతో పాటు వెలువడే గ్యాస్‌ల కారణంగా ఏర్పడుతున్న పరిణామాలు. ప్రభుత్వ స్థాయి పర్యవేక్షణలు అంతగా ఉండకపోవడం వల్ల వీటి ప్రభావం తక్కువగానే మాట్లాడబడుతోంది కానీ మౌనంగా పెరుగుతున్న ప్రమాద ఘడియలు. వైద్యపరంగా అంటే, గాలి, నీరు, నేల అన్నీ కలుషితమవుతున్నాయి. గాలిలో హైడ్రో కార్బన్ వాసనలు గణనీయంగా పెరిగాయి. ఒక ఆరోగ్య పరిశోధన ప్రకారం, శ్వాసకోశ సంబంధిత వ్యాధుల సంఖ్య 42 శాతం పెరిగింది. గర్భిణీ స్త్రీలలో జబ్బులు, శిశువుల పుట్టుకలలో లోపాలు, చర్మ వ్యాధులు పెరిగాయి. డాక్టర్లు ప్రజలకు దీన్ని నేరుగాచెప్పలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఎందుకంటే ఆయిల్ కంపెనీల ప్రభావం స్థానిక హాస్పిటల్స్ కూ చేరుతోంది. పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్దేశించిన నిబంధనలు మాత్రం ఒక విపరీతమైన చిత్తశుద్ధిని కోల్పోయాయి. ఒకప్పుడు ఏడాదికి రెండు పంటలు వేసే రైతు ఇప్పుడు ఒకే సీజన్‌కే పరిమితమవుతున్నారు. బోర్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో నూనె పొరల వల్ల నీటి నిల్వలు కలుషితమవుతున్నాయి. గ్రామీణ నీటిపారుదల వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. మత్స్యకార కుటుంబాల జీవితం కూడా నిలుపుదలేని నష్టాన్ని ఎదుర్కొంటోంది. సముద్రాల్లోకి పారవేసే ఫార్మా వ్యర్థాలు, నూనె మిశ్రమాలు, గ్యాస్ లీకులు వల్ల చేపల వాసన మారుతోంది. జనాభా గణాంకాలూ మరింత గంభీరమైన సంకేతాలను ఇస్తున్నాయి. 2011 జనగణనప్రకారం ముమ్మిడివరం మండలం జనాభా 1.12లక్షలు. 2021లో మాత్రం అది 1.01లక్షలకు పడిపోయింది. ఇది సహజ మార్పుకాదు, వలసల వాస్తవికత. గ్రామాల్లో పాఠశాలలు మూతపడుతున్నాయి. ఉపాధి లేక గ్రామాన్ని వదిలి పెట్టే రైతులు నెలకు కనీసం 300మందే ఉంటున్నారు. కుటుంబాలు బంధాల్ని తెంచుకుని నగరాలకు వలస వెళ్తున్నాయి. మట్టిలో కలిసిన జీవనశైలి నగరకాలుష్యంలో అర్థరహితంగా మిగిలిపోతోంది. ప్రతి బోరుతవ్వకానికి ముందు సమగ్ర భూగర్భ అంచనాలుచేయాలి. డ్రోన్‌సర్వేలు, భూగర్భ నమూనాల విశ్లేషణ, నేరుగా ప్రజలకు సమాచారం అందించేందుకు డేటా హక్కు చట్టాన్ని వాడాలి. ఆయిల్ కంపెనీల నిధులను ప్రకటనలకే కాకుండా, స్థానిక ఆసుపత్రులు, పాఠశాలలు, గ్రామీణ ఉపాధి కేంద్రాల కోసం వినియోగించాలి. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా నేలకి మళ్లీ జీవం పోయాలి. ఎకోటూరిజం ద్వారా స్థానికులకు ఆదాయంరావాలి. విద్యార్థులలో పర్యావరణంపై స్పష్టమైనఅవగాహనపెంచాలి. ప్రతీ గ్రామస్థుడు ఒక పర్యావరణ కార్యకర్తగా మారాలి. •

# అందరికి వైద్యం ఇప్పట్లో సాధ్యమేనా!

గరిమెళ్ల రామకృష్ణ


ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గ కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నెలకొల్పుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారు! ఆరోగ్యాంధ్రే లక్ష్యం అంటూ పలు ప్రకటనలు చేస్తున్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని, చిత్తశుద్ధిని శంకించకపోయినా వాస్తవ పరిస్థితులను మదింపు చేసుకుని సత్వర, సరైన నిర్ణయాలు తీసుకుంటేనే మెరుగైన ఫలితాలు వస్తాయి. అలాకాకుండా కేవలం ప్రకటనలకు పరిమితం అయితే ప్రజా విశ్వాసం సన్నగిల్లుతుంది. కొద్ది రోజుల క్రితం, శ్రీకాకుళం జిల్లా, ఉద్ధానంలో కిడ్నీ బాధితుల కోసం ఆధునిక సదుపాయాలతో, ఎనభై కోట్లరూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన 200 పడకల ఆసుపత్రి నెఫ్రాలజిస్టులు లేక రోజుకో కిడ్నీ బాధితుడు మరణిస్తున్నట్లు పత్రికా కథనాలు వెల్లడిస్తున్నాయి. మరి ప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు? అలాగే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఫ్లోరోసిస్ వలన కిడ్నీలు దెబ్బతిని పలువురు గ్రామీణ పేదలు సరైన చికిత్స అందక అసువులు బాస్తున్నారు. ఈ వాస్తవాలు ప్రభుత్వానికి తెలియవా? పలువురు మృత్యువాత పడి, పత్రికల్లో కథనాలు వచ్చిన తర్వాత హడావిడి చేయడం ప్రభుత్వానికి పరిపాటి అయింది. మరోవైపు వివిధ ప్రైవేటు ఆసుపత్రులకు ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చెల్లించాల్సిన బకాయిలు మూడు వేల రెండు వందల కోట్ల రూపాయలు. వారు ప్రతి నెలా సేవలు నిలిపివేస్తామంటే ప్రభుత్వం కొంత మొత్తం సర్దుబాటు చేసే పరిస్థితి చూస్తున్నాం. అలాగే అసలు రాష్ట్ర ప్రభుత్వ వైద్యశాఖలో ఖాళీలు ఎన్ని? ఎప్పుడు భర్తీ చేస్తారో ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్ట ప్రణాళిక లేదు? రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆస్పత్రుల్లో వైద్యసేవలకు అవసరమైన వైద్య పరికరాల నిర్వహణ కూడా అంతంత మాత్రమే! ఉపకరణాలు పనిచేయక, టెక్నీషియన్లు లేక రక్త పరీక్షలు కూడా బయట చేయించుకోవడం నిత్యం కొనసాగుతున్న దుస్థితి. గ్రామాల్లో ప్రాథమికారోగ్య కేంద్రాల్లో వసతులు, సదుపాయాలు నామమాత్రమే! కొన్ని అద్దె భవనాల్లో కొనసాగుతూ, నామమాత్రపు సేవలు అందిస్తున్న వైనం పాలకులకు, ప్రజాప్రతినిధులకు తెలియనిది కాదు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చేయవలసిన వైద్యసేవలకు కూడా జిల్లా ఆసుపత్రులకు పంపడం, జిల్లా ఆసుపత్రుల్లో చేయవలసినవి, విశాఖ, విజయవాడ, గుంటూరు, తిరుపతి వైద్యశాలలకు పంపించడం వైద్య సేవలు అందించడంలో మరోలోపం. అటు రోగులకు కూడా ఎంతో వ్యయప్రయాసలతో కూడిన అదనపు భారం! రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేదలకు ప్రభుత్వ వైద్య



సేవలు ఈ విధంగా కొనసాగడం చాలా బాధాకరం! సుదీర్ఘ కాలం విధులకు హాజరు కాని 55మంది వైద్యులను లోకాయుక్త ఆదేశాల మేరకు ఇటీవల తొలగించారు. ఇప్పటికీ వైద్యులు సర్వీస్‌రూల్స్, సమయ పాలన పాటించకపోవడం ఒక సాధారణ విషయంగా పాలకులు భావిస్తున్నారు! గత ప్రభుత్వం నాబార్డు వారి రుణ సదుపాయంతో ప్రచారం కోసం హడావిడిగా ఏర్పాటు చేసిన వైద్యకళాశాలల్లో నిబంధనల ప్రకారం ఉండవలసిన సదుపాయాలు, సిబ్బంది లేని పరిస్థితి, ఆ లోపాలను సరిదిద్దడం ప్రస్తుత పాలకులకు మరో తలకుమించిన భారంలా మారింది. రాష్ట్ర తాజా బడ్జెట్‌లో ప్రతి పౌరునికి 25లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా కల్పించి వైద్యసేవలు అందిస్తామని చెప్పారు. ఇంకా ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చిన దాఖలాలు లేవు! ఇన్ని జటిలమైన సమస్యలను గాలికి వదిలేసి ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అని చెప్పడం అతిశయోక్తిగా ఉంది. ప్రభుత్వం వద్ద నిధులు లేని పరిస్థితి, జీతాలకు, తీసుకువచ్చిన రుణాలపై వడ్డీల చెల్లింపులకు మరల అప్పు తీసుకుని వస్తున్నారు! ఈ వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం కొన్ని ఆచరణాత్మక నిర్ణయాలు, చర్యలు తీసుకుంటే ప్రజలకు మేలు జరుగుతుంది. ముఖ్యమంత్రి గారు ఇక్కడ కూడా వివిధ కేంద్ర పథకాలు రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు పరిస్తే, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలను అందించవచ్చు. ఆ విధంగా రాష్ట్రంపై భారాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం వయోవృద్ధులకు ఆయుష్మాన్ భవ ద్వారా ప్రతి వృద్ధునికి ఐదు లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య భీమాను కల్పించిన నేపథ్యంలో రాష్ట్రంలోని వయోవృద్ధులందరినీ ఈ పథకంలో చేర్పించితే దాదాపు నలభై లక్షల మందికి ఉచిత వైద్య సదుపాయం అందుబాటులోకి వస్తుంది. మరో మంచి స్కీము పారిశ్రామిక కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఈ.ఎస్.ఐ. ఆరోగ్య పథకం. ఈ పథకం ద్వారా ఇప్పటికే దాదాపు 12లక్షల పారిశ్రామిక కార్మికుల కుటుంబాలకు వైద్య సేవలు అందుతున్నాయి. రాష్ట్ర విభజనతో ఈ.ఎస్.ఐ. ఆసుపత్రులన్నీ తెలంగాణాకు దక్కటం, విభజిత ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం కొత్త వైద్యశాలలు మంజూరు చేసినా రాష్ట్రపాలకులు వాటిని నెలకొల్పడంలో ఉపేక్షించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ.ఎస్.ఐ. వైద్య సేవలను గరిష్ట స్థాయిలో పారిశ్రామిక కార్మికులకు, కార్మిక కుటుంబాలకు అందుబాటులోకి తీసుకురావడానికి గట్టి కృషి చేయాలి. ఈ పథకం ద్వారా రానున్న రోజుల్లో కనీసం నలభై లక్షల కుటుంబాలకు వైద్య సేవలు అందేలా ప్రయత్నం జరగాలి. ప్రభుత్వం ఆచరణాత్మక నిర్ణయాలతో మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలి, నేల విడిచి సాము చేయడం వలన ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఈ వాస్తవాన్ని పాలకులు గ్రహించాలి! •

### ఉక్రెయిన్ యుద్ధం ముగించకుంటే..

# మా దారి మేం నిర్ణయించుకుంటాం



### యుఎస్ విదేశాంగ మంత్రి రూబియో

**ప్యారిస్, ఏప్రిల్ 18:** రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధానికి ముగింపు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్న అమెరికా ఇక ఎంతోకాలం వేచిచూడలేదని, తన దారి తాను చూసుకుంటుందని ఆ దేశ విదేశాంగమంత్రి మార్కో రూబియో చెప్పారు. యూరోపియన్, ఉక్రెయిన్ నేతలతో సమావేశం తర్వాత ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అత్యున్నత స్థాయిలో యుద్ధానికి ముగింపు పలికేందుకు వారాలు, నెలల తరబడి ప్రయ త్నాలు చేస్తున్నారని, ఇక యుద్ధానికి ముగింపు సాధ్యమా, కాదా అనేది మేము తేల్చుకో వాల్సి న సమయం వచ్చిందని చెప్పారు. 'యుద్ధానికి ముగింపు పలికే విషయంలో మా అధ్యక్షుడు చాలా గట్టిగా ప్రయత్నిస్తున్నారు. చాలా శక్తియుక్తులు ఉపయోగిస్తున్నారు. సంధి కుదిర్చేందుకు ట్రంప్ ఆసక్తిగా ఉన్నా ఆయనకు ప్రపంచంలో ఇతర ప్రాధాన్యతలు కూడా ఉన్నాయి. ప్రస్తుత సంధి ప్రయత్నాల్లో పురోగతి కనిపించకుంటే ఆయన దీనిని వదిలేసి ముం దడుగు వేస్తారు. ఇక నెలలు, వారాల పాటు ప్రయత్నించడం ఉండదు' అని రూబియో చెప్పారు. ఉక్రెయిన్ శాంతి ఒప్పందం త్వరలోనే సాకారం కావచ్చని ట్రంప్ గురువారం కీలకవ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌తో ఖనిజాల ఒప్పందం కూడా చేసుకోనున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో ఉక్రెయిన్ యుద్ధం ముగించకుంటే చర్చల ప్రయత్నాలు అమెరికా ఆపేసి తన దారి తాను చూసుకుంటుందని రూబియో కీలక వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# రష్యాకు ఆయుధాలు.. జెలెన్‌స్కీ ఆరోపణలు అవాస్తవం

### శాంతి నెలకొనాలని ఆకాంక్ష : చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్

**బీజింగ్, ఏప్రిల్ 18:** రష్యాకు చైనా ఆయుధాలు, మందుగుండు సామగ్రి సమకూరుస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపణలు చేశారు. వీటిని చైనా తోసిపుచ్చింది. యుద్ధం ముగియాలని తాము బలంగా కోరుకుంటున్నామని, త్వరగా శాంతి నెలకొనలాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు చైనా విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఉక్రెయిన్‌పై గత మూడేళ్లుగా యుద్ధం జరుగుతున్న వేళ రష్యాతో చైనా ఆర్థికంగా బలమైన సంబంధాలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఓ ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ చైనా తీవ్ర ఆరోపణలు చేశారు. మాస్కోకు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని



చైనా సమకూరుస్తోందని నేరుగా ఆరోపించారు. అదే సమయంలో రష్యా భూభాగంలో ఆయుధాలు కూడా తయారుచేస్తోందన్నారు. ఇలా బీజింగ్‌పై జెలెన్‌స్కీ బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారి. దీనిపై చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ స్పందిస్తూ ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై చైనా వైఖరి స్పష్టంగా ఉందన్నారు. నిరాధార, రాజకీయ ఉద్దేశాలను వ్యతిరేకిస్తున్నామని, రష్యా దిగుమతి చేసుకుంటున్న ఆయుధాల్లో ఎక్కువగా అమెరికా, పాశ్చాత్యదేశాలవేనని ఉక్రెయిన్ బహిరంగంగా చెప్పిందన్నారు. తాము ఎవరికీ మారణాయుధాలను సరఫరా చేయలేదన్నారు. యుద్ధం ముగియాలని కోరుకుంటున్నామని, కాల్పుల విరమణను ప్రోత్సహించడంతోపాటు శాంతి చర్చలకు సహకారం అందించేందుకు చైనా కట్టుబడి ఉందన్నారు.

# ప్రధాని మోడీ ఆరోపణలు అసమంజసం

### తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్

**చెన్నై, ఏప్రిల్ 18:** ఎంత ఇచ్చినా కేంద్ర ప్రభుత్వ నిధుల కోసం తమిళనాడు ప్రభుత్వం కన్నీళ్లు కారుస్తోందని ఇటీవల ప్రధాని మోడీ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఆ వ్యాఖ్యలకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ శుక్రవారం కౌంటర్ ఇచ్చారు. గుజరాత్ సిఎంగా మోడీ ఉన్న సమయంలో ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని ఎలా నిధులు అడిగారో గుర్తు చేశారు. ఎంత ఇచ్చినా ఇక్కడ ఉన్నవాళ్లు ఏడుస్తున్నట్లు మోడీ ఆరోపించారని, ఎంత ఇచ్చినా మనం ఏడుస్తున్నామని మోడీ ఆరోపించడం సరికాదు అని స్టాలిన్ పేర్కొన్నారు. డీలిమిటేషన్ వల్ల లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య తగ్గదని



కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా హామీ ఇవ్వాలని స్టాలిన్ డిమాండ్ చేశారు. నీట్ నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయాలని, తమిళనాడులో హిందీ భాష అమలు చేయరాదు అని సిఎం స్టాలిన్ కేంద్రమంత్రి అమిత్‌షాను కోరారు.

నిధుల అంశంపై ఇటీవల రామేశ్వరం వెళ్లిన మోడీ అక్కడ వ్యాఖ్యలు చేశారు. గత దశాబ్ద కాలంలో 2014 కన్నా ముందు కంటే మూడు రెట్లు అధికంగా నిధుల్ని కేంద్రం విడుదల చేసిందని ప్రధాని తెలిపారు. తమిళనాడులో మౌలిక సదుపాయాల్ని పెంచడమే తమ ప్రభుత్వ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఇక రైల్వే బడ్జెట్‌లో ఆ రాష్ట్ర కోటాను ఏడు రెట్లు పెంచినట్లు చెప్పారు. ఎంత కేటాయించినా, ఇంకా కావాలన్నట్లు కొందరు ఫిర్యాదు చేస్తున్నారని మోడీ ఆరోపించారు.



## టెస్లా అధినేత మస్క్‌తో ప్రధాని మోడీ ఫోన్ సంభాషణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** టారిఫ్‌ల విషయంలో భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలోని డోజ్ విభాగ అధిపతి, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌తో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోన్‌లో చర్చలు జరిపారు. ఈ విషయాన్ని మోడీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. 'టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌తో పలు అంశాలపై మాట్లాడా. ఏ యేడాది ఆరంభంలో వాషింగ్టన్‌లో భేటీ సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలనూ మేం ప్రస్తావించాం. సాంకేతికత, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న ప్రాముఖ్యతపై చర్చించాం. ఈ రంగాల్లో అమెరికాతో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు భారత్ కృతనిశ్చయంతో ఉంది' అని మోడీ రాసుకొచ్చారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా, స్టార్‌లింక్ ఇంటర్నెట్ సంస్థలు భారత మార్కెట్‌లోని అడుగుపెట్టేందుకు ఆసక్తి చూపుతున్న వేళ వీరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఫిబ్రవరిలో ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ప్రధానితో మస్క్ భేటీ అయ్యారు. అంతరిక్షం, మొబిలిటీ, టెక్నాలజీ వంటి రంగాలపై వీరిద్దరూ చర్చలు జరిపారు. ఈ భేటీ జరిగిన కొన్ని రోజులకే.. భారత్‌లో టెస్లా నియామక ప్రక్రియ ప్రారంభించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఇక, షోరూమ్ ఏర్పాటు కోసం స్థలం ఎంపికపైనా మస్క్ సంస్థ కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

మరోవైపు, మన దేశంలో స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్‌తో ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో, సునీల్ భారతీ మిట్టల్‌కు చెందిన భారతీ ఎయిర్‌టెల్ ఒప్పందం చేసుకున్నాయి. అయితే, స్టార్‌లింక్‌కు భారత్ ఇంకా అనుమతులు మంజూరు చేయలేదు. ఈ క్రమంలోనే ఆ సంస్థ ప్రతినిధులు బృందంతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల సమావేశమయ్యారు. స్టార్‌లింక్‌కు ప్రస్తుతమున్న భాగస్వామ్యాలు, భారత్‌లో భవిష్యత్ పెట్టుబడులు ప్రణాళికపై చర్చలు జరిపారు.

## స్కైరూట్ సంస్థచే రామన్-2 ఇంజన్ హాట్ ఫైర్ టెస్ట్ సక్సెస్




**శ్రీహరికోట (తడ),ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** స్కైరూట్ సంస్థ వారు మరో రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. గతంలో విక్రమ్ పేరుతో ఒక రాకెట్‌ను ఈసంస్థ రూపొందించి శ్రీహరికోట నుంచి ప్రయోగించిఉన్నారు. ఈ రాకెట్ సామర్థ్యాన్ని మరింత పెంచడం కోసం కీలక పరీక్షలు ఇప్పటికే స్కైరూట్ చేపట్టింది. తాజాగా రాకెట్‌లో ఉపయోగించే రామన్-2అనే ఇంజన్ యొక్క హాట్ ఫైర్ టెస్ట్‌ను విజ యవంతంగా పూర్తి చేసింది. 200 సెకన్ల వ్యవ ధిలో ఈ పరీక్ష అనుకున్న విధంగా పూర్తయి నట్లు పేర్కొన్నారు. రామన్-2 అనేది 1.5కెఎన్ 3డి ప్రింటెడ్ ప్రెజర్ ఫెడ్ వాక్యూమ్ ఇంజన్. ఇది విక్రమ్-1 రాకెట్‌లో నాలుగవ దశకు ఉపయోగపడుతుంది. ఈ పరీక్ష విజయవంతం కావడంతో స్కైరూట్ వారి ప్రయోగం అతి త్వరలోనే చేపట్టే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు. శ్రీహరికోట నుంచి ఈ స్కైరూట్‌ను ఇస్రో సహకారంతో ప్రయోగిస్తారు.




### మెక్సికోలో విమానం హైజాక్ యత్నం

# ముగ్గురు ప్రయాణికులకు కత్తిపోట్లు.. హైజాకర్ కాల్చివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** మెక్సికో దేశంలోని బెలిజి నగరంలో 14 మంది ప్రయాణికులతో వెళుతున్న ఓ చిన్న విమానాన్ని అమెరికాకు చెందిన మాజీ సై నికుడు హైజాక్‌కు ప్రయత్నించాడు. విమానంలో ప్రయాణం చేస్తున్న సదరు వ్యక్తి వున్నట్లుండి కత్తితో ముగ్గురు తోటి ప్రయాణీకులపై దాడికి దిగి విమానాన్ని దారి మళ్లించాలని డిమాండ్ చేశాడు. అయితే కత్తిపోట్లకు గురైన ప్రయాణీకుల్లో ఒక వ్యక్తి తన వద్ద వున్న లైసెన్స్ రివాల్వర్‌తో హైజాకర్‌ను కాల్చి చంపాడు. మెక్సికోలోని కో రోజల్ నుంచి 14 మంది ప్రయా ణీకులు, ఇద్దరు సిబ్బందితో కూడిన విమానం గురువారం ఉదయం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం ఎనిమిదిన్నర గంటల సమ యంలో శాన్ పెడ్రో అనే పర్యాటక ప్రాంతానికి వెళుతుండగా ఇందులోనే ప్రయాణిస్తున్న అమెరికాకు చెందిన అకిన్యెల టేలర్ (45) అనే మాజీ సైనికుడు వున్నట్లుండి కే కలు వేస్తూ తన వద్ద వున్న కత్తితో ప్రయాణీకులపై దాడికి దిగాడు. అనంతరం విమానాన్ని అమెరికాకు మళ్లించాలని కేకలు వేశాడు. అయితే ఇతని దాడిలో కత్తిపోట్లకు గురైన ముగ్గురు ప్రయాణీకుల్లో ఒకతను తన వద్ద వున్న రివాల్వర్‌తో టేలర్‌పై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో టేలర్ తీవ్రంగా గాయపడి కిందపడిపోగా ఇతర ప్ర యా ణీకులు అతన్ని కట్టివేసి వెంటనే దీనిపై పోలీసులకు, విమానాశ్రయ అధికారులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలిసిన వెంటనే బెలిజి నగరంలో అత్య వసర పరిస్థితిని ప్రకటించారు.

అనంతరం విమానాన్ని పైలట్ సురక్షితంగా బెలిజిలో దించాడు. కాగా ఈ ఘటనలో గాయపడ్డ హైజాకర్ ఆసుపత్రిలో చనిపోగా ఇతని దాడిలో కత్తిపోట్లకు గురైన ముగ్గురిలో ఇద్దరికి తీవ్రంగా గాయాలు తగిలాయి. వీరిని ఆసుపత్రిలో చేర్పించారు. కాగా హైజాకర్ విమానాన్ని ఎందుకు హైజాక్ చేయాలనుకున్నాడనే దానిపై బెలిజి నగర పోలీసులు విచారణ చేబట్టారు. దీనిపై అమెరికా ప్రభుత్వానికి వారు సమాచారం అందించారు.

# సీతారామ లిఫ్ట్‌లో లోపాలు ఎన్నెన్నో

## సర్కార్ తొందరపాటే అనర్ధాన్ని తెచ్చిపెట్టిందా?

## హెచ్‌డిఎ నివేదికే నిండా ముంచింది !

**అశ్వారావుపేట-ప్రభాతవార్త:** అత్యంత ప్రతిష్ఠాత్మక 'సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్' నిర్మాణాల విషయంలో నాటి ప్రభుత్వ పెద్దలు.. ఇందులోని ఇంజనీర్లకు ఊపిరి సలపకుండా చేయడం వల్లనే అనర్ధం వచ్చిపడుతున్నదనే ఆందోళనకర అంశం బయటపడుతున్నది. 4 ప్యాకేజ్ లోని డ్రెయిన్ క్రాస్ పిల్లరొకటి నిట్టనిలువునా కుప్ప కూలిన నేపథ్యంలో అనేకమంది నిపుణులు దీనిమీదే మధనపడుతున్నట్లు తెలుస్తున్నది. పేరు వెల్లడించేందుకు ఇష్టపడని ఓ సీనియర్ ప్రభాతవార్త వద్ద మనసువిప్పి మాట్లాడారు. ఓపక్క అప్పటి ముఖ్యమంత్రి- మంత్రులు-ప్రత్యేకాధికారి స్మితాస బర్వాల్-కలెక్టర్లు ఇలా ప్రతీ కీలక విభాగం., ఈ నిర్మాణంలో పాలుపంచుకున్న చాలామంది ఇం జనీర్లను పరుగులు పెట్టించినట్లు వెల్లడవుతున్నది. తొందరగా పూర్తయిపోవాలని, ఆగమేఘాలమీద అన్ని పనులూ నిముషాల వ్యవధిలో చేతికందాలని, తీవ్ర వత్తిడి తెచ్చి ఎక్కడా నిద్ర పోనివ్వలేదట. దీనికితోడు అడుగడుగునా రివ్యూ మీటింగ్‌లంటూ ప్రాణం తోడేయడంతో నాణ్యతపై తీవ్ర ప్రబావం పడిందంటూ కొందరు లోలోపల మధన పడిపోతున్నారని సమా చారం. ఇంతపెద్ద స్ట్రక్చర్ పదికాలాల పాటు ప్రజలకు సేవలందించాల్సి న మెగా ప్రాజెక్ట్ పూర్తికావా లంటే., ఈనాడు ఎంత అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నా, ఓ క్రమపద్ధతిలో ఓ నిర్ణీత కాలవ్యవధిలో నిర్మాణాలు జరగాలనే మాట చెప్పడానికి మనం ఇంజ నీర్లం కానక్కరలేదు. నిరక్షరాస్యుల్ని అడిగినా వాళ్ళూ ఇదే అంటారు. గరిష్ఠంగా రూ.13వేల కోట్ల పైచిలుకు ప్రజా ధనంతో నిలబెట్టాల్సి న మహా కట్టడాన్ని ఇంత అనాలోచితంగా ఎలా ముందుకు తీసుకు వెళ్లారో, నిజంగా చెప్పుకోవడానికే సిగ్గనిపిస్తున్నది. పాసెజ్ పిల్లర్ ఛిద్రమైన క్రమంలో ఇలాటి లోతైన విష యాలెన్నో బయటికి వస్తున్నాయి. ప్రభుత్వం కంగారు పెట్టే యడం తో మరో గత్యంతరం లేక ఇంజనీర్లే ఈవిధమైన దగాకోర్ కట్టడాలు పూర్తిచేసి సమాజాన్ని నిలువునా ముంచారా అనే ప్రశ్నలు ఉత్పన్నమౌ తున్నాయి. మన సాంకేతిక పరిజ్ఞానం చంద్ర మండలంపై కాలుపెట్టే దాకా చేరినా, ఈ లిఫ్ట్‌లో చోటుచేసుకున్నపనికిమాలిన నిర్ణయాలు తలవం చు కునేలాచేస్తున్నాయి. దీనిపై లోతుగా విశ్లేషిద్దాం.

**'ఎస్‌బిసి' పరీక్షకు ముందే కాంక్రీట్ పనులు చేపట్టారా ?**

ఏదేని కాంక్రీట్ స్ట్రక్చర్ పిల్లర్ పునాదులు వేసేప్పుడు 'సాయిల్ బేరింగ్ కెపాసిటి (ఎస్‌బిసి)' పరీక్ష చేయాల్సి ఉంటుంది. నదులు-కాలువల మీద నిర్మాణాలప్పుడు మరింత జాగ్రత్త అవసరం. అలాంటిది మట్టి పరీక్ష చేయకుండానే పిల్లర్లు నిలబెట్టేశారనే ధృవపడని రహస్యం ఒకటి బయటపడింది. కన్‌స్ట్రక్షన్ పూర్తయాక వరంగల్ ఎన్ఐటి (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి) నిపుణులు వీటిని పరిశీలించిన సదర్భంలో విషయం తెలిసిందనేది ఓ వార్త. ఇక్కడే ఇంజనీర్ల పొరబాట్లు సమర్ధించుకోడానిక్కూడా వీల్లేకుండా ఉన్నాయి. ఎందు కంటే పిల్లర్ కిందిభాగంలోని మట్టి నమూనా టెస్ట్‌లో 'హెచ్‌డిఆర్' అంటే 'హార్డ్ డిసిన్టిగ్రేటెడ్ రాక్' అనే ఫలితాన్ని కనిపెట్టారని అంటున్నారు. 'డిసిన్టిగ్రేటెడ్' అంటే 'విఛ్చిన్నకర లక్షణం' అని అర్ధం. మరింత విడమరచి చెప్పాలంటే ఈ నిర్మాణాల కిందున్న నేలలో పైకి రాయిమాదిరి కనిపించే భౌతిక స్వరూపం చూడ్డానికి గట్టిగా-పటిష్ఠంగా ఉన్నా., చివరికి దీని అసలు స్వరూపం మాత్రం విఛ్చిన్నమయ్యేదని ఇంజనీర్లకు తెలిసిపోయింది. ఇక్కడే వీళ్ళు ఇరుక్కుపోయారు. ఎలా అంటే ప్రస్తుత కూలిన ప్రదేశంలో పిల్లర్ల నిర్మాణం జరిగినప్పుడు "హెచ్‌డిఆర్" పరీక్షని ముందుగా చేసి ఉండాలి. ఇలా చేసి ఉంటే ఇక్కడి భూమిలో కనిపించేవి రాళ్ళల్లా ఉన్నా అవి మోసం చేస్తున్నాయని గ్రహించి., తదనుగుణమైన మరో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చి పబడ్బందీగా నిర్మాణాలు చేపట్టి ఉండేవాళ్ళు. కాబట్టి నిర్మాణానికి ముందు సాయిల్‌బేరింగ్ కెపాసిటీని అంచనా వేయలేదని (మట్టి సామర్ధ్యం) ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.

**పిల్లరే కాదు..శ్లాబూ బీటలు వారింది**

రామవరం-కమలాపురం పంప్‌హౌస్‌ల మధ్యన కూలింది కేవలం డ్రెయిన్ క్రాస్ స్ట్రక్చర్ పిల్లరే కాదు. దాని పైభాగపు శ్లాబు కూడా కదిలింది. పైకెక్కి చూస్తే ఎవరికైనా ఇది కనపడుతుంది. కింద బలమైన ఊతం లేనప్పుడు పైనుండే నిర్మాణం ఎలాగూ బలహీన పడుతుంది. ఇంజనీర్లు ఎంత సమర్ధించుకున్నా ఇది సర్వసాధారణం. పిల్లర్‌లేకున్నా పైపోర్షన్‌కి ఇబ్బంది లేదని వీళ్ళు చెప్పగలరా ? ఒకవేళ ఆ మాటఅంటే కనుక అసలు కిందిభాగంలో పిల్లర్ నిర్మాణమే అవసరం లేదు కదా. నిర్మించారంటే అర్ధమేంటీ.. పై భాగానికి ఇది సపోర్ట్‌గా ఉండాలనే కదా. అంతే కాదు., ఈ సంఘటనలో ఈ ఇంజనీర్లు చెబుతున్న విషయాలు చాలా ఆశ్చర్యాన్ని కలిస్తున్నాయి.

**సైడ్‌లెయింగ్ సర్వనాశనమైంది**

పాసేజ్ పిల్లర్ నిర్మాణంలో ఇంజినీర్లు ఎంత అక్రమానికి పాల్పడ్డారో అక్షర రూపంలో చెబితే అర్ధం కాదు. అక్కడికి వెళ్ళి చూస్తే తుగ్లక్ నిర్ణయాలనిపించక మానదు. ఇప్పుడేదైతే కూలిందో ఈ పిల్లర్‌ని "కెనాల్ సైడ్ లెయింగ్" లో కలిపి నిలబెట్టేశారు. కాలువ మధ్యలో ఎలాగూ రెండు పిల్లర్లు బలంగా ఉన్నాయి కదా మళ్ళీ దీనికి కూడా పునాది ఎందుకనుకున్నారో ఏమోగానీ., నిజంగా తుగ్లక్ పరిజ్ఞానాన్నే వాడారు. లెయింగ్‌లో కలిసి పిల్లర్ నిరి ్మంచేశారు. కనీసం పునాది తీసినట్లుగా అక్కడ ఆనవాళ్ళు లేవు. పైగా ఓ ఇంజనీర్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ 4 వప్యాకేజ్ చాలా ప్రమాదకరమైందని, చూడ్డానికి నల్లరాళ్ళల్లా అనిపిస్తాయి గానీ., తీరా బలమైన రాళ్ళని భ్రమపడి ఆమేరకు కాంక్రీట్ పనులు చేస్తే ఇలానే కుప్పకూలుతాయని చాలా హాస్యాస్పదంగా వ్యాఖ్యానించారు. కంటికి రాళ్ళల్లా కనిపిస్తే అవి రాళ్ళో మట్టో కూడా పరీక్ష చేయకుండానే వీళ్ళు కాంక్రీట్ వర్కు చేసేస్తారా ? మరి అలానే చేస్తున్నారిక్కడ. లెయింగ్‌లో కలిపి ఏదో తూతూమంత్రంగా పిల్లర్ వేయడం వల్ల, పిల్లర్‌తో పాట అటు ఇటూ దీనికి ఆనుకుని ఉన్న లెయింగ్ భాగమంతా ఛిద్రమైంది. ఆ పెచ్చుల్ని పరిశీలించేందుకు సందర్శకులను పంపాలి. ఎంత మందంతో ఉన్నాయో., ఆ ధ్వంసమైన సిమెంట్



## ప్రియుడి కోసం భర్త హత్య

### వీడియో కాల్‌లో దృశ్యాలు చూపిన మహిళ

### మధ్యప్రదేశ్‌లో దారుణం.. నిందితుల అరెస్టు

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** మధ్యప్రదేశ్‌లో దారుణం వెలుగు చూసింది. ప్రియుడి మోజులో పడి కట్టుకున్న భర్తను మరో ఇద్దరి సహకారంతో హత్య చేసిన భార్య ఉదంతం ఇది. భర్తను హత్య చేశాక ఈ దృశ్యాలను సెల్‌ఫోన్‌లో వీడియో కాల్ ద్వారా ప్రియుడికి చూపింది. ఈ దారుణానికి పాల్పడ్డ మహిళతో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. మధ్యప్రదేశ్‌లోని షాహ్‌పూర్ లోని ఇండోర్ ఇచ్ఛాపూర్ జాతీయ రహదారిపై వద్ద గల ఐటిఐ సమీపంలో ఈ నెల 12వ తేదీ రాత్రి రాహుల్ (25) అనే యువకుడి హత్య జరిగింది. రోడ్డు పక్కన తలతో పాటు ఒంటిపై కత్తిపోట్లతో తీవ్రమైన గాయాలు కావడంతో ఇతను చనిపోయాడు.

దీనిపై సమాచారం అ ందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సమీపంలోని సిసి కెమెరాలను పరిశీలించగా రాహుల్ భార్య ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తేలింది. ప్రియుడి మోజులో భ ర్తను హత్య చేసినట్లు తేలింది. ఈ హత్యలో ఒక మైనర్ బాలుడితో పాటు లలిత్ అనే మరో వ్యక్తి వున్నట్లు తేలింది. పథకం ప్రకారం రాత్రి ఎనిమిది గంటల సమయ ంలో భర్తతో కలిసి బైక్‌పై వచ్చిన సదరు మహిళ ఐటిఐ కాలేజి వద్ద రాగానే స్పీడ్ బ్రేకర్ వుండడంతో బైక్ వేగం తగ్గగానే అంతకు ముందు అక్కడే మాటువేసిన ఇద్దరి చే త దాడి చేయించింది. మొదట వాహనం వేగం తగ్గగానే ఇద్దరు (అందులో ఒకడు మైనర్) రాహుల్‌ను కిందపడవేసి సమీపంలో గల పొదల్లో లాక్కువెళ్లారు.

అనంతరం బీరు బాటిళ్లతో రాహుల్ తలపై కొట్టారు. అనంతరం ఒంటిపై అదే బాటిళ్లతో పాటు కత్తులతో 36 సార్లు పొడిచి హత్య చేశారు. కాగా ఈ దృశ్యాలను రాహుల్ భార్య తన ప్రియుడికి వీడియో కాల్ ద్వారా చూపింది. కాగా ఈ ఘాతుకం అనంతరం హత్యకు పాల్పడ్డ మహిళ తనకు సహకరించిన ఇద్దరితో కలిసి రైలులో ఇటార్సికి అక్క డి నుంచి బస్సులో ఉజ్జయినికి పారిపోయింది. కాగా దీనిపై లోతుగా విచారించిన పోలీసులు హత్యకు పాల్పడ్డ మహిళతో పాటు ఆమెతో పాటు వున్న ఇద్దరిని అరెస్టు చేశారు. పరారీలో వున్న ప్రియుడి యువరాజ్ కోసం గాలిస్తున్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తుంటే బిఆర్ఎస్ నేతలకు కడుపుమంట

### ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్

**హైదరాబాద్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తుంటే బిఆర్ఎస్ నేతలకు కడుపుమంటగా ఉందని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మండిపడ్డారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే నిరుద్యోగులకు సంబంధించి పాత, కొత్త నోటిఫికేషన్లు, వేసి 57 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. తెలంగాణ ఉద్యమమే ఉద్యోగాల కోసం జరిగిందన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే యేడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందన్నారు. గతంలో ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడుగా పోరాటం చేసి, నోటిఫికేషన్లు వేయాలని పోరాటం చేశామన్నారు. గతంలో గ్రూప్ 1లో జరిగిన అవకతవకలపై న్యాయస్థానం ఆశ్రయిస్తే, భయంతో చేసిన తప్పును బిఆర్ఎస్ ప్రభుత్వం, టిజిపిఎస్‌సి అధికారులు ఒప్పుకున్నారు, పరీక్షలు రద్దు చేశారన్నారు. మొదటి నుంచి గ్రూప్ 1పై బిఆర్ఎస్ నేతలు వరుసగా కేసులు వేస్తూ వస్తుందన్నారు. మొదటి నుంచి నోటిఫికేషన్లు ఆపాలని, ఏదో ప్రయత్నం చేస్తూనే ఉన్నారూ అన్నారు. ఎమ్మెల్సీ కవిత గత పదేళ్లు ఎక్కడ ఉన్నారో తెలియదన్నారు. టిజిపిఎస్‌సి పేపర్లు లీకు అయినప్పుడు, ఇంటర్ పేపర్లు లీకు అయితే, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటే కవిత కనీసం పరామర్శించిన పాపాన పోలేదు. అప్పుడు ఎమ్మెల్సీ కవిత లిక్కర్ బిజినెస్‌లో బిజీగా ఉన్నారన్నారు.

బిఆర్ఎస్‌లో కవిత, కెటిఆర్ ఒకరికి ఒకరితో పోటీ పడుతున్నారని, ఆధారాలు ఉంటే కవితను ముఖ్యమంత్రి దగ్గరకు తీసుకెళ్లి మాట్లాడిస్తామన్నారు. తప్పులు జరిగితే ఆధారాలతో నిరూపిస్తే ప్రభుత్వం సరిదిద్దుతుందన్నారు. ఇలాగే మీరు మాట్లాడితే తెలంగాణ ప్రజలు, నిరుద్యోగులు రాళ్లతో తరిమికొట్టే పరిస్తితి వస్తుందన్నారు.

## సోనియా గాంధీని విమర్శించే స్థాయి బండి సంజయ్‌కి లేదు

### టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్

**హైదరాబాద్, ఏప్రిల్ 18 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీపై నకిలీ గాంధీ అంటూ వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తన వాఖ్యలను తక్షణం వెనక్కి తీసుకోవాలని టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్టం ఇవ్వడంతోనే బండి కేంద్ర మంత్రి అయ్యాడన్నారు. గాంధీ కుటుంబం ఎప్పుడు పైసలు, అధికారం కోసం ఎప్పుడు ఆశ పడలేదన్నారు. రాహుల్ గాంధీకి దేశ వ్యాప్తంగా వస్తున్న ప్రజా ఆదరణను చూసి కుట్ర చేశారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తులను సీజ్ చేయడం నేరం అన్నారు. చట్టాలను కాల రాసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోంది. రాజకీయ దురుద్దేశంతోనే సోనియా, రాహుల్‌పై ఛార్జిషీట్ నమోదు చేశారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చాక 1,68 వేల కోట్లు మాఫీ చేశాడని, సంపన్న వర్గాల కోసం అంబానీకి 48 వేల కోట్లు మాఫీ చేశాడుడన్నారు. బిజెపికి ఇవి చివరి ఎన్నికలుగా మిగిలి పోనున్నాయన్నారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Lenin Center, Governorpet, Vijayawada - 520 002 (A.P.)

**E-PROCUREMENT SHORT TENDER NOTICE**

Tender invites the following bids which can be downloaded on AP e- Procurement portal as per the scheduled dates stated below.

| S.No | NIT No | Name of the Work |
|---|---|---|
| 1 | 13/PROC/ MAU61-USI0HB(OTH)/123/ 2025-HB/2nd Call, Dated: 18.04.2025 | RFP for "Selection of an Agency for conceptualization, installation, and operation of an Immersive Tech Exhibition (Amaravati Experience Centre) on QCBS tendering basis. |
| 2 | 14/PROC/MAU61-USI0HB(OTH)/121/ 2025-HB/2nd Call, Dt:18.04.2025 | Preparation of 3D model of Amaravati Government Complex (AGC) to display at Hon'ble Prime minister's programme at Amaravati" - **Estimate Cost: Rs.88.50 Lakhs.** |

The bids can be downloaded on AP e-procurement portal from **19.04.2025** to **22.04.2025** up to **14:00 Hrs.** Due date for submission of Bid **22.04.2025** up to **15.00 Hrs.** Technical bid opening **22.04.2025 @16.00 Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

Sd/- Commissioner, APCRDA, Vijayawada.

## గురుకుల విద్యాసంస్థలో ప్రవేశానికి 25న పరీక్ష

**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో 2025- 26 విద్యాసంవత్సరం ప్రవేశ పరీక్ష ఈ నెల 25వ తేదిన జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి వివిఎన్ మస్తానయ్య వెల్లడించారు. హాల్ టిక్కెట్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 5, 6, 7, 8వ తరగతులకు ఎపిఆర్ఎస్ క్యాట్ 2025 పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నాం 12 గంటల వరకు, కళాశాలలకు ఎపిఆర్‌జెసి, డిసిసెట్2025 పరీక్షలు మధ్యాహ్నాం 2.30 నుంచి 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. హాల్ టిక్కెట్లను ్చజూతీర.్చజూషటరర.ఱఅ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపారు. పోస్టు ద్వారా పంపడం లేదని పేర్కొన్నారు. అభ్యర్థులు వారి ఐడి, పుట్టిన తేదీ ద్వారా వెబ్‌సైట్ నుంచి హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. పరీక్ష కేంద్రానికి గంట ముందుగా అభ్యర్థులు చేరుకోవాలని పేర్కొన్నారు.

# ముస్లింలు నల్ల జెండాలతో ప్రదర్శనలు



జామియా మస్‌జిద్‌వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలోని జామియా మస్జిద్ వద్ద శుక్రవారం నమాజు తరువాత వామపక్షాలు,ప్రతిపక్షాల సభ్యుల సారథ్యంలో భారీ ఎత్తున 'వక్ఫ్‌బిల్లుకు'వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు జరిపారు. ఈ సందర్భంగా ఇక్కడ జాతీయ జెండాతో పాటు నల్లజెండాలు రెప రెప లాడాయి. మండుటెండలో నమాజులు ఆచరించిన వారు కూడా ఆందోళనలో పాల్గొన్నారు. మైనారిటి ముస్లిం ఆస్తులకు సంబంధించి ఇబ్బంది కల్గించే వక్ఫ్‌సవరణ బిల్లుపై సర్వత్రా ఆందోళనలు పెల్లుబుకుతున్నాయి. దశల వారిగా ఆందోళనలు చేపడుతున్నారు. ప్రతి మసీదులో 'బిల్లులోని నష్టాలను' పేష్ ఇమాంలు వివరిస్తున్నారు. ఈ బిల్లు ఆచరణకు వస్తే శతాబ్దాల నాటి వక్ఫ్‌ఆస్తులు ప్రభుత్వం పరం కాక తప్పదని వివరిస్తున్నారు. అంతేకాక మన పరిపాలన మన చేతిలో ఉండదని పరాయి పాలనకు పోతుందని వివరిస్తూ మేల్కొనక పోతే నష్టపోతామంటూ చైతన్యవంతుల్ని చేస్తున్నారు. మన వక్ఫ్‌బోర్డులో అ న్య వం త న్త ల కం అవకాశం కల్పించనున్నారని మన ప్రాధాన్యత

### ప్రతిపక్ష పార్టీల సారధ్యంలో ఆందోళన

ఉండదని అధికారుల ఇష్టారాజ్యంగా వ్యవహారించే ప్రమాదం ఉందని విరిస్తున్నారు.

నల్లజెండాల రెప రెప..

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుపై పార్లమెంటులో ఆమోదం పొందినప్పటికి ఈ బిల్లుపై మైనారిటి ముస్లింలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బిల్లుకు ముందు ఆందోళనలు చేసినప్పటికి రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రయోజనాలంటూ మద్దతు తెలిపారని శుక్రవారం జరిగిన ఆందోళనలో పలువురు వక్తలు వివరించారు. దేశంలోని ఓ వర్గం మైనారిటి వర్గాలను అణచివేయటానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రణాళికా బద్దంగా తన అధికార బలంతో ముందుకు సాగుతుందని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కొంత దూరం ప్రదర్శన జరిపారు.

వామపక్ష పార్టీ నాయకులు వైకాపాకుచెందిన మాజీ వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మెన్ షేక్ సిరాజ్‌బాషా,శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనారిటి సెల్ వైకాపా నాయకకుడు పఠాన్ ఫరీద్‌ఖాన్,పట్టణ అధ్యక్షులు గోరా,ప్రభుత్వ ఖాజీ మున్నా, సిపిఎం జిల్లానాయకులు ఎన్ఎం షరీఫ్,బాలసుబ్రమణ్యం నాయకులు సారధ్యంలో ఆందోళన చేపట్టారు.

# అహోబిల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి

### - గ్రీన్‌కో ప్రాజెక్టు పనులను ఆరునెలల్లో పూర్తిచేస్తాం
### - కేంద్ర ఆహారపౌరసరఫరాలు, శుద్ధ ఇంధన శాఖమంత్రి ప్రహ్లాద్‌జోషి



**నంద్యాల, ఏప్రిల్ 18, ప్రభాతవార్త ప్రతినిధి** అహోబిలలక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని కేంద్ర ఆహారపౌరసరఫరాలు, శుద్ధ ఇంధన శాఖామాత్యులు ప్రహ్లాద్‌జోషి అన్నారు. శుక్రవారం ప్రహ్లాద్‌జోషి అహోబిల లక్ష్మీనరసింహస్వామిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. జిల్లా కలెక్టరు రాజకుమారి, ఎస్‌పి అదిరాజ్‌రాణాసింగ్, గ్రీన్‌కో సంస్థ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయం వద్దకు చేరుకున్న మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో విశేషపూజలను చేయించారు. స్వామి వారి చిత్రపటాలను అందజేసి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ సందర ్భంగా కేంద్ర ఆహారపౌరసరఫరాలు, శుద్ధ ఇంధన శాఖామాత్యులు ప్రహ్లాద్‌జోషి మాట్లాడుతూ అహోబిల లక్ష్మీనరసింహస్వామి తమ ఇంటి ఇలవేల్పు అని అహోబిలంలో స్వామి వారిని దర్శించుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అహోబిల ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు వద్ద గల సోలార్ ప్లాంటులో అత్యధిక విద్యుత్ ఉత్పాదనకు ముమ్మరంగా పనులు సాగుతున్నాయని మంత్రి తెలిపారు. ఓర్వకల్లు మండలం పిన్నాపురం గ్రీన్‌కో ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం పనులను పూర్తిచేసి రానున్న ఆరునెలల్లో జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు. సోలార్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులో సాగుతున్న పనులను పరిశీలించామని, త్వరలోనే పనులు పూర్తవుతాయన్నారు. దేశాభివృద్ధి కోసం నిత్యం శ్రమించే ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో సోలర్‌ప్లాంట్‌లో 1700 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదనకు ముమ మ్మరంగా పనులు సాగుతున్నాయని మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ జిల్లా ఎస్‌పి అధిరాజ్‌రాణాసింగ్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ డిఎస్‌పి ప్రమోద్ సిబ్బందితో గట్టి పోలీసుబందోబస్తు ఏరా ్పటుచేశారు.

## రాప్తాడు నియోజకవర్గ సమస్యలపై మంత్రులకు వినతి

### మడకశిరలో మంత్రులు గొట్టిపాటి, అనగాని, సవితలను కలిసిన సునీత

**అనంతపురం, ఏప్రిల్ 18, (ప్రభాత వార్త బ్యూరో)** రాప్తాడు నియోజకవర్గంలో పలు సమస్యల్ని పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత మంత్రులకు వినతి పత్రాలు అందజేశారు. మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు క్యాంప్ కార్యాలయం ప్రారంభోత్స వ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం రహదారులు భవనముల శాఖ విశ్రాంతి భవనంలో శుక్రవారం జరిగిన రివ్యూ మీటింగ్ లో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మలను ఎమ్మెల్యే సునీత కలిశారు. నియోజకవర్గంలో కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లు, విద్యుత్ లైన్ల మార్పు, నియోజకవర్గంలో సోలార్ హబ్ ఏర్పాటు, విధ్యుత్ సిబ్బంది నియామకం వంటి అంశాలను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు విజ్ఞప్తి చేశారు. మండలాల్లోని పలు గ్రామాల్లో 10 హెచ్.వి లైన్ నుంచి 25హెచ్.వి కి మార్చడంతో పాటు చెన్నేకొత్తపల్లి మండల పరిధిలో బీడుగా ఉన్న సుమారు 4 వేల ఎకరాల్లో.. సోలార్ హబ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కనగానపల్లి మండలంలో సోలార్, పవన విద్యుత్ పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా సిబ్బంది ఖాళీలు, సచివాలయం జెఎల్ఎం గ్రేడ్2 ఖాళీలను భర్తీ చేయడానికి 40 ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు అవసరమని విజ్ఞప్తి చేశారు. మరోవైపు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను కలిసి నియోజకవర్గంలో ఇంటి పట్టాలు, అందుకు అవసరమైన స్థల సేకరణ గురించి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో రాచానపల్లి సర్వే నెం.341 నందు, ఒక ఎకరం భూమి విలువ 22 లక్షల ప్రకారం నిర్ణయించి.. 8మంది రైతుల నుండి 20ఎకరాలు భూ సేకరణ చేసి ఆ 8మంది రైతులకు డబ్బులు చెల్లించలేదన్నారు. ప్రస్తుతం ఆ రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను కలిసి బీసీ హాస్టల్స్, ఎంజేపీ, మోడల్ పాఠశాలల్లో విద్యార్థులకు తగినన్ని బాత్ రూమ్ లు, టాయిలెట్స్, వంట గదులు లేకపోవడం వంటి వాటిపై వినతి పత్రం అందజేశారు.


ఎమ్మెల్యే పరిటాల సునీతను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఎం. ఎస్. రాజు దంపతులు

రామగిరి మండల కేంద్రంలో కొత్త బీసీ హాస్టల్ భవనం నిర్మించడంతో పాటు నసనకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ కోర్సులు మంజూరు చేశారని.. ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సునీత చేసిన విజ్ఞప్తుల మీద ముగ్గురు మంత్రులు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అన్ని సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## రూ.4965 కోట్ల అంచనా తో వివిధ దశల్లో కొనసాగుతున్న 55 ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుల పనులు

### సమీక్షించిన చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్

**విజయవాడ ఏప్రిల్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో దాదాపు రూ.1095 కోట్ల వ్యయంతో చేపట్టిన 7(400కెవి), 11(220కెవి) ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టుల పనులను విజయవంతంగా పూర్తి చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. రాష్ట్రంలోని విజయవాడ విశాఖపట్నం, కడప జోన్లలో ఏపీ ట్రాన్కో ఆధ్వర్యంలో చేపట్టిన మౌలిక సదుపాయాల పనుల పురోగతిని సమీక్షించేందుకు ఏపీ ట్రాన్కో జెఎండీ కీర్తి చేకూరి, డూరెక్టర్ గ్రిడ్ ఏ కె వీ భాస్కర్ సీఈ, ఎస్ఈలతో కె.విజయానంద్ శుక్రవారం నాడు వర్చువల్‌గాసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కే విజయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ ప్రసార వ్యవస్థను బలోపేతం చేయడంలో ఏ పీ ట్రాన్కో గణనీయమైన పురోగతి సాధించిందని తెలిపారు. మొత్తం రూ.1095 కోట్ల విలువైన 7(400కెవి), 11(220కెవి) ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులు విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ అవసరాలను తీర్చడంలో , విద్యుత్ పంపిణీ సామర్థ్యాన్ని పెంచడంలో ఈ విద్యుత్ ట్రాన్మి షన్ ప్రాజెక్టులు కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రూ.4965 కోట్ల విలువైన 55 ట్రాన్స్ మిషన్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయని ఇవి 400కెవి నుంచి 132కెవి వోల్టేజ్ స్థాయిల మధ్య విస్తరణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఈ పనులు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పాటు వచ్చే రెండు ఆర్థిక సంవత్సరాల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు.

ఈ ప్రాజెక్టులు రాష్ట్ర గిడ్ రిలీయబిలిటీను, ఆపరేషన్‌ను సామర్థ్యాన్ని మెరుగుపరచే వ్యూహాత్మక విస్తరణగా పేర్కొన్నారు.

## ఎయిమ్స్‌కు 535 పోస్టులు మంజూరు

**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఎయిమ్స్ హాస్పిటల్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ "ఎక్స్" వైదికగా వెల్లడించారు,మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రి సామర్థ్యానికి అనుగుణంగా 534 ఉద్యోగాలను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని కోరుతూ ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు వినతి పత్రం అందించినట్లు వివరించారు. 960 పడకల సామర్థంతో నిర్మించిన ఎయిమ్స్‌కు శాశ్వత ఉద్యోగులులేక అనేక ఇబ్బందులు వస్తున్నాయని కేంద్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రులకు విన్నవించగా వారు సానకూలంగా స్పందించారు. కొత్తగా మంజూరైన పోస్టుల్లో అసోసియేట్ ప్రొఫెసర్‌లు 10, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు 40, సీనియర్ రెసిడెన్స్‌లు 100, జూనియర్ రెసిడెన్స్ 100, డిప్యూటీ నర్సింగ్ సూపరిండెంట్‌లు 3, అసిస్టెంట్ నర్సింగ్ సూపరిండెంట్ 10, నర్సింగ్ ఆఫీసర్స్ - 100 పోస్టులు మంజూరు అయ్యాయని పెమ్మసాని ఒక ప్రకటనలో వివరించారు.

## 28న ఎపిపిఎస్సీ పరీక్ష , వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు

**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్త ప్రతినిధి:** అసిస్టెంట్ డైరెక్టర్ (టౌన్ ప్లానింగ్) పరీక్షను ఈ నెల 28, 29వ తేదీల్లో, అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పరీక్షలను ఈ నెల 28వ తేదీన ఏపీపీఎస్సీ నిర్వహించనుంది. వీటికి సంబంధించిన హాల్‌టికెట్లను శుక్రవారం అందుబాటులో ఉంచుతామని తెలిపింది. లైబ్రేరియన్ ఇన్ మెడికల్ హెల్త్ సబార్డినేట్, దివ్యాంగ సంక్షేమశాఖలోని అసిస్టెంట్ డైరెక్టర్ పరీక్షల హాల్‌టికెట్లను ఆన్ లైన్‌లో గురువారం నుంచే అందుబాటులో ఉంచింది. హాల్ టికెట్లు వెబ్‌సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

## గొర్రెలను కడిగేందుకై చెరువుకు వెళ్లి ..

### నీట మునిగిన అవ్వ, మనవడు మృతి ! బిజిగానిపల్లిలో విషాదం !!

**కుప్పం, ఏప్రిల్ 18 ప్రభాతవార్త** గొ ర్రెలను మేపుకుని సమీపంలో ఉన్న చెరువులో గొర్రెలు కడిగేందుకు వెళ్లిన ఓ అవ్వ, మనవడు ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం గుడుపల్లె మండలం బిజిగానిపల్లిలో ఈ సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గుడుపల్లె ఎస్సై శ్రీనివాసులు తెలిపిన మేరకు వివరాలిలా.. బిజిగానిపల్లి గ్రామానికి చెందిన మునెమ్మ (62) అనే వృద్ధురాలు తన మనవడు అయిన జయప్రదీప్ (13)ను గొర్రెలు మేపేందుకు వెళ్లింది. గొర్రెలు మేపిన అనంతరం వాటిని కడిగేందుకని సమీపంలో ఉన్న నాగారబండ చెరువు వద్దకు చేరుకున్నారు. గొర్రెలను కడుగుతుండగా లోతు గుర్తించని మునెమ్మ, జయప్రదీప్‌లు నీట మునిగిపోయారు. అయితే గొర్రెలు ఇంటి వద్దకు చేరుకోగా మునెమ్మ, జయప్రదీప్‌లు రాకపోవడంతో కుటుంబీకులు కంగారుతో చుట్టుపక్కల గాలించారు. నాగారబండ చెరువు వద్ద వారి చెప్పులు ఉండడంతో నీట మునిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. మునెమ్మ, జయప్రదీప్‌లను చెరువునుంచి బయటకు తీయగా అప్పటికే వారు మృతి చెంది ఉన్నారనా ్నరు. మృతదేహాలకు పంచనామా నిర్వహించి కుటుంబీకులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మునెమ్మ, జయప్రదీప్‌లు అనుకోని సంఘటనతో మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# తిరుమల సమాచారం

## వేదపాఠశాలలో సౌకర్యాలు మెరుగుపరచండి

### - సిసి కెమెరాలు తప్పనిసరి
### - రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్




**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన క్షేత్రంలో ధర్మగిరిలోని వేదపాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, సిసికెమెరాలు తప్పనిసరిగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశించింది. వేదపాఠశాలలో ఆహారం, పరిశుభ్రత, రక్షణ విషయంలో నిరంతరం పర్యవేక్షణ ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తిరుమలలోని ధర్మగిరి ఎస్వీవేదవిజ్ఞాన పీఠంను శుక్రవారం ఉదయం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం, ఆదిలక్ష్మి, త్రిపర్ణ, బత్తుల పద్మావతి,జంగం రాజేంద్రప్రసాద్ సందర్శించారు. వేదపాటశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు. అధ్యాపకులు, ప్రిన్సిపాల్‌గా ఆత్మీయంగా మాట్లాడారరు. వేదాధ్యయన, దివ్యప్రబంధన, ఆగమాధ్యాయన, పురోహిత్య అధ్యయన కోర్సుల విధివిధానాలు తెలుసుకున్నారు. 18విభాగాల వరకు అధ్యాపకుల నాణ్యమైన విద్యాబోధన, విద్యార్థులపై ఒత్తిడి చేయొద్దని సూచించారు. ఇక్కడ సమస్యలను తెలుసుకున్నామని, టిటిడి అధికారుల దృష్టికి తీసుకెళ్ళి నివేదిక రూపంలో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## శ్రీవారి సేవలో 16వ ఫైనాన్స్ కమిషన్



**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి::** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని 16వ ఆర్థిక సంఘం కమిషన్ శుక్రవారం ఉదయం దర్శించుకుంది. కమిషన్ చైర్మన్ డాక్టర్ అరవింద్ పనాగ్రియా, రాష్ట్రఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఫైనాన్స్ కమిషన్ కార్యదర్శి రిత్విక్‌పాండే, సంయుక్తకార్యదర్శి కెకె మిశ్ర, సభ్యులు అజయ్‌నారాయణజా, డాక్టర్ మనోజ్‌పాండ, డాక్టర్ సౌమ్యకంటిఘోష్ తదితరులు ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న సినీనటి ప్రీతిజింతా



**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం సినీనటి ప్రీతిజింతా, దివంగత ఎన్టీఆర్ చిన్నకుమారుడు జైశంకర్‌కృష్ణ, పార్లమెంటరీ ఇండస్ట్రీ కమిటీ కమిషన్ తిరుమలకు వచ్చారు. ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సేవాభావంతో విధులు నిర్వహించండి

### - రద్దీ పెరిగితే మినీకల్యాణకట్టలకు భక్తులు
### - తనిఖీల్లో చైర్మన్ నాయుడు



**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** సుదూరప్రాంతాల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న భక్తులు, మొక్కుబడుల్లో తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలో క్షురకులు సేవాభావంతో విధులు నిర్వహించాలని టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు ఆదేశించారు. క్షురకులు భక్తుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. పెద్ద కల్యాణకట్టలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటే మినీ కల్యాణకట్టలకు భక్తులను పంపాలన్నారు. వేసవికాలలంలో రద్దీ ఎక్కువ సమయాల్లో క్షురకులు సంయమనంతో భక్తులకు సేవలందించాలన్నారు. శుక్రవారం సాయంత్రం తిరుమలలో కల్యాణకట్టలో చైర్మన్ బిఆర్‌నాయుడు, సభ్యులు శాంతారామ్, నరేష్‌కుమార్‌తో కలసి ఆయన తనిఖీలు చేశారు. భక్తులతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. సేవలపట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## నాణ్యతా ప్రమాణాల్లో పద్మావతి విశ్వవిద్యాలయం ఆదర్శం

### - ఐఎస్ఒ సర్టిఫికెట్ ప్రదానంలో ఆలపాటి శివయ్య



**తిరుపతి,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లోనే తొలిమహిళ విశ్వవిద్యాలయం తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయం విద్యాబోధన, సౌకర్యాలు కల్పన నాణ్యతాప్రమాణాల్లో ఆదర్శమని ఆడిటింగ్ బృందం అభినందించింది. అన్ని విభాగాల్లోనూ మెరుగైన సౌకర్యాలు, విద్యాప్రమాణాలు పాటిస్తున్నందున ఐఎస్ఒ 21001-2018 ఎడ్యుకేషన్ ఆర్గనైజేషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఐఎస్ఒ 50001-2018, ఐఎస్ఒ 14001-205 అవార్డులు లభించాయి. 16,17తేదీల్లో జరిగిన ఆడిట్‌లో విశ్వవిద్యాలయంలో అన్ని అకడమిక్, పరిపాలన శాఖలు నాణ్యతా ప్రమాణాలను అత్యుత్తమంగా పాటిస్తున్నాయని బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి ఆలపాటి శివయ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ,రిజిస్ట్రార్ ఆచార్య రజినీ ,ఐక్యూఎసి డైరెక్టర్ ఆచార్య త్రిపురసుందరిలకు ఐఎస్ఒ సర్టిఫికెట్‌లను అధికారికంగా అందజేశారు.

## తిరుమలలో కారు దగ్ధం - షార్టుసర్క్యూట్‌తో ప్రమాదం

**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వచ్చిన ఒంగోలు భక్తుల కారు శుక్రవారం వేకువజామున తిరుమలలోని కౌస్తుభం పార్కింగ్‌లో అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. కారులోంచి భక్తులు క్రిందకు దిగి వెళ్ళిన తరువాత ఈ సంఘటన జరగడంతో ప్రాణనష్టం సంభవించలేదు. ఒంగోలుకు చెందిన నరేంద్రకుమార్ ఐదుమంది కుటుంబసభ్యులతో శుక్రవారం వేకువజామున తిరుమలకు వచ్చారు. కారులోంచి అందరూ దిగి గదికోసం సిఆర్ఒ కార్యాలయం వద్దకు వెళ్ళారు. అదే సమయంలో కారులో ఇంజిన్‌లో వైర్లు సర్క్యూట్ కావడంతో మంటలు వ్యాపించాయి. కొద్దిసమయంలోనే మంటలు పెద్దవై కారు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. అప్పటికే కారులో ఉన్న భక్తుల వస్తువులు, దుస్తులు, నగదు కాలిపోయాయి. ఈ ప్రమాదంతో అక్కడ భక్తులు పరుగులుతీశారు. సమీపంలోనే ఆపివున్న వాహానాలను పక్కకు తీశారు.

# కొత్త టెక్నాలజీ ద్వారా అగ్ని ప్రమాదాలు నివారణకు చర్యలు

## హోంమంత్రి అనిత

**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** అగ్నిమాపక సిబ్బంది సేవలు ఎనలేనివని, ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగినా అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందు వరుసలో ఉంటూ ప్రజల ఆస్తులను, ప్రాణాలను కాపాడతారన్నారు. విజయవాడ వరద



విపత్తు స్పందన,అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో జరిగిన మాక్‌డ్రిల్‌లో అధికారుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న వంగలపూడి అనిత, హోమ్ శాఖ మంత్రి

సమయంలో 2 వేల ఇళ్లను ఫైర్ సిబ్బంది 150 ఫైర్ ఇంజన్లతో ఇళ్లను, రోడ్లను శుభ్రం చేశారని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు కూటమి ప్రభుత్వం వచ్చాక ఫైర్ విభాగం ఆధునికీకరణకు రూ. 250 కోట్లు కేటాయించామన్నారుఅగ్నిమాపక వారోత్స వాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ట్రెండ్ సెట్ మాల్ లో శుక్రవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్రాన్ని అగ్ని ప్రమాద రహితంగా మార్చడమే లక్ష్యం గా పెట్టుకున్నామన్నారు. అందులో భాగంగా మాల్స్ లో అనుకోని రీతిలో అగ్ని ప్రమాదాలు సంబవిస్తే ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే విషయంపై ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ రోజు మాక్ డ్రిల్ నిర్వహించటం జరిగిందన్నారు. అనుకోని అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలా వ్యవహారించాలనే విషయంపై ప్రజల్లో అవగాహన కల్పించటానికే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఏప్రిల్ 14 నుంచి 20 వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక వారోత్స వాలు జరుగుతుంటాయన్నారు. ఇందుకు కారణం 1944 ఏప్రిల్ 14 న ముంబాయి ఓడరేవులో అతిపెద్ద అగ్ని ప్రమాదం జరిగిందన్నారు. అందులో 66 మంది అగ్నిమాపక సిబ్బంది చనిపోవటం, 87 మంది సిబ్బంది గాయాలపాలవటం జరిగిందన్నారు. అమరవీరుల జ్ఞాపకార్ధంగా ఈ వారోత్స వాలు జరుపుకుంటున్నారన్నారు. వారం రోజులపాటు అగ్ని ప్రమాదాలపై వివిధ కార్యక్రమాలు ఫైర్ సిబ్బంది నిర్వహిస్తున్నారన్నారు. 2025 కి అగ్ని సురక్షిత భారతదేశం తయారు కావాలనే ముఖ్య సందేశంతో ఈ వారోత్స వాలు నిర్వహిస్తున్నామన్నారు. మాల్స్ సహా ఎత్తైన ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అధునాతన వాహనాలు కొనుగోలు చేశామన్నారు.. జపాన్ నుంచి 3 వాహనాలు కొనుగోలు చేశామన్నారు. అందులో విజయవాడలో రూ. 10 కోట్ల తో అధునాతన టర్న్ టేబుల్ వ్యాన్, వైజాగ్ లో రూ. 20 కోట్లతో ఒక వాహనం, అదేవిధంగా తిరుపతిలో ఒక వాహనం కొనుగోలు చేశామన్నారు. ఈ వాహనాలు 55 మీటర్ల ఎత్తు వరకు తమ సేవలను అందించనున్నాయన్నారు. ఫైర్ విభాగంలో అవసరమైన 190 కొత్త వాహనాలు కొనుగోలు చేశామన్నారు. టెక్నాలజీ వినియోగించి ఫైర్ ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫైర్ విభాగంలో సిబ్బంది కొరత ను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫైర్ స్టేషన్స్ లేని చోట కొత్త వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. మాక్ డ్రిల్ లో భాగంగా ప్రదర్శించిన సిలిండర్ ఫైర్ డెమో బాగా చూపించారన్నారు. ఇటీవల అనకాపల్లి జిల్లాలో జరిగిన బాణా సంచా పేలుడులో ఫైర్ సిబ్బంది సేవలు అనిర్వచనీయమన్నారు. రాష్ట్రంలో పెద్ద నగరాల్లో అగ్ని ప్రమాదాలపై సేఫ్టీ ప్రికాషనరీపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం జరిగితే ప్రతి ఒక్కరూ పానిక్ అవుతారన్నారు. అలా పానిక్ కాకుండా గ్యాస్ ప్రమాదం జరిగితే ఎలా నియంత్రించాలో చాలా బాగా డెమో చేసి ఫైర్ సిబ్బంది చూపించారన్నారు.

# ఇళ్లు లేని పేదవారికి ఇళ్లు కట్టించటమే లక్ష్యం

## - గృహానిర్మాణ శాఖమంత్రి కొలుసు పార్థసారధి

విజయవాడ, ఏప్రిల్18, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రం లో ప్రతీ పేద వాడికి అన్నీ సౌకర్యాలుతో ఇళ్ళు నిర్మించటమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమని రాష్ట్ర గృహ నిర్మాణం,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు.పార్థసారధి అన్నారు.రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ గా నియమితులైన ఎం.శివప్రసాద్ శుక్రవారం విజయవాడ లోని మంత్రి మజిలీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి,పుష్పగుచ్చం అంద చేసి మంత్రి గారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్భంగా మంత్రి గారు గృహనిర్మాణ శాఖలోని పలు అభివృద్ధి కార్యక్రమాల పై మేనేజింగ్ డైక్టర్ తో చర్చించి దిశా నిర్దేశం చేసేరు.జూన్ నాటికి నిర్దేశించిన ఇళ్ల నిర్మాణల పురోగతని శివప్రసాద్ మంత్రికి వివరించేరు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేయడానికి అధికారులంతా కృషి చేస్తున్నారని,గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ అజేయ్ జైన్ ప్రతీ రోజు జిల్లా కలెక్టర్లు తోనూ ఇతర అధికారులు తోనూ నిత్యం సిమిక్షితున్నారని,జిల్లాలోని సంభందిత అధికారులు ఆంతా ఇళ్ల నిర్మాణల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని మంత్రికి వివరించేరు.గృహ నిర్మాణ శాఖ పనితీరు పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేసేరు.ఘనంగా జన్మదిన వేడుకలు రాష్ట్ర మంత్రి జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి మంత్రి కొలుసు.పార్ధ సారధి జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన మంత్రికి ఘన స్వాగతం లభించింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలు,పశ్చిమ గోదావరి జిల్లాల నాయుకులు, అధికారులు, కార్యకర్తలు,వివిధ వర్గాల ప్రజలు మేళా తాళటుతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ ఎం నారా.చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా.లోకేష్,రాష్ట్ర మంత్రులు,



మంత్రి పార్ధసారథి జన్మదినోత్సవం సందర్భంగా ఆయనను అభినందిస్తున్నరాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్

పార్లమెంటు సభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ విజయానంద్,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ అజేయ్ జైన్,రాష్ట్ర సమాచార డైరెక్టర్ హిమాన్ష్ శుక్ల శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు,పార్టీ నాయుకులు,మంత్రి గారికి అభినందనలు తెలియచేశారు.

# గ్రేడ్-1 విఆర్వోలుగా ప్రమోషన్లు అభినందనీయం

## రాష్ట్ర విఆర్వో సంఘ అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు

**విజయవాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న గ్రేడ్-2 విఆర్వోలకు 166 జీవో ప్రకారం శ్రీకాకుళం జిల్లా నుండి సుమారు 93మంది గ్రేడ్-1 విఆర్వోలుగా ప్రమోషన్లు కల్పిస్తూ ఆదేశాలివ్వడం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌కు, జిల్లా అధికారులందరికి శ్రీకాకుళం జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నాయకులకు పేరు పేరునా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలియచేశారు. 166 జీవో వచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడచినా ఇప్పటివరకు ఏ జిల్లాలో కూడా గ్రేడు-2 నుండి గ్రేడ్-1 విఆర్వోలుగా ప్రమోషన్లు కల్పించకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1200 గ్రేడ్-1 పోస్టులు ఖాళీగా ఉండడం, వాటిని గ్రేడ్-2 విఆర్వోలుగా భర్తీ చేయకపోవడం వల్ల విఆర్వోలు తీవ్ర పని వత్తిడితో ఇప్పటి వరకు ఎంతో ఇబ్బందులు పడడం జరిగింది. ఇప్పటికైనా శ్రీకాకుళం జిల్లాలో చొరవ తీసుకుని ఆ జిల్లా అధికారులు చేసిన విధంగా రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అధికారులు, అన్ని జిల్లాల్లో ఖాళీగా ఉన్న గ్రేడ్-1 స్థానంలో గ్రేడ్-2 విఆర్వోలకు ప్రమోషన్లు కల్పించి ఖాళీలు భర్తీ చేయాలని రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు కోరారు. అలాగే రాష్ట్రంలో అర్హులైన విఆర్ఏలను ఖాళీ అయిన గ్రేడ్-2 విఆర్వోల స్థానంలో ప్రమోషన్లు కల్పించి వెంటనే ఖాళీలు భర్తీ చేయాలని వారు కోరారు.

# జబ్బులు మన ఆహ్వానం లేకుండా రావు : మంత్రి సత్యకుమార్ యాదవ్

## - కాలేయ వ్యాధుల్ని అరికట్టండి, ఫేస్‌బుక్ వేదికగా మంత్రి వ్యాఖ్యలు

**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణంగా వ్యాధులు మన ఆహ్వానం లేకుండా రావని, సరైన జీవన విధానాన్ని అనుసరించడం ద్వారా జబ్బుల్ని అరికట్టవచ్చని వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఏప్రిల్ 19 ని "ప్రపంచ కాలేయ దినం" జరుపుకుంటున్న సందర్భంగా పెస్‌బుక్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ సరైన జీవన విధానంలో కాలేయ వ్యాధుల్ని అరికట్టడానికి సరైన ఆహారం, జీవన అలవాట్లను అనుసరించాలని పిలుపునిచ్చారు.ఆహారమే మందు అనే ఇతివృత్తంతో...ప్రజల్లో సరైన పోషకాలతో కూడిన ఆహారం ద్వారా కాలేయ వ్యాధుల్ని అరికట్టే దిశగా ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి ఈ ప్రపంచ కాలేయ దినాన్ని జరపటానికి ప్రపంచ వ్యాప్తంగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారుఅనారోగ్యకర ఆహారం, ఊబకాయం, మద్యపానం, మధుమేహం, అపరిశుభ్రత, అనియంత్రిత సెక్స్, శరీరంపై టాటూలు వేయించుకోవడం, వాడిన సిరంజీలను తిరిగి వాడడం, హెపటైటిస్ నిరోదక టీకాలు వేయించుకోకపోవడం వల్ల కాలేయ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారుజీర్ణ ప్రక్రియ, శరీరంలోని వ్యర్థ పదార్థాల్ని తొలగించడం, రక్త ప్రసరణ సవ్యంగా జరగడంలో కాలేయం ప్రముఖ పాత్ర వహిస్తుందని, కనుక ప్రజలు ఆహార, జీవన అలవాట్లపై తగు శ్రద్ధ వహించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. జీవన ప్రక్రియకు అవసరమైన వందలాది రసాయనాల్ని తయారు చేసే కాలేయం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు38 శాతం ప్రజల్లో ఫ్యాటీ లివర్ ( కాలేయంపై కొవ్వు పేరుకుపోవడం) పై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కాలేయం ప్రాధాన్యత దృష్ట్యా సరైన "ఆహారం సరైన జీవన శైలి" అవలంబించడానికి ప్రపంచ కాలేయ దినం సందర్భంగా ప్రజలు దీక్షబూని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

# గోవుల మృతిపై అసత్యఆరోపణలంటూ భూమనపై కేసు

**తిరుమల,ఏప్రిల్ 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి గోశాలలో వందకుపైగా గోవులు మరణించాయని అసత్యఆరోపణలు చేసి, భక్తుల మనోభావాలు దెబ్బతీశారని టిటిడి మాజీచైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిపై తిరుపతిలో పోలీసులు కేసు నమోదు చేశారు. టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఫిర్యాదు మేరకు తిరుపతి ఎస్వీయూనివర్సిటీ పోలీసులు భూమనపై బిఎన్ఎస్ యాక్ట్ 353(1), 299,74 ఐటి యాక్ట్ 2000నుండి 2008 పలు సెక్షన్లక్రింద కేసు నమోదైంది. ఇప్పటికే గోవుల మృతి ఆరోపణలపై ఆయనపైకేసు నమోదు చేయాలని భానుప్రకాశ్‌రెడ్డి ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలసి మంగళవారం ఫిర్యాదు చేసిన విషయం విదితమే.



గురువారం గోశాలకు భారీగా కార్యకర్తలతో ప్రదర్శనగా రావడానికి ప్రయత్నించి శాంతిభద్రతలకు ఆటంకం కలిగించేలా వ్యవహరించారనే ఫిర్యాదు కూడా ఉంది.

-వందకేసులుపెట్టినా భయపడను-మిమ్మల్ని వదలిపెట్టే ప్రసక్తేలేదు: భూమన ఒకటికాదు వందకేసులు పెట్టినా తాను భయపడననిటిటిడి మాజీచైర్మన్, వైసిపి నేత భూమన కరుణాకర్‌రెడ్డి అనానరు. తనపై కేసులు పెట్టడంపై ఆయన శుక్రవారం స్పందించారు. తనపై వ్యక్తిగత దాడులు, వ్యక్తిగత హననం చేస్తే భయపడిపోతానని అనుకుంటున్నారని, ఏం చేసినా తప్పులను ఎత్తిచూపిస్తామన్నారు. తాను ధర్మంవైపు నిలబడుతాననన్నారు. మీరు చేస్తున్న అరాచకాలపై పోరాడుతూనే ఉంటానన్నారు. ఉద్యమాల నుండి వచ్చిన వాడినని, న్యాయం పక్కన నిలబడటానికి ఎంతదూరం అయినా వెళతానని మీడియాకు తెలిపారు.

# ఎంసెట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

## - ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. కె మధుమూర్తి

**విజయవాడ, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఎంసెట్ ఎంట్రన్స్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ కె మధుమూర్తి తెలిపారు. శుక్రవారం నా డు ఆయన ట్రిబుల్‌ఐటి చాన్సలర్‌గా కూడా బాద్యతలు స్వీకరించిన సందర్భంగా మాట్లాడుతూ ఎంసెట్‌తో పాటు మిగిలిన సెట్స్ ఎంట్రన్స్ పరీక్షలు యాధావిధిగా నిర్వహిస్తామన్నారు. కొన్ని ట్రిబుల్‌ఐటిల్లో మౌలిక వసతులపై వచ్చిన ఫిర్యాదుల మేరకు నాణ్యతా ప్రమాణాలు పెంచుతామని, సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మెరిట్ విద్యార్థులు ట్రిపుల్‌ఐటిల్లో చేరుతున్నారని, వారికి సకల సదుపాయాలు కల్పిస్తామని, వారికి కార్పొరేట్ కంపెనీల్లో మంచి ప్యాకేజిలతో ఉపాధిఅవకాశాలు లభిస్తున్నాయన్నారు. ట్రిపుల్‌ఐటిల్లో మౌలికవసతుల పెంపకం, విద్యాప్రమాణాలు పెంచడం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటయిందన్నారు. విదేశీవిద్యను ఏపిలో అందించే లా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కసరత్తు జరుగుతోందన్నారు. విదేశాల్లో వున్న విద్యార్థులు సైతం ఆంధ్ర ప్రదేశ్‌కు వచ్చి ఉన్నత విద్యనభ్యసించడానికి కావాల్సిన విద్యాసంస్థల ఏర్పాటు, వాటిల్లో నాణ్యమైన విద్యాభోధన అందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ విద్యాహబ్బుగా మారుతుందన్నారు. ప్రస్తుతం అన్ని రకాల ఎంట్రన్స్ టెస్టులు తేదీలను ప్రకటించామని, వాటికనుగుణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఆయా తేదీల్లో ఎంసెట్‌తోపాటు అన్ని ఎంట్రన్స్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ సారి ఎంసెట్‌కు ఎక్కువమంది పరీక్షలు రాయబోతున్నారని, దానికి తగిన



ట్రిబుల్‌ఐటి చాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రొ కె మధుమూర్తి

ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ట్రిబుల్‌ఐటి చాన్సలర్గా బాద్యతలు డా కె మధుమూర్తి స్వీకరించిన సందర్భంగా ఉన్నత విద్యామండలి కార్యదర్శి టివిఎస్ కృష్ణమూర్తి, డా బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ ఓఎస్‌డి డా వెలగా జోషి తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.

# 21న హుండీల లెక్కింపు - జగన్మాతకు పసిడి హారం

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 18, ప్రభాతవార్త :** ఈనెల 21న మహామండపంలోని 6వ అంతస్తులో శ్రీ అమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలు లెక్కిస్తామని ఈవో కె రామచంద్ర మోహన్ తెలిపారు. - దుర్గమ్మవారికి విస్సన్నపేటకు చెందిన బి వెంకటరెడ్డి 20.300 మిల్లీ గ్రాముల తూకం గల బంగారు హారంను శుక్రవారం ఆలయాధికారులకు అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - నిత్యాన్నదానానికి విరాళాలు: దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదానానికి విజయవాడకు చెందిన సిహెచ్ఎం మీనాక్షి రు.1లక్ష విరాళం, విజయవాడకు చెందిన కె కృష్ణమూర్తి రు.1లక్ష 11వేల 111ల విరాళాలను శుక్రవారం ఆలయాధి కారులకు అందిం చారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాట్లు చేసిన అధి కారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొం టోలను అందించారు. వేదపం డితులు వేదాశీర్వ చనాలు పలికారు. - జగన్మాతకు నృత్యకళార్చన: దుర్గమ్మవారి సన్నిధిలో శుక్రవారం కళావేదికపై కూచిపూడి నృత్యాన్ని అద్భుతంగా ప్రదర్శించారు. విజయవాడకు చెందిన శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ 22 మంది విద్యార్థులు ఎం గేయ అక్షిత ఆధ్వ ర్యంలో భక్తి కీర్తనలకు అను గుణంగా లయబద్ధంగా నృత్య రీతులను ప్రదర్శించి ఆహుతుల మన్న నలందుకున్నారు. అధికారులు వారికి దుర్గమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదాలు అందించారు.





దాతలందించిన బంగారు హారం

# తార్నాక ఆర్‌టిసి ఆస్పత్రిలో క్యాథ్‌ల్యాబ్ సేవలు

## అందుబాటులోకి 12 బెడ్ల ఎమర్జెన్సీ కేర్ యూనిట్

## ప్రారంభించిన ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** తార్నాకలోని టిజిఎస్ఆర్‌టిసి ఆసుపత్రిలో గుండె జబ్బులకు సంబంధించిన క్యాథ్ ల్యాబ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారు. క్యాథ్ ల్యాబ్‌తో పాటు 12 బెడ్లకు విస్తరించిన ఎమర్జెన్సీ కేర్ యూనిట్‌ను శుక్రవారం సంస్థ ఎండి విసి సజ్జనార్ ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వెంకన్న, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజా మూర్తి, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శ్రీనివాస్ తో పాటు ఐఓసీఎల్ నుంచి సురజ్ కుమార్, భాస్కర్ రావు, కైలాస్ కాంత్, నిర్మాన్ ఆర్గనైజేషన్ నుంచి శాంతి కుమార్, అనురాధ, ఫ్యాక్ట్స్ ఫౌండేషన్ ఎండి శ్రీనివాస్ కుమార్, అశోక్ లేలాండ్ ప్రతినిధులు నీరేష్ తివారి, సూర్యనారాయణ, రమేశ్ శాస్త్రి పాల్గొన్నారు. ఫ్యాక్ట్స్ ఫౌండేషన్ సహకారంతో తార్నాక ఆసుపత్రిలో క్యాథ్ ల్యాబ్‌ను సంస్థ ఏర్పాటు చేయగా.. క్రిటికల్ కార్డియక్ కేర్ యూనిట్‌కు అశోక్ లేలాండ్ సంస్థ సహకరించింది. ఎమర్జెన్సీ కేర్ యూనిట్ విస్తరణకు నిర్మాణ్ డాట్ ఓఆర్‌జీ అనే సంస్థ ద్వారా ఐఓసీఎల్ ఆర్థిక సాయం చేసింది. సజ్జనార్ మాట్లాడుతూ.. ఆర్‌టిసికి ప్రధాన వనరులైన ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ఉంటుం దని యాజమాన్యం భావిస్తుందన్నారు. అందుకే తార్నాక ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆస్ప త్రిగా తీరిదిద్దామని చెప్పారు. దేశంలో ఏ ఆర్‌టిసిలో లేనివిధంగా ఉద్యో గులకు ఇక్కడ కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. తార్నాక ఆస్పత్రిలో 2021లో ప్రతిరోజు సగటున 600 మంది ఔట్‌పేషంట్లు రాగా.. ప్రస్తుతం దాదాపు 2 వేలకు పెరిగిందని తెలిపారు. ఆర్‌టిసి ఉద్యోగుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని క్యాథ్ ల్యాబ్, క్రిటికల్ కార్డియక్ కేర్ యూనిట్‌తోపాటు ఎమర్జెన్సీ కేర్ యూనిట్ విస్తరణకు సహకరించిన ఐఓసీఎల్, ఫ్యాక్ట్స్ ఫౌండేషన్, అశోక్ లేలాండ్ సంస్థల ప్రతినిధులను ఆర్‌టిసి ఎండి విసి సజ్జనార్ అభినందించారు.

# అక్రమార్కుల్లో భయం పుట్టిస్తున్న శిక్షలు

## గంజాయి, డ్రగ్స్ నిందితుల్లో పెరుగుతున్న గుబులు

## శిక్షలు పడుతున్న జిల్లాల్లో టాప్‌లో మెదక్, సంగారెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 18, ప్రభాతవార్త:** ఎక్సైజ్ శాఖ నమోదు చేసిన కేసుల్లో వరుస శిక్షల తీర్పులు గంజాయి, డ్రగ్స్ నిందితుల్లో గుబులు పుట్టిస్తున్నాయి. గంజాయి, డ్రగ్స్ పట్టుబడిన కేసుల్లో వరుసగా నిందితులకు శిక్షలు పడుతు న్నాయి. డ్రగ్స్, గంజాయి శిక్షలు పడుతున్న జిల్లాలో తెలంగాణలో మెదక్, సంగారెడ్డి జిల్లాలు టాప్‌లో నిలిచాయి. ఎక్సైజ్ శాఖ అంటేనే ..మద్యం, తయారీ, అమ్మకాలపైనే యంత్రాంగం దృష్టి పెడుతారు అనే అపవాదు ఉంది. కాని ఎక్సైజ్‌శాఖలో ఎన్‌ఫోర్స్ మెంట్, ఎస్టీఎఫ్, డీటీఎఫ్, ఎక్సైజ్ టీమ్‌లు ఉంటాయనే విషయం చాల మందికి తెలియదు. మద్యం అమ్మకాలతో పాటు నాన్ డ్యూటీపెయిడ్ లిక్కర్, డ్రగ్స్, గంజాయి, ఆల్ప్రాజోలం, క్లోరో హైడ్రేడ్, కల్తీ మద్యం తయారీ, అక్రమ రవాణపై ప్రత్యేక దృష్టి పెట్టి దాడులు నిర్వ హించి కేసులు నమోదు చేస్తారనే విషయం చాల మంది తెలియదు.ప్రత్యేక శిక్షదాడులు నిర్వహించే టీమ్‌ల పర్యవేక్షణ అధికారిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్‌కు సీనియర్ ఐపీఎస్ అఫిసర్ వి.బి.కమలాసన్‌రెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కేసుల నమోదు, నిందితుల అరెస్టులతో వదిలి వేయకుండా నిందితులకు కేసుల్లో శిక్షలు పడితేనే అందరిలో భయం ఉంటుందని, శిక్షలు పడితే క్రైమ్ రేట్ తగ్గుతుందనే అలోచనలతో చాల కేసుల్లో చార్జీషీట్స్ రాయడం నుంచి పంచనామా వరకు ఎక్సైజ్ శాఖకు అన్ని స్థాయిల్లో పోలీస్ ఆకాడమీలో శిక్షణ ఇప్పించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపాలని ఇచ్చిన అదేశాల మేరకు ఎక్సైజ్‌శాఖ డెరెక్టర్ పరిధిలో పని చేసే నాలుగు ఎస్టీఎఫ్ టీమ్‌లతో దాడులను ముమ్మరం చేయించడం గంజాయి, డ్రగ్స్‌ను పెద్ద మొత్తంలో పుట్టకోవడం, కేసులు నమోదు చేస్తూ ఉండడంతో ఎక్సైజ్‌శాఖకు పోలీసుల స్థాయిలో గుర్తింపు లభించింది.ఆపరేషన్ ధూల్‌పేట్‌తో గంజాయి అమ్మకాలకు చెక్ పడిరది. 2024లో 1162 ఎన్‌పీడిఎస్ కేసుల నమోదు, 6400 కేజీల గంజాయి 683.81ఎండీఎంఎ డ్రగ్స్‌ను పట్టుకొని ఎక్సైజ్ శాఖ సత్తా చాటారు.శిక్షలు పడుతున్న జిల్లాల్లో టాప్‌లో మెదక్, సంగారెడ్డి ఎక్సైజ్ శాఖలో తెలంగాణ జిల్లాలో నమ్మోదెన కేసుల్లో ఎక్కువ శిక్షలు పడుతున్న జిల్లాల్లో సంగారెడ్డి, మెదక్ జిల్లా మొదటి, రెండో స్థానాల్లో నిలిశాయి. సంగా రెడ్డిలో 21 కేసుల్లో శిక్షలు పడ్డాయి, మెదక్‌లో 10 కేసుల్లో శిక్షలు పడ్డాయి. ఖమ్మం, కొత్తగూడంలో 9 కేసుల్లో శిక్షలు, హైదరాబాద్ మల్కాజిగిరిలో 6, మొత్తంగా తెలంగాణలో 60 కేసుల్లో నిందితులకు శిక్షలుపడ్డాయి. మహ బూబ్‌నగర్‌లో తొలిసారిగా 5.030 కేజీల హాషీష్ అయిల్‌ను ఒరిస్సా నుంచి హైదరాబాద్‌కు సరఫరా చేస్తు ఉండగా పట్టుబడిన ఇద్దరు నిందితులు నర్తం రాయ్, ధర్మేంధర్ కుమార్ రాయ్‌లకు పదేళ్ల 2జెలు శిక్ష, రూ. లక్ష చొప్పున జరిమానా విధించారు. సంగారెడ్డిలో గురువారం అద్దెంకి సంగప్పా అనే వ్యక్తి ఐదేళ్ల 2జెలు శిక్ష, రూ.25 వేల జరిమానా విధంచారు. సంగారెడ్డిలో వరుసగా గత రెండు మూడు నెలల నుంచి 6 కేసుల్లో శిక్షలు పడ్డాయి. 2024లో చేపట్టిన ఆపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా 100 గంజాయి కేసుల్లో పట్టుబడిన నిందితులకు, హైదరాబాద్‌తోపాటు ఇతర జిల్లాల్లో గంజాయి, డ్రగ్స్‌తో పట్టుబడిన 950 కేసుల్లో నిందితులకు భారీగా శిక్షలు పడే అవకాశం ఉంటుందని భావిస్తుంది. నిందితులకు శిక్షలు పడడం పెరిగితే క్రైమ్ రేట్ తగ్గు తుందని అంచనా ఎక్సైజ్‌శాఖ వేస్తుంది. కేసుల్లో నిందితులకు శిక్షలు పడినపుడు మళ్లీ క్రైమ్ చేయడానికి భయపడుతారు. మిగితావారు కూడ నేరాలు చేయడానికి భయపడుతారు. శిక్షలుపడితే క్రైమ్ రేట్ తగ్గుతుంది. నేరస్తులు గంజాయి, డ్రగ్స్‌తో పట్టు బడినపుడు సరియైన రీతిలో పంచనామా, చార్జ్ షీట్ రాసి, పంచులను పెట్టినపుడు కేసు బలంగా ఉంటుంది. ఈ మధ్యకాలంలో ఎక్సైజ్‌శాఖలో నమోదు చేసిన కేసుల్లో శిక్షలు పడుతుండటం గమనార్హం.



# బస్తర్ బచావో - భారత్ బచావో

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 18 , ప్రభాతవార్త:** బస్తర్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రబుత్వాలు, మావోయిస్ట్ పార్టీల మధ్య కాల్పుల విరమణ జరగాలని హైద రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో భారత్ బచావో ఆధ్వర్యంలో కాల్పుల విరమణకు మద్దతుగా సభ నిర్వహించారు. ప్రొ. హరగోపాల్ మాట్లాడుతూ కేంద్రం, మావోయిస్ట్ పార్టీ మధ్య జరుగుతున్న యుద్ధంలో నక్సల్స్ పేరుపై అత్యధికంగా ప్రాణాలు కోల్పోతోంది ఆదీవాసీలేనని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో ఆది వాసీలకు పొందుపర్చిన షెడ్యూల్ 5, 6లను ప్రభుత్వాలు కఠినంగా అమలు పరచాలన్నారు. మేధావుల సమక్షంలో ఏర్పడ్డ ప్లానింగ్ కమిటీ నివేదికను సమీక్షించాలని, ఆదివాసీల పట్ల మానవీయంగా వ్యవహారించాలని మావోయిస్ట్ పార్టీ తో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి బస్తర్‌లో కాల్పుల విరమణ జరపాలన్నారు. ఆదివాసీ నాయకురాలు సోనీ సోరి మాట్లాడుతూ బస్తర్‌లో సల్వా జుడుమ్, ఇతర ఆదీవాసీలపై విపరీతమైన హింస జరుగుతోందని, నక్సల్స్ పేరుపై ఆది వాసీలను హింసిస్తున్నారన్నారు.

తెర

# 'దూరదర్శని' నుంచి లిరికల్ వీడియో

సువిక్షిత్ బొజ్జ, గీతిక రతన్ జంటగా నటిస్తున్న చిత్రం దూరదర్శని. కలిపింది ఇద్దరిని అనేది ఉపశీర్షిక. కార్తికేయ కొమ్మి దర్శకుడు. వారాహా మూవీ మేకర్స్ పతాకంపై బి.సాయి ప్రతాప్ రెడ్డి, జయ శంకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర పనులను జరుపుకుంటోంది. 1990వ నేపథ్యంలో అందరి హృదయాలను హత్తుకునే ప్రేమకథగా ఈ చిత్రం రూపొందుతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. దీంతో పాటు నానీడ వెళుతుందా అనే లిరికల్ వీడియో సాంగ్‌కు కూడా అనూహ్యమైన ప్రశంసలు లభించాయి. తాజాగా ఈ చిత్రం నుంచి అనే లిరికల్ వీడియోను పాన్ ఇండియా దర్శకుడు పుష్ప, పుష్ప2 చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అందరి ప్రశంసలు అందుకున్న బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ విడుదల చేశారు. సింధుజ, శ్రీనివాసన్ ఆలపించిన ఈ బ్యూటిఫుల్ సాంగ్‌కు సురేష్ బనిశెట్టి సాహిత్యం అందించారు. ఆనంద్ గుర్రాన బాణీలు సమకూర్చారు. ఈ సందర్భంగా దర్శకుడు సుకుమార్ మాట్లాడుతూ, ఈ సినిమా హీరో సువిక్షిత్ నా రూపం వచ్చేటట్లు వరిపొలంలో ఫామింగ్ చేశాడు. నాకు అప్పట్నుంచి పరిచయం ఉంది. తనకి సినిమా అంటే పాషన్. సాంగ్ చాలా బాగుంది. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలి. ఈ సినిమా అందరికి మంచి విజయం అందించాలి అన్నారు. హీరో సువిక్షిత్ మాట్లాడుతూ, నా అభిమాన దర్శకుడు, నాకు ఎంతో ఇష్టమైన వ్యక్తి సుకుమార్ చేతుల మీదుగా మా సాంగ్ ఆవిష్కరణ జరగడం ఎంతో సంతోషంగా, గర్వంగా ఉంది. ఈ సినిమా అందరిని 90వ దశకంలోకి తీసుకెళ్లి మీ జ్ఞాపకాల్ని గుర్తుకు తెస్తుంది. అందరికి వాళ్ల వాళ్ల ప్రేమకథలు కూడా గుర్తుకు వస్తాయి. తాజాగా విడుదలైన ఈ లిరికల్ వీడియో అందరి హృదయాలకు హత్తుకుంటుంది. 1990వ నేపథ్యంలో అందరికి కనెక్ట్ అయ్యే కథ ఇది. బ్యాక్‌డ్రాప్‌కు తగ్గ నటీనటులతో, లోకేషన్స్‌తో ఎంతో సహజంగా తెరకెక్కించిన సినిమా ఇది. ఈ సినిమా కోసం ఎంతో రీసెర్చ్ చేసి దర్శకుడు చిత్రాన్ని రూపొందించాడు. తప్పకుండా చిత్రాన్ని అందరూ ఎంతో బాగా ఎంజాయ్ చేస్తారు" అని తెలిపారు. సువిక్షిత్ బొజ్జ, గీతిర రతన్, భద్రం, కృష్ణా రెడ్డి, కిట్టయ్య, చలపతి రాజు, జెమిని సురేష్, జి.భాస్కర్, భద్రమ్, లావణ్య రెడ్డి, తేజ చిట్టూరు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ: నారాయాణ ఆవుల, డైలాగ్స్: కాకర్ల చరణ్, లక్ష్మణ్.కె, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: జె.సుబ్బారెడ్డి, సంగీతం: ఆనంద్ గుర్రాన, పీఆర్ఓ: ఏలూరు శ్రీను, మడూరి మధు.



# 'ఓదెల 2' సక్సెస్ మీట్

తమన్నా భాటియా లేటెస్ట్ బ్లాక్ బస్టర్ ఓదెల 2. సూపర్ నాచురల్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్ ఇది. సంపత్ నంది సూపర్ విజన్ లో అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం తమన్నా నాగ సాధువుగా అదరగొట్టారు. వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న విడుదలైన ఓదెల2 అన్ని చోట్ల బ్లాక్ బస్టర్ రెస్పాన్స్‌తో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. సక్సెస్ ప్రెస్ మీట్‌లో మూవీ క్రియేటర్ సంపత్ నంది మాట్లాడుతూ, మేము ఈ సినిమా మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసిన ఆడియన్స్‌కి థాంక్యూ. మేము ఆశించిన రెస్పాన్స్ ఆడియన్స్ నుంచి రావడం చాలా ఆనందంగా ఉంది. తమన్నా నాగ సాధువుగా ఫస్ట్ లుక్ రిలీజ్ అయినప్పటి నుంచే ఈ సినిమాపై చాలా అంచనాల ఏర్పడ్డాయి. తన పెర్ఫార్మన్స్ ఈ సినిమాకి హైలైట్‌గా ఉండబోతుందని మేము ముందే చెప్పాము. అది ఈరోజు ఆడియన్స్ చెప్పడం చాలా ఆనందంగా ఉంది. తమన్నా వశిష్ట సింహా మధ్య పోటాపోటీ పెర్ఫార్మన్స్ ఉంటుందని చెప్పాము. అది ఆడియన్స్ విట్నెస్ చేస్తున్నారు. ఇది ముఖ్యంగా లేడీస్‌తో ఫ్యామిలీతో కలిసి చూడాల్సిన సినిమా. ఈరోజు ఒక ప్రీమియర్ లాగా మొదలైంది. ఈ వారాంతం మీ ఫ్యామిలీతో కలిసి వచ్చి ఈ సినిమాని అద్భుతంగా ఎంజాయ్ చేయవచ్చు. ఈ సినిమాలో సైకిల్ ఎపిసోడ్, క్లైమాక్స్‌లో వచ్చే రెండు సర్ప్రైజ్ ఎలిమెంట్స్, అలాగే మరికొన్ని సీక్వెన్సు మిమ్మల్ని మంత్రముగ్ధుల్ని చేయబోతున్నాయి. ఒక మంచి ఎక్స్పీరియన్స్‌తో థియేటర్స్ నుంచి బయటికి రండి. ఈ సినిమాకి చాలా సక్సెస్ సెలబ్రేషన్స్ ఉంటాయి. ప్రేక్షకుల నుంచి వచ్చిన రెస్పాన్స్‌కి థాంక్స్ చెప్పాలని ఈ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సినిమాని దీవించిన శివునికి, ప్రేక్షక దేవుళ్ళకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు అన్నారు. ప్రొడ్యూసర్ డి మధు మాట్లాడుతూ, అందరికి నమస్కారం. సుదర్శన్ 35 ఎంఎం లో ఈ సినిమాని ప్రేక్షకులతో కలిసి చూశాను. చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా అందరికీ కనెక్ట్ అయింది. ముఖ్యంగా లేడీస్ చాలా బాగా కనెక్ట్ అయ్యారు. డివైన్ ఫుల్ క్యారెక్టర్‌లో తమన్నా అద్భుతంగా చేశారు. అలాగే వశిష్ట కూడా పోటాపోటీగా చేశాడు. ఇది మర్చిపోలేని రోజు. సినిమాకు వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. ముందు ముందు ఇంకా గొప్ప సెలబ్రేషన్స్ ఉండబోతున్నాయి అన్నారు. వశిష్ట ఎన్ సింహా మాట్లాడుతూ.. ఇది నాకు చాలా స్పెషల్ డే. థియేటర్స్‌లో ఆడియోస్‌తో కూర్చుని ఈ సినిమా చూశాను. ఆడియన్స్ రెస్పాన్స్ అద్భుతంగా ఉంది. ఇది నాకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. శివతాండవం థియేటర్స్‌లో మొదలైంది. దాని విశ్వరూపం రేపట్నుంచి అందరికీ అర్థమవుతుంది. అందరికీ తెలుస్తుంది. ఇంత మంచి సక్సెస్ ఇచ్చిన ఆడియన్స్‌కి థాంక్యూ అన్నారు.



# 'బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి' ఫస్ట్ సింగిల్ రిలీజ్

యంగ్ ట్యాలెంటెడ్ దీక్షిత్ శెట్టి హీరోగా అభిషేక్ ఎమ్ దర్శకత్వంలో రూపొందుతున్న తెలుగు కన్నడ బైలింగ్వల్ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి. బృందా ఆచార్య హీరోయిన్‌గా నటిస్తున్నారు. శ్రీ దేవి ఎంటర్ టైనర్స్ బ్యానర్‌పై హెచ్ కె ప్రకాష్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజిన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ హార ఓం సాంగ్‌ని రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేశారు. జుధాన్ శ్యాండీ ఈ సాంగ్‌ని డివైన్ వైబ్‌తో పవర్ ఫుల్ నంబర్‌గా కంపోజ్‌చేశారు. ఆశ గురించి తెలియజేసే బట్టు విజయ్ కుమార్ లిరిక్స్ మీనింగ్ ఫుల్‌గా వున్నాయి. మంగ్లీ పవర్ ఫుల్ వోకల్స్ సాంగ్‌ని మరో స్థాయికి తీసుకెళ్ళాయి. ఈ సాంగ్ ఇన్స్టంట్ హిట్ అయ్యింది. ఈ చిత్రానికి అభిషేక్ జే డీవోపీగా పని చేస్తున్నారు. తేజస్ ఆర్ ఎడిటర్. రఘు మైసూర్ ప్రొడక్షన్ డిజైనర్. నటీనటులు: దీక్షిత్ శెట్టి, బృందా ఆచార్య టెక్నికల్ టీం: రచన, దర్శకత్వం: అభిషేక్ ఎమ్, నిర్మాత: హెచ్ కె ప్రకాష్, బ్యానర్: శ్రీ దేవి ఎంటర్‌టైనర్స్, సంగీతం: జుధాన్ శ్యాండీ, డీవోపీ: అభిషేక్ జే, ఎడిటర్: తేజస్ ఆర్, ప్రొడక్షన్ డిజైనర్: రఘు మైసూర్ పీఆర్వో: వంశీ శేఖర్.



శుక్ర, మాటరాని మౌనమిది, ఏ మాస్టర్ పీస్ వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్‌ను ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ మరో సెన్సేషనల్ సైఫై యాక్షన్ థ్రిల్లర్ కిల్లర్ సినిమాతో ప్రేక్షకుల ముందు కొస్తున్నారు. ఈ చిత్రంలో పూర్వాజ్ హీరోగా నటిస్తుండగా, జ్యోతి పూర్వజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. విశాల్ రాజ్, గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. థింక్ సినిమా బ్యానర్‌పై ఏయు అండ్ ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థలతో కలిసి పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభ రెడ్డి నిర్మిస్తున్నారు. కిల్లర్ పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. ప్రస్తుతం ప్యాచ్ వర్క్స్ జరుగుతున్నాయి. ఈ నెల 30న ఈ సినిమా గ్లింప్స్ రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా ప్రకటించారు. సరికొత్త సైఫై యాక్షన్ థ్రిల్లర్‌గా లవ్, రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషల్ ఇంటెలి జెన్స్, థ్రిల్లర్ అంశాలతో ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేందుకు కిల్లర్ పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ ముస్తాభవుతోంది. ఈ సినిమాను త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# 'కిల్లర్' గ్లింప్స్ విడుదల



నటీనటులు: జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, విశాల్ రాజ్, చందూ, గౌతమ్, దశరథ, తదితరులు. టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: జగదీశ్ బొమ్మిశెట్టి, మ్యూజిక్: అషీర్ ల్యూక్, సుమన్ జీవరత్నం, వీఎఫ్ఎక్స్: వర్చువల్ ప్రొడక్షన్: మెర్జ్ ఎక్స్ ఆర్ పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), బ్యానర్స్: థింక్ సినిమా, మెర్జ్ ఎక్స్ ఆర్, ఏయు అండ్ ఐ, నిర్మాతలు: పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభ రెడ్డి, రచన, దర్శకత్వం: పూర్వాజ్.

# 'సింగిల్' సాంగ్ లాంచ్

కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి విశాల్ చంద్ర శేఖర్ సంగీత దర్శకుడు. ఫస్ట్ సింగిల్ ఒక సోల్ ఫుల్ రొమాంటిక్ మెలోడీ. సెకండ్ సింగిల్ గ్రూవ్ టు ది ఫ్రస్ట్రేషన్ యాంథమ్ సిర్రకైంది సింగిల్ బతుకు కొద్దిసేపటి క్రితం విడుదలైంది. "ఫ్రస్ట్రేషన్ యాంథెమ్"గా ఈ పాట, ఒంటరి జీవితాన్ని ఒక వేడుకలా చూపిస్తుంది. పాటలో సరదా సాహిత్యం, ఆకట్టుకునే మాస్ అప్పీల్ ఉన్నాయి. రాహుల్ సిప్లిగంజ్ వోకల్స్, రామజోగయ్య శాస్త్రి చమత్కారమైన సాహిత్యంతో ఈ సాంగ్ అలరిస్తోంది. శ్రీ విష్ణు, వెన్నెల కిషోర్‌తో కలిసి ఒంటరితనంని హ్యూమర్‌తో జోడిస్తూ చెప్పడం హిలేరియస్‌గా ఉంది. కేతికా శర్మ, ఇవానా ఈ చిత్రంలో హీరోయిన్స్. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ఆర్ వేల్ రాజ్, ఎడిటింగ్ ప్రవీణ్ కెఎల్, ఆర్ట్ డైరెక్టర్ చంద్రిక గొర్రెపాటి. సింగిల్ మూవీ మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. నటినటులు: శ్రీవిష్ణు, కేతిక శర్మ, ఇవానా, వెన్నెల కిషోర్ తదితరులు.



# రిలీజ్‌కు రెడీ 'జింఖానా'

మలయాళం బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అలప్పుజ జింఖానా ఇప్పుడు తెలుగులో కూడా సంచలనం సృష్టించడానికి సిద్ధంగా ఉంది. ఈ స్పోర్ట్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఏప్రిల్ 25, 2025న రెండు తెలుగు రాష్ట్రాల థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. నస్లెన్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు ఖలీద్ రహ్మాన్ దర్శకత్వంలో వైబ్స్, ఫైట్స్, ఫన్ బ్లెండ్‌తో ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద సూపర్ హిట్ అయ్యింది. లుక్మాన్ అవరన్, గణపతి, బేబీ జీన్, సందీప్ ప్రదీప్, ఫ్రాంకో ఫ్రాన్సిస్, శివ హరిహరన్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. ప్లాన్ బి మోషన్ పిక్చర్స్, రీలిస్టిక్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి విష్ణు విజయ్ మ్యూజిక్ అందించారు, జిమ్షి ఖలీద్ డీవోపీగా పని చేశారు. నిషాద్ యూసుఫ్ ఎడిటర్. నటీనటులు: నస్లెన్, లుక్మాన్ అవరన్, గణపతి, బేబీ జీన్, సందీప్ ప్రదీప్, ఫ్రాంకో ఫ్రాన్సిస్, శివ హరిహరన్, కార్తీక్, షోన్ జాయ్, అనఘ రవి, నంద నిశాంత్ మరియు నోయిలా ఫ్రాన్సీ దర్శకత్వం: ఖలీద్ రెహమాన్ రచన: ఖలీద్ రెహమాన్, శ్రీని శశీంద్రన్, నిర్మాతలు: ఖలీద్ రెహమాన్, జాబిన్ జార్జ్, సమీర్ కారత్, సుబీష్ కన్నంచెరి, సంగీతం: విష్ణు విజయ్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: జిమ్షి ఖలీద్ సాహిత్యం: సుహైల్ కోయా, ఎడిటర్: నిషాద్ యూసుఫ్ ఆర్ట్ డైరెక్టర్: ఆషిక్ ఎస్, పీఆర్వో: వంశీ శేఖర్.






# ఒటిటిలో 'శివంగి'

ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలలో దేవరాజ్ భరణి ధరణ్ దర్శకత్వం వహించిన పవర్ ఫుల్ విమెన్ సెంట్రిక్ ఫిల్మ్ శివంగి. జాన్ విజయ్, డాక్టర్ కోయ కిషోర్ కీలక పాత్రల్లో నటించారు. ఇటీవలే థియేటర్స్‌లో రిలీజ్ అయిన సినిమా అందర్నీ ఆకట్టుకుంది. ఇప్పుడు ఈసినిమా భవానీ మీడియా ద్వారా ఆహా ఓటీటీలో స్ట్రీమ్ అవుతుంది. తెలుగు వర్షన్‌స్ట్రీమ్ అవుతుండగా నేటి నుంచి తమిళ వెర్షన్ ప్రసారం కానుంది. ఆద్యంతం ఆకట్టుకునే గ్రిప్పింగ్గా సాగే ఈ థ్రిల్లర్లో ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్‌లు అందించారు. బిగినింగ్ నుంచి ఎండింగ్‌వరకు ప్రేక్షకుల్ని కట్టిపడేసే స్క్రీన్ ప్లేతో ఈ చిత్రం ప్రేక్షకుల్ని ఎంటర్టైన్ చేయనుంది. ఈ వీకెండ్‌లో డోంట్ మిస్ ఇట్.



# 'నేను-కీర్తన'కు భారీ స్పందన

చిమటా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్) హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం నేనుకీర్తన. చిమటా జ్యోతిర్మయి(యు.ఎస్.ఏ) సమర్పణలో, చిమటా లక్ష్మీ కుమారి నిర్మించారు. గత ఏడాది ఆగస్టు 30న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రానికి మంచి ఆదరణ దక్కింది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. ఏప్రిల్ 16 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. 99 రూపాయల రెంట్‌తో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రానికి ఓటీటీలోనూ మంచి రెస్పాన్స్ వస్తోంది. తక్కువ సమయంలోనే ఎక్కువ వ్యూస్ రాబట్టుకుంది. లవ్, సెంటిమెంట్, యాక్షన్, రొమాన్స్, కామెడీ, హర్రర్‌తో పాటు అన్ని ఎలిమెంట్స్‌తో మల్టీ జానర్ మూవీగా చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్) ఈ చిత్రాన్ని రూపొందించారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ కావడంతో ఈ చిత్రానికి ప్రేక్షకులు కనెక్ట్ అవుతున్నారు. జానీ పాత్రలో రమేష్ బాబు నటించిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. జానీ అన్యాయాలను ఎదురించే యువకుడిగా, అపాదలో ఉన్న వారికి సాయం చేసే వ్యక్తిగా నటించారు. అయితే ఓ విషయంలో తను శత్రువులతో పోరాడాల్సి వస్తుంది. అదే టైమ్‌లో జానీ లైఫ్‌లోకి కీర్తన వస్తుంది. ఇద్దరి మధ్య మొదలైన స్నేహం ప్రేమగా మారుతుంది. కీర్తన ప్రమాదంలో ఉన్న విషయం జానీకి తెలుస్తుంది. ఆ ప్రమాదం నుంచి కీర్తను జానీ ఎలా బయటకు తీసుకువచ్చాడనేది చాలా ఆసక్తికరంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. కుల్లు మనాలిలో చిత్రీకరించిన పాత్రలు, యాక్షన్ ఎపిసోడ్స్ హైలైట్‌గా ఉన్నాయి. ఊహించని మలుపులతో కథను హర్రర్ వైపుకు తీసుకెళ్ళాడు దర్శకుడు. రిషిత, మేఘన హీరోయిన్లుగా నటించి అందరినీ ఆకట్టుకున్నారు. రేణు ప్రియా, సంధ్య, జీవా, విజయ్ రంగరాజ్, జబర్దస్త్ అప్పారావు, జబర్దస్త్ సన్నీ తదితరలు ఇతరపాత్రల్లో మెప్పించారు. ఈ చిత్రం ఐఎమ్‌డీబీలో 8.9 రేటింగ్‌ను సొంతం చేసుకుంది. బుక్‌మై షోలో 9.3రేటింగ్‌ను సొంతం చేసుకుంది. చిత్రం: నేనుకీర్తన, నటీనటులు: చిమటా రమేష్ బాబు, రిషిత, మేఘన, రేణు ప్రియా, సంధ్య, జీవా, విజయ్ రంగరాజ్, జబర్దస్త్ అప్పారావు, జబర్దస్త్ సన్నీ, మంజునాథ్ తదితరులు, బ్యానర్: చిమటా ప్రొడక్షన్స్, సమర్పణ: చిమటా జ్యోతిర్మయి(యు.ఎస్.ఏ).



# ఆన్‌లైన్ షాపింగ్ ఆఫర్లతో జాగ్రత్త!

ప్రస్తుతం ప్రతి వస్తువు ఆన్‌లైన్‌లో కొనటం అలవాటయిపోయింది. జుట్టుకు పెట్టుకునే హెయిర్ ఆయిల్ నుండి కాలికి వేసుకునే చెప్పులవరకు ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకుని తెప్పించుకుంటున్నారు. కొన్ని యాప్స్‌ల పట్ల జాగ్రత్త వహించాలి. అదే విషయం వివరంగా ఇక్కడ ప్రస్తావించారు. యాప్స్ కొనే ప్రతి వస్తువునూ విశ్లేషిస్తాయి. దాని ఆధారంగానే ప్రకటనలు చూపిస్తాయి. అందుకు నిజంగా కావాల్సిన మోడల్స్ ఆఫర్‌లో ఉన్నాయా? అని ముందుగా చెక్ చేసుకోవాలి. నిజంగా కావాల్సిన వస్తువు, డ్రెస్ వుంటే తక్షణమే ఇతర కామర్స్ కంపెనీలతో పోల్చి చూడాలి. ఒరిజనల్ రిటైలర్స్ మెయిల్స్‌కు పంపించే నోటిఫికేషన్స్ ఆన్ చేసుకున్నట్లయితే సదరు బ్రాండ్‌కు సంబంధించినదో కాదో తెలుస్తుంది. అలాగే కచ్చితమైన రేటు అర్థమవుతుంది. ఆయా బ్రాండ్స్‌ను సోషల్ మీడియాలో ఫాలో అవ్వాలి. అప్పుడే సేల్స్ విషయాలు అర్థమవుతాయి. అవసరం లేకున్నా



డిస్కౌంట్స్, కూపన్స్ ఉన్నాయని కొనవద్దు. దానివల్ల తెలియకుండా నష్టపోతారు. క్రెడిట్ కార్డు షాపింగ్ ఆధారంగానో.. రిటైల్ షాప్‌లో ఇచ్చిన ఫోన్ నెంబర్ ఆధారంగానో నోటిఫికేషన్స్ వస్తుంటాయి. పైగా యాప్స్ ద్వారా ఉండే లొకేషన్, క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డుతో ఫలానా బ్రాండ్స్ కొంటున్నారనే సమాచారం ఆ కంపెనీలకు తెలుస్తుంది. కాబట్టి ఫోన్ నెంబర్స్‌ను షాపింగ్ మాల్స్‌లో ఇవ్వొద్దు. నిజంగా తరచూ షాపింగ్ చేస్తున్నట్లయితే మెంబర్‌షిప్స్‌తో కచ్చితంగా లాభపడతారు. ఉచితంగానే ఆయా సంస్థల ఇతర సర్వీసులనూ పొందుతారు. అయితే ఫ్రీ మ్యూజిక్, సినిమాలను ఎన్నిసార్లు చూస్తారనే విషయాన్ని అనాలసిస్ చేసుకోవాలి. ఒకటికి రెండు సార్లు ఆలోచించాలి. మెంబర్‌షిప్ చెల్లించాక ఆయా సర్వీసులను ఉపయోగించుకోకపోతే డబ్బు వృధా అయినట్లు. ఫలానా ప్యాంట్ అద్భుతంగా ఉంది. ఈ షూ తొడిగితే భలే కంఫర్ట్. ఇలాంటి ఫేక్ రివ్యూలను నమ్మవద్దు. ఫలానా కంపెనీ వస్తువు బావుంటుందో లేదా అన్న అనుభవం ఉండాలి. లేదా స్నేహితులు వాడితే దాని గురించి తెలుసుకొని ఉండాలి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ రోజుల్లో ఫేక్ రివ్యూలు ఇచ్చే సంస్థలు పుట్టగొడుగుల్లా వచ్చాయి. అనే విషయం గుర్తుంచుకోవాలి. చెకప్ ఇన్‌స్టాలో పెయిడ్ ప్రమోషన్స్ చేస్తుంటారు. వాటికి దూరంగా ఉంటేనే మేలు. తక్కువ ధరకు వస్తున్నాయంటే దాని మాన్యు ఫాక్చరింగ్ తేది చెక్ చేయాలి. అలాగే ఫిఫ్టీపర్సంట్ డిస్కౌంట్ అంటే చాలా సార్లు ఫ్లాట్ కాదని గుర్తుంచుకోవాలి. ఒక వేళ ఫిఫ్టీ సెవెంటీ పర్సెంట్ డిస్కౌంట్ అని చూసినా.. ఇంతకు మందు దాని ధర తెలుసుండాలి. లేదా ఇతర పోర్టల్స్‌లో చూసుకోవాలి. ఫైనల్ సేల్ అనే మార్కు ఉందా లేదా చెక్ చేయాలి. రిటర్న్ బ్యాక్ పాలసీ చూడాలి. అలాగైతే నష్టపోతారు. లేజీ పే లేటర్ ఏది చేసినా ఆ క్షణానికి డబ్బులు కట్టలేదు కదా అనిపిస్తుంది. అయితే ఆ తర్వాత బ్యాంక్ బ్యాలెన్స్ లేనప్పుడు మరీ ఇబ్బందవుతుంది. అందుకే ఆటోమేటిక్‌గా చేసుకోవాలి. ఇలా కుదరకుంటే వాటి జోలికి వెళ్లకపోవడమే మంచిది. పే లేటర్‌కు ఆన్‌టైమ్‌లో బిల్లు కట్టకపోతే సిబిల్ స్కోర్ ప్రభావితం అయ్యే అవకాశం ఉంది. వారంటీలకు ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తారు. కొన్ని రిపేర్లు వీటి పరిధిలోకి రాకపోవచ్చు. □

## ఆధ్యాత్మికం

# ఏనుగు బలం

ఏనుగు సహజంగా బలమైన జంతువు. మావటి వాడు చాలా నేర్పుతో దానితో మసలుకుంటాడు. ఏనుగు తిరగబడితే ఎవరిని, దేనిని లెక్కచేయదు. అది ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తుందో మావటికే ఎరుక. ఒక్క ఏనుగు తన దంతాలతో కుమ్మేయగలదు. చరిత్రలో, పురాణాలలో ఏనుగుది ప్రత్యేక పాత్ర. ఏనుగు రణరంగంలో ఉంటే, దాని నెక్కి యుద్ధం చేసేవారు మంచి ధైర్యసాహసాలు కలిగి ఉండాలి. ఇంద్రుడు తన శ్వేత ఐరావతం నెక్కి దానవులపై యుద్ధం చేశాడు. మహాభారతంలో, రామాయణంలో, భాగవతంలో ఏనుగుది కీలకపాత్ర. ప్రహ్లాదుడిని ఏనుగులతో తొక్కించమని హిరణ్యకశపుని ఆజ్ఞ. అవి తొండంతో ఆశీర్వదించి వెనకడుగు వేయడం ఆశ్చర్యం. మనం ఏదయినా కార్యం చేయదలచి వచ్చినపుడు వెయ్యి ఏనుగుల బలం ఉంది నాకు అంటూ ఉంటాం. నిజానికి అంత బలం మనకు ఉండదు. వాడుకలో ఆ మాట అంటాం.



బలవంతుడు అంటే కండలు తిరిగినవాడు కాదు. బక్క పలుచగా ఉన్న వాళ్లు అత్యంత బలవంతులు. ధృతరాష్ట్రుడు అటువంటి కోవకు చెందుతాడు. యుద్ధంలో కౌరవులు నాశనమైన తరువాత ఆ గుడ్డి రాజు ఆలోచనలో విపరీత మార్పు వచ్చింది. యుద్ధంలో ఆసాంతం భీముడే ప్రధాన పాత్ర వహించాడని తెలుసుకున్నాడు. పగ, ప్రతీకారంతో రగిలిపోయాడు. ఆశీర్వాదం కోస ం ధృతరాష్ట్రుడి చెంతకు పాండవులు వచ్చినపుడు భీముని సంహరించాలని దుష్ట ఆలోచనతో ఉన్నాడు. పాండవుల అలికిడి విని 'నాయనా భీమా' అంటూ లోలోపల పళ్లు కొరుకుతూ ఆలింగనం చేసుకుంటూ ఉంటే శ్రీకృష్ణుడు వారించి మాయ కంచు విగ్రహం సృష్టించాడు. తనివి తీరా ఆ విగ్రహాన్ని తన కౌగిలిలో తుత్తునియలు చేశాడు. ఆశ్చర్యపోవడం పాండవుల వంతయింది. చూడటానికి అంధ రాజు బక్క పలుచగా ఉన్నా, వెయ్యి ఏనుగుల బలం అతనిది. కండలు పెంచిన వాడికి అటువంటి బలం ఉంటుంది అనుకోవడం భ్రమ.

- కనుమ ఎల్లారెడ్డి

## ఆరోగ్య భాగ్యం

# పల్మోనరీ టి.బి



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

టిబి మానవాళికి తెలిసిన మొదటి వ్యాధి అని చెప్పవచ్చు. ఎందుకంటే ఇది మూడు మిలియన్ సంవత్సరాల క్రితం తూర్పు ఆఫ్రికాలో మొదట వచ్చింది. అప్పటి నుండ ప్రపంచవ్యాప్తంగా 10 మిలియన్ల మంది టిబితో బాధపడుతున్నారు. అందులో అయిదు మిలియన్ల మంది ఈ వ్యాధితో మరణిస్తున్నారు. ఇది ఆగమగ తేడా లేకుండా వస్తుంది. ఇది 40 ఏళ్ల తర్వాత స్త్రీల కన్న పురుషుల్లో ఎక్కువగా కనిపించడంతో దీన్ని యువకుల దోపిడీ వ్యాధి అని పిలిచేవారు. 19వ శతాబ్దంలో టి.బితో అనేక మంది మరణించేవారు. దాంతో దీన్ని మృత్యువ్యాధులన్నింటికి కెప్టెన్ అని పిలిచేవారు. దీన్ని శృంగార వ్యాధిగా కూడా పరిగణించేవారు. గత 50,60 సంవత్సరాలలో టిబి రోగుల సంఖ్య తగ్గినా వ్యాధి తీవ్రతలో, అది రూపాంతరం చెందడంలో పెద్దగా తేడా లేకపోవడంతో దీన్ని వైట్‌డెత్, వైట్‌ప్లేగు, నల్ల ఊపిరితిత్తుల వ్యాధి, పల్మోనాలిస్ అని వివిధ పేర్లతో వ్యవహరించడమైనది. ఇది 46శాతం దక్షిణ ఆసియాలో ఎక్కువగా వస్తుంది. ఇది చైనా, దక్షిణ ఆఫ్రికా, పాకిస్తాన్, ఇండోనేషియా, నైజీరియా, ఇండియాలో ఎక్కువగా కనిపిస్తోంది. జర్మన్ వైద్యుడు మైక్రోబయాలజిస్ట్ డా.రాబర్ట్‌కోచ్ కనుగొనడంతో దీన్ని కోచ్ డిసీజ్ అని అంటారు. డాక్టర్ రాబర్ట్ కోచ్‌ని ఆధునిక క్షయశాస్త్ర పితామహుడు అని అంటారు. టి.బి అనేది లాటిన్ పదం. ఇది ట్యూబర్‌క్యులమ్ అనే పదం నుండి వచ్చింది. దీని అర్థం చిన్న వాపు, గడ్డ లేదా నోడ్యూల్. దీన్నే పిథిసిస్ అని అంటారు. ఇది మైకోబాక్టీరియం ట్యూబర్‌క్యులోసిస్ అనే రాడ్ ఆకారం బాక్టీరియా వల్ల వస్తుంది. ఇది రెండు రకాలుగా వస్తుంది. 1.బోవిన్ టైప్: ఇది జునోసిస్ వ్యాధి. ఇది పశువుల్లో, కనిపించే వ్యాధి. ఇది సోకితే జబ్బుపడరు. వ్యాధి లక్షణాలు టి.బి లక్షణాల్ని పోలి ఉంటాయి. 2.హ్యూమన్ టైప్: ఇది మనుషుల్లో కనిపిస్తుంది. ఇది అంటువ్యాధి. ఇది టి.బి ఉన్నవారు దగ్గినప్పుడు, తుమ్మినపుడు, ఉమ్మివేసినప్పుడు, మాట్లాడినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా గాలి ద్వారా వ్యాపిస్తుంది. ఇది రెండు రకాలుగా ఉంటుంది. 1. అక్యూట్ రకం: ఇది తరుణ వ్యాధిగా ఉండి ఎఫెక్టివ్‌గా ఒకరి నుంచి ఇతరులకి సులభంగా వ్యాపిస్తుంది. వ్యాధి లక్షణాల్ని బట్టి వ్యాధిని గుర్తించవచ్చు. బి.సి.జి వ్యాక్సిన్ ద్వారా, మందుల ద్వారా వ్యాధిని నయం చేయవచ్చు. 2.క్రానిక్ రకం: ఇది దీర్ఘకాలిక వ్యాధి కాబట్టి శరీరంలోని ఇతర అవయవాలకి వ్యాపిస్తుంది. ఇది మొండి వ్యాధిగా ఉండి అనేక కాంప్లికేషన్స్‌ని కలిగిస్తుంది. ఇది రకాలుగా వ్యాప్తి చెందుతుంది. 1. పల్మోనరీ ట్యూబర్‌క్యులోసిస్: ఇది ప్రధానంగా ఊపిరితిత్తుల్ని ప్రభావితం చేస్తుంది. ఇందులో మూడువంతుల కేసులు పల్మోనరీ టి.బికి చెందినవే. అంటే నూటికి 87 కేసులు వివిధ దశల్లో వ్యాధిని సంక్రమింపచేస్తాయి. దీన్నే టి.బి సంక్రమణం అంటారు. దీనిలో మొదటి దశను ప్రైమరీ ఇన్ఫెక్షన్ లేదా ప్రాథమిక సంక్రమణ అంటారు. వీరిలో క్లినికల్ లక్షణాలుండవు. కొందరిలో అలసట, దగ్గు, లోజ్వరం వంటి లక్షణాలుంటాయి. □



# మిక్స్‌డ్ వెజిటబుల్ చట్నీ

కావాల్సిన పదార్థాలు :
ఉల్లిపాయలు ముక్కలు పావు కప్పు, తరిగిన పచ్చిమిర్చి- రెండు చెంచాలు, తరిగిన అల్లం-అరచెంచా, వెల్లుల్లి రెబ్బలు- నాలుగు, పసుపు- అరచెంచా, టమోటా ముక్కలు- ఒకకప్పు కేరేట్- అరకప్పు, తరిగి కొత్తిమీర,-రెండు చెంచాలు, చింతపండు రసం -రెండు చెంచాలు, పంచదార - ఒక చెంచా, ఉప్పు- తగినంత, నూనె- పావు కప్పు, ఆవాలు ఒక చెంచా, మినపప్పు, ఒక చెంచా జీలకర్ర,ఒక స్పూను, ఎండు మిరపకాయలు- రెండు, ఇంగువ- తగినంత.

తయారీ విధానం :
కేరట్, బీన్స్,కాలీఫ్లవర్‌ముక్కలను కుక్కర్‌లో ఒక విజిల్ వచ్చే దాకా ఉడికించాలి. ఆ తర్వాత బయటకు తీసి చల్లార్చాలి.
. ఒక మూకుడులో నూనె తీసుకొని అందులో తరిగిన ఉల్లిపాయలు, అల్లం, పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు వేసి దోరగా వేయించి చివరగా పసుపు వేయాలి.
ఈ మిశ్రమంలోనే టమోటాలు వేసి ఉడక నివ్వాల్సిన తరువాత ఉడికించిన కూర ముక్కలు వేయాలి. పంచదార కలపాలి.



. కూరముక్కల్లోని నీళ్ల ఆవిరి అయ్యేదాకా మగ్గనివ్వాలి. ఈ మిశ్రమాన్ని కొత్తిమీర చింతపండు రసం, ఉప్పు వేసిముద్దగా చేయాలి. దీనిని ఒక గిన్నెలో పెట్టుకోవాలి.
. వేరే మూకుడులో కొద్దిగా నూనె ఆవాలు, మినపప్పు జీలకర్ర, ఎండు మిర్చి, ఇంగువ వేసి వేయించాలి. దీనిని గిన్నెలోని పచ్చడిలో కలపాలి. □

# పిల్లల వాకర్లు

అప్పుడే తప్పటడుగులు వేస్తూ, నడక నేర్చుకుంటున్న పిల్లలకి కన్వర్టబుల్, సీటెడ్ బేబీ వాకర్లు మంచి ఎంపిక. అలసటతో బుజ్జాయిలు పడిపోకుండా వాళ్లకు నచ్చినప్పుడు నడుస్తూ ఇబ్బందిగా ఉన్నప్పుడు కూర్చొనే అవకాశం ఈ రెండింటిలో ఉంటుంది. ఆటవస్తువులుగానూ ఇవి ఉపయోగపడతాయి. వాకర్లమీదే ఆకర్షించే బొమ్మలూ, పాటలూ వచ్చే డిజైన్లు ఉన్నాయి. ఏడాదిన్నర, రెండేళ్ల పిల్లలయితే పుష్‌బేబీ వాకర్‌ను ఇవ్వవచ్చు. కాళ్ల కండరాల బలం, అడుగుల్లో, అవయవాల్లో సమన్వయం పెంచడంలో ఇవి సహాయ పడతాయి. మోటార్‌స్కిల్స్‌నూ మెరుగు పరుస్తాయి. కానీ వాకర్‌ను ఉపయోగించే పిల్లలు, ఉపయోగించని వాళ్లకు ఆలస్యంగా నడుస్తున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. □

# దక్షిణ మధ్య రైల్వే నుంచి డెహ్రాడూన్ బిలాస్‌పూర్‌లకు వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 18,ప్రభాతవార్త** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ డెహ్రాడూన్,బిలాస్‌పూర్‌లకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి డెహ్రాడూన్ వెళ్లే నెంబర్ 07077ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 22నుంచి మే 27వరకు ప్రతి మంగళవారం చర్లపల్లి నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో డెహ్రాడూన్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07078ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24నుంచి మే 29వరకు ప్రతి గురువారం డెహ్రాడూన్ నుంచి బయలుదేరుతుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు కాజీపేట,రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్,బల్హార్షా, నాగ్‌పూర్,ఇటార్సీ, హబీబ్‌గంజ్, బినా,ఝాన్సీ,ఆగ్రా కంటోన్మెంట్, మధుర,హజరత్ నిజామొద్దీన్,మీరట్,రూర్‌కీ, హరిద్వార్ స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే బిలాస్‌పూర్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 08263ఎక్స్‌ప్రెస్ మే 12నుంచి జూన్ 2వరకు ప్రతి సోమవారం బిలాస్‌పూర్ నుంచి బయలుదేరుతుంది.
తిరుగు ప్రయాణంలో కాచిగూడ నుంచి బిలాస్‌పూర్ వెళ్లే నెంబర్ 08264ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ మే 13నుంచి జూన్ 3వరకు ప్రతి మంగళవారం కాచిగూడ నుంచి బిలాస్‌పూర్‌కు బయలుదేరుతుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో భాటపారా,రాయిపూర్,దుర్గ్, రాజ్ నందగావ్, డోంగర్ ఘర్, గొండియా, వాడ్సా, బల్హార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్, మంచిర్యాల, రామగుండం, కాజీపేట, చర్లపల్లి,మల్కాజిగిరి స్టేషన్లలో నిలుస్తాయి.

# ప్రధాని పర్యటనకు ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు

**విజయవాడ,ఏప్రిల్18,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని పనుల శంకుస్థాపన కోసం మే 2వ తేదీన ప్రధాని పర్యటన కోసం మంత్రులతో కూడిన ఆర్గనైజింగ్ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పురపాలక శాఖ మంత్రి నారాయణ, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, మంత్రి కొల్లు రవీంద్రలతో కూడిన ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటైంది. ప్రధాని పర్యటన కోసం నోడల్ అధికారిగా జి.వీరపాండియన్ ను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రధాని పర్యటన ఏర్పాట్లతో పాటు నిర్మాణ పనుల శంకుస్థాపన, పెట్టుబడుల ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఆర్గనైజింగ్ కమిటీ పర్యవేక్షించనుంది. అమరావతి పనుల పునః ప్రారంభానికి మే రెండో తేదీన ప్రధాని మోదీ రానున్న దృష్ట్యా భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. మోదీ సభకు సుమారు 5 లక్షల మంది పాల్గొనేలా, ప్రధాన వేదిక వద్ద 50 వేల మంది కూర్చునేలా, లక్ష మంది రోడ్ల వెంబడి నిలబడి ప్రధానికి స్వాగతం పలికేలా ప్లానే చేస్తున్నారు. మే 2న సాయంత్రం 4 గంటలకు అమరాతి పనులను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. సచివాలయం వెనక ఏర్పాటు చేస్తున్న బహిరంగసభ వేదిక వద్ద నుంచే పనులను ప్రారంభించనున్నారు. మోదీ పర్యటన దృష్ట్యా వీఐపీలతో పాటు ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేందుకు 9 రహదార్లను గుర్తించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ఏలూరు, ప్రకాశం సమీప జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 250 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాన వేదిక తూర్పు అభిముఖంగా ఉండనుంది. వర్షం పడినా కూడా ఇబ్బంది లేకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు వేస్తున్నారు. వీఐపీ పార్కింగ్‌కు 10 ఎకరాలు, వేదికల కోసం 28 ఎకరాలను అధికారులు కేటాయించారు. పీఎం మోదీతో పాటు ప్రముఖుల కోసం 4 హెలీప్యాడ్లు అవసరం కాగా, సచివాలయం ఎదుట ఇప్పటికే మూడు హెలీప్యాడ్లు ఉన్నాయి. వీటికి అదనంగా మరొకటి రెడీ చేస్తున్నారు. హెలీప్యాడ్ నుంచి వేదిక వరకు ఇరు వైపులా రైతులు, మహిళలు నిలబడి పీఎం మోదీకి పూలు చల్లుతూ స్వాగతం పలకనున్నారు.

ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వరుస సమీక్షలు నిర్వహిస్తూ వస్తున్నారు.అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ఖరారయిన ప్రధాని మోదీ పర్యటన షెడ్యూల్ అనుసరించి మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రధాని ప్రారంభించనున్నారు. సచివాలయం వెనక బహిరంగసభ వేదికను ప్రభుత్వం ఎంపిక చేసింది. అక్కణ్నుంచే పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రధాని నిర్వహించనున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్ల ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. వీఐపీలతో పాటు ప్రజలు సభా ప్రాంగణానికి చేరుకునేందుకు 9 రహదార్లను గుర్తించామని, ఆయా రహదార్లలో ఎక్కడా ట్రాఫిక్ సమస్య కలగకుండా తగిన తగిన చర్యలు తీసుకుంటామని సీఎస్ విజయానంద్ అన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ఏలూరు, ప్రకాశం సమీప జిల్లాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు.

వేసవి దృష్ట్యా ప్రధాని పర్యటనకు వచ్చే ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులెవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉందని సీఎస్ స్పష్టం చేశారు. అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పీఎం మోదీ రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో అట్టహాసంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సచివాలయం వెనుక 250 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాన వేదికను తూర్పు అభిముఖంగా ఉండేలా రెడీ చేస్తున్నారు. వర్షం పడినా కూడా ఇబ్బంది లేకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయనున్నారు. ఈ నెల 28వ తేదీ నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. వీఐపీ పార్కింగ్‌కు 10 ఎకరాలు, వేదికల కోసం 28 ఎకరాలు కేటాయించారు.

# నేడు థీమ్ ఇ చెక్ అంశంగా స్వచ్ఛ దివస్ - మంత్రి నారాయణ

**విజయవాడ,ఏప్రిల్ 18,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛాంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని ఈ నె 19 మూడవ శనివారం విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు...ప్రతి నెలా మూడో శనివారం జరిగే స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై మంత్రి నారాయణ మున్సిపల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఈనెల థీమ్ ఇ చెక్‌గా నిర్వహించాలన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్ కు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్,స్వచ్ఛాంధ్ర ఎండీ అనిల్ కుమార్ రెడ్డి,ఛైర్మన్ పట్టాభిరామ్ తో పాటు అన్ని మున్సిపాల్టీల కమిషనర్లు హాజరయ్యారు..కార్యక్రమం నిర్వహణ,చేయాల్సిన ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ దిశానిర్దేశం చేసారు. ఈ ఏడాది జనవరి నుంచి ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం జరుగుతుంది..ఒక్కో నెల ఒక్కో థీమ్ తో పన్నెండు నెలల పాటు క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా రాష్ట్రఆన్ని వందశాతం స్వచ్ఛతగా మార్చాలనేది సీఎం లక్ష్యం అని మంత్రి నారాయణ చెప్పారు...ఇప్పటికే మూడు నెలలు పూర్తికాగా ఈనెల అంటే 19 వ తేదీ శనివారం ఇచెక్ అనే థీమ్ తో కార్యక్రమం నిర్వహించాలని మంత్రి సూచించారువరుసగా మూడు నెలల పాటు సీఎం చంద్రబాబు ఏదో ఒక జిల్లాలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో కేవలం మున్సిపల్ కమిషనర్లు మాత్రమే కాకుండా అన్ని శాఖల అధికారులను,ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు..స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి కార్యక్రమం విజయవంతం అయ్యేలా తీసుకోవల్సిన చర్యలపై మంత్రి నా రాయణ అధికారులకు పలు సూచనలు చేసారు. ఇ చెక్ అంటే అన్ని మున్సిపాల్టీలు,గ్రామీణ ప్రాంతాల్లోని ఇళ్లు,దుకాణాల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పూర్తిగా సేకరించి రీయూజ్ చేయడం.దీనికోసం మున్సిపాల్టీల్లో ప్రత్యేకంగా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారు..ఇప్పటికే మున్సిపాల్టీల్లో ఉన్న ఆర్ ఆర్ ఆర్ సెంటర్లను ఇవేస్ట్ కలెక్షన్ సెంటర్లుగా మార్చనున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు....ఈ సెంటర్లలో ఇవేస్ట్ ను సేకరించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు బాధ్యతలు అప్పగిస్తామన్నారు...ఇళ్లు,దుకాణాల్లో ఉన్న పాడైపోయిన మొబైల్ ఫోన్లు,టీవీలు,ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఇవేస్ట్ కలెక్షన్ సెంటర్లలో ఇవ్వడం ద్వారా వారికి తగినంత నగదు కూడా చెల్లిస్తారు..ఇదే సమయంలో మహిళలకు కూడా ఉపాధి కలగనుంది...రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాల్టీల్లో మొత్తం 222 ఇవేస్ట్ కలెక్షన్ సెంటర్లు అందుబాటులోకి రానున్నట్లు మంత్రి చెప్పారు...స్థానికంగా ఉండే మహిళా సంఘాల్లోని సభ్యులు కూడా ఇవేస్ట్

# పర్యావరణ పరిరక్షణ దిశగా పరిశోధనలు సాగాలి

## - ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

**అత్తాపూర్ ఏప్రిల్ 18,ప్రభాతవార్త :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన, విస్తరణ సలహా మండలి 48వ సమావేశం శుక్రవారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియం సెమినార్ హాల్ లో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. దీనిలో విశ్వవిద్యాలయ బోధన సిబ్బంది, శాస్త్రవేత్తలు, రైతులు, ఉద్యాన, పశుసంవర్ధక విశ్వవిద్యాలయ ప్రతినిధులు పాల్గొన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సంస్థలు, వ్యవస్థలూ మారాలని జానయ్య అన్నారు. అధునాతన సవాళ్లని ఎదుర్కొనేందుకు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఎప్పటికప్పుడు పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపడుతుందని అదేవిధంగా తాను ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విశ్వవిద్యాలయంలో మార్పులకి శ్రీకారం చుట్టానన్నారు. వీటిని దశలవారీగా చేపడుతూ వస్తున్నామన్నారు. ఒకప్పుడు ఆహార భద్రత కోసం అధిక దిగుబడి విధానాలు అవలంబించామన్నారు. అందుకోసం నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించి ఎరువుల ఫ్యాక్టరీలు



వివిధ అంశాలపై రూపొందించిన సీడీ లని విడుదల చేస్తున్న ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య తదితరులు

విరివిగా స్థాపించామని వివరించారు. అందువల్ల నేడు అన్ని ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. 1947-50 ల మధ్యకాలంలో దేశం సాధించిన దిగుబడులు నేడు తెలంగాణ ఒకటే సాధిస్తుందన్నారు. మారిన వాతావరణ పరిస్థితులు, ఉత్పత్తి పెరుగుదల కారణంగా నేడు కొత్త సవాళ్లు ఎదురవుతున్నాయని జానయ్య అన్నారు. సహజ వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్లు, రోబోటిక్ టెక్నాలజీ వినియోగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆ దిశగా పరిశోధనలు సాగాలని జానయ్య సూచించారు. అదేవిధంగా ప్రకృతి పరిరక్షణకు అనువైన విధానాల్ని తీసుకురావాలన్నారు. దేశవాళీ వంగడాల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఇద్దరు, ముగ్గురు రైతులకి విశ్వవిద్యాలయం తరఫున నాణ్యమైన విత్తనాలు అందించనున్నామన్నారు. 2047 నాటికి మానవ రహిత వ్యవసాయం రానున్నదన్నారు. రాష్ట్రంలోని అధిక ఆహార ఉత్పత్తులని ఎగుమతి చేయడానికి ఉన్న అవకాశాల్ని అందిపుచ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యల్ని తీసుకుంటుందని.. ఈ అంశంలో విశ్వవిద్యాలయం నాలెడ్జ్ భాగస్వామిగా ఉండనుందన్నారు. రాష్ట్రం నుండి ప్రతి ఏటా సుమారు 20వేల కోట్ల రూపాయల విలువ గల బియ్యాన్ని ఎగుమతి చేసే అవకాశం ఉందని.. కానీ అందుకు అవసరమైన వనరులు లేవన్నారు. ఆహార ఉత్పత్తులకి విలువ జోడింపుకు అవసరమైన పరిశోధనలపై దృష్టి పెట్టాలని జానయ్య సూచించారు. పరిశోధన, విస్తరణలకు సంబంధించి 2022-23, 2023-24 నివేదికలని పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, విస్తరణ సంచాలకులు డాక్టర్ యాకాద్రి సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఉపకులపతి జానయ్య ఇతర అధికారులతో కలిసి విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్ విభాగం వివిధ అంశాలపై రూపొందించిన సీడీ లని విడుదల చేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సీహెచ్ విద్యాసాగర్ వందన సమర్పణ చేశారు.

# ఉపరాష్ట్రపతి వ్యాఖ్యలను సుప్రీంకోర్టు దాడిగానే భావిస్తున్నాం! : సిపిఐ రామకృష్ణ

**విజయవాడ ఏప్రిల్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** న్యాయవ్యవస్థపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ సంచలన వ్యాఖ్యలు చేశారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కె.రామకృష్ణ వ్యాఖ్యానించారు. జడ్జీలకు బాధ్యత లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన సుప్రీంకోర్టు తాజా తీర్పు రాష్ట్రపతిని ఆదేశిస్తోంది. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు అని కామెంట్ చేశారు. అయితే ఉప రాష్ట్రపతి వ్యాఖ్యలను సుప్రీంకోర్టుపై దాడిగానే భావిస్తున్నామని రామకృష్ణ అన్నారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన భారతదేశంలో అధికారంలో ఉన్న పెద్దలు న్యాయవ్యవస్థపై దాడి చేస్తున్నారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు సుప్రీంకోర్టుపై దాడిగానే భావిస్తున్నాం.

# సూపర్ ఓవర్ కిక్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ మ్యాచ్‌లు ఎంత మజా ఇస్తాయో అంతకంటే ఎక్కువ కిక్ ఇచ్చేది సూపర్ ఓవర్. ప్రస్తుత ఐపిఎల్‌లో తాజాగా జరిగిన మ్యాచ్‌లోనూ ఆ ముచ్చట తీరింది. అయితే ఇప్పటి వరకు ఐపిఎల్‌లో ఎన్నిసార్లు సూపర్ ఓవర్లు జరిగాయనేది ఆసక్తికరంగా ఉంది. ఐపిఎల్ 2025లో తొలిసారిగా ఈ నెల 16 రాత్రి సూపర్ ఓవర్ జరిగింది. ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ టై అవ్వడంతో సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. ఇలా ఇప్పటి వరకు ఐపిఎల్ చరిత్రలో 14 సూపర్ ఓవర్ మ్యాచ్‌లు జరిగాయి. ప్రస్తుతం ఐపిఎల్ 18వ సీజన్ జరుగుతుండగా, ఇప్పటి వరకు 14 మ్యాచ్‌లలో సూపర్ ఓవర్‌లో ఫలితం తేలింది. ఐపిఎల్‌లో మొదటి సూపర్ ఓవర్ మ్యాచ్ 23 ఏప్రిల్ 2009లో జరిగింది. రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ తొలిసారిగా సూపర్ ఓవర్ ఆడాయి. ఇరు జట్లు 20 ఓవర్లలో 150 పరుగులు చేయడంతో సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. ఇందులో మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా 6 బంతుల్లో 16 పరుగుల లక్ష్యానుంచగా, రాజస్థాన్ 4 బంతుల్లోనే ఛేదించింది. అలాగే 12 మార్చి 2010లో కింగ్స్ పంజాబ్ 11, చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 136 పరుగులు చేశాయి. దీంతో సూపర్ ఓవర్‌లో పంజాబ్ 18 పరుగులు చేసి విజయం సాధించింది. 16 ఏప్రిల్ 2013లో బెంగళూరు, ఢిల్లీ డేర్‌డెవిల్స్ మధ్య మ్యాచ్‌లో ఇరు జట్లు 152 స్కోర్ చేయడంతో జరిగిన సూపర్ ఓవర్‌లో ఢిల్లీ ఇచ్చిన 12 పరుగులను 2 బంతుల్లోనే బెంగళూరు పూర్తిచేసింది. 19ఏప్రిల్ 2013న సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై రాయల్ ఛాలెంజర్స్ రెండు జట్లు 130 పరుగులు చేయడంతో జరిగిన సూపర్ ఓవర్‌లో బెంగళూరు టార్గెట్‌ను హైదరాబాద్ ఈజీగా ఛేదించింది. 2014లో కోల్‌కతాతో జరిగిన సూపర్ ఓవర్‌లో రాజస్థాన్ 11 పరుగులు చేసి గెలిచింది. 2015లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన సూపర్‌ఓవర్‌లో పంజాబ్ సూపర్ ఓవర్‌లో 12 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. 2017లో గుజరాత్ లయన్స్‌తో సూపర్ ఓవర్ ఫైట్‌లో ముంబై 11 రన్స్‌తో గెలిచింది. 2019లో సన్‌రైజర్స్‌తో సూపర్ ఓవర్ ముంబై ఇండియన్ 9 పరుగులు చేసి విజయానికి చేరుకుంది. 2019లో కోల్‌కతాతో జరిగగిన సూపర్ ఓవర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 10 రన్స్‌తో గెలిచింది. 2020లో కింగ్స్ పంజాబ్‌లో జరిగిన సూపర్ ఓవర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 2 పరుగులు ఛేదించి విజయం పొందింది. 2020లో ముంబైతో జరిగిన సూపర్ ఓవర్‌లో ఆర్సీబీ, 2020లో సన్‌సైజర్స్‌తో సూపర్ ఓవర్ మ్యాచ్ కోల్‌కతా నైట్‌రైడర్స్ 2 రన్స్ లక్ష్యాన్ని ఛేదించగా, 2020లో అదే రోజు రాత్రి జరిగిన మరో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లింది. ఇందులో ట్విస్ట్ ఏంటంటే ఆ జట్లు 2 సార్లు సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. పంజాబ్ కింగ్స్, ముంబై మధ్య జరిగిన మొదటి సూపర్ ఓవర్ టై అయింది. రెండు జట్లు కూడా ఐదేసి పరుగులు చేయడంతో రెండో సూపర్ ఓవర్ ఆడించగా, దీంటో పంజాబ్ 11 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. 2021లో సన్‌రైజర్స్‌తో సూపర్ ఓవర్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ 3 రన్స్‌తో గెలిచింది.

## 14 మ్యాచ్‌ల్లో సూపర్ ఓవర్‌లో ఫలితం

## మస్తు మజాగా ఐపిఎల్



## జావెలిన్ త్రోలో భారత్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** జావెలిన్ త్రోలో భారత్‌కు స్వర్ణ పతకం దక్కింది. భారత్ స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా 2025 సీజన్‌ను స్వర్ణ పతకంతో శుభారంభం చేశాడు. దక్షిణాఫ్రికాలో జరిన పాచెఫ్‌స్టూమ్ ఇన్విటేషనల్ ట్రాక్ ఈవెంట్‌లో 27 ఏళ్ల నీరజ్ చోప్రా విజేతగా నిలిచాడు. ఆరుగురు పోటీపడ్డ ఈ ఈవెంట్‌లో నీరజ్ జావెలిన్‌ను 84.52 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికాకు చెందిన డూస్మిట్ 82.44 మీటర్లు విసిరి రజతాన్ని సంపాదించగా, దక్షిణాఫ్రికాకే చెందిన మరో జావెలిన్ త్రోయర్ రాబర్ట్ సన్ కాంస్యం సాధించాడు. ఇక నీరజ్ పాల్గొన్న ఈ మీట్‌కు వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ ఛాలెంజర్ ఈవెంట్‌గా గుర్తింపు ఉంది. దిగ్గజం జాన్ ఎలెజ్నిను కొత్త కోచ్‌గా నియమించుకున్నాక నీరజ్ చోప్రా పోటీపడ్డ తొలి టోర్నీలో టాప్ ర్యాంక్‌లో నిలవడం విశేషం. నీరజ్ తదుపరి మే నెల 16వ తేదీన జరిగే దోహా డైమండ్ లీగ్ మీట్‌లో, ఆ తర్వాత మే 24న పంచ్‌కులాలో జరిగే క్లాసిక్ జావెలిన్ త్రో టోర్నీలో నీరజ్ చోప్రా పోటీ పడతాడు.

## మహిళల వరల్డ్ కప్‌కు పాకిస్థాన్ క్వాలిఫై

### థాయ్‌లాండ్‌పై 87 పరుగుల తేడాతో గెలుపు



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా ఈ ఏడాది సెప్టెంబర్-అక్టోబరులలో జరగనున్న మహిళల వన్డే వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌కు పాకిస్థాన్ జట్టు అర్హత సాధించింది. వరల్డ్ కప్ క్వాలిఫయింగ్ టోర్నమెంట్‌లో టాప్-1లో నిలిచిన జట్టుకు ప్రపంచ కప్ బెర్త్‌లు లభిస్తాయి. ఈ నేపథ్యంలో క్వాలిఫయింగ్ టోర్నీలో భాగంగా లాహోర్‌లో థాయ్‌లాండ్‌తో జరిగిన నాల్గవ లీగ్ మ్యాచ్‌లో పాకిస్థాన్ 87 పరుగుల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 205 పరుగులు చేసింది. సిద్రా అమిన్ 80 పరుగులు, 9 ఫోర్లు, కెవెటన్ సనా ఫాతిమా 62 పరుగులు, 6 ఫోర్లు, ఒక సిక్స్‌తో నాటౌట్‌గా అర్థ సెంచరీలతో రాణించారు. అనంతరం లక్ష్య ఛేదనలో బ్యాటింగ్‌కు దిగిన థాయ్‌లాండ్ 34.4 ఓవర్లలో 118 పరుగులకు ఆలౌట్ అయింది. పాక్ బౌలర్లలో సనా ఫాతిమా, నష్రా సంధూ, రమీన్ షమీమ్ 3 వికెట్లు చొప్పున పడగొట్టారు. దీంతో ఎనిమిది పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్న పాకిస్థాన్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ప్రపంచ కప్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఈ నెల 19వ తేదీన జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో పాకిస్థాన్ తలపడనుంది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓడిపోయినా ఆ జట్టుకు వచ్చిన ధోకా ఏమీ లేదు. కాగా బాంగ్లాదేశ్ 8 పాయింట్లతో ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా వరల్డ్ కప్ టోర్నీకి అర్హత సాధించింది. బంగ్లాదేశ్ ఓడిపోయి, వెస్టిండీస్, స్కాట్లాండ్ జట్టు తమ చివరి లీగ్ మ్యాచ్‌ల్లో గెలిస్తే ఈ మూడు జట్లు 6 పాయింట్లతో సమ ఉజ్జీలుగా నిలుస్తాయి. ఈ నేపథ్యంలో మెరుగైన రన్ రేట్ ఉన్న జట్లు ప్రపంచ కప్ టోర్నీకి అర్హత సాధిస్తుంది. ఇలా రన్ రేట్ పరంగా బంగ్లాదేశ్‌కే మరో బెర్త్ దక్కే అవకాశం ఉంది.

## వరల్డ్ బిలియర్డ్స్ ఛాంపియన్‌గా సౌరవ్



**న్యూఢిల్లీ:** ఐబిఎస్‌ఎఫ్ ప్రపంచ బిలియర్డ్స్ టోర్నమెంట్‌లో భారత స్టార్ క్యూయిస్టు సౌరవ్ కొఠారీ చాంపియన్‌గా నిలిచాడు. ఐర్లాండ్ వేదికగా జరిగిన ఫైనల్లో సౌరవ్ 725-480 పాయింట్ల తేడాతో ఏస్ క్యూయిస్టు పంకజ్ అద్వానీపై అద్భుత విజయం సాధించాడు. ఇటీవలి చాంపియన్‌షిప్ చరిత్రను పరిశీలిస్తే ఏకంగా 325 పాయింట్లతో సౌరవ్ అద్భుతమైన బ్రేక్ సాధించాడు. ప్రత్యర్థికి ఎక్కడా అవకాశమివ్వని సౌరవ్ 119, 112 స్కోర్లతో గేమ్‌పై పట్టు నిలబెట్టుకున్నాడు. ఈ క్రమంలో తన కెరీర్‌లో తొలిసారి ఐబిఎస్‌ఎఫ్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. అంతకు ముందు ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్‌షిప్ డిఫెండింగ్ ఛాంపియన్ పంకజ్ సెమీ ఫైనల్లో 1070-300తో సహచరుడు ధ్రువ్ సిత్వాలాను చిత్తు చేశాడు. ఆరంభంలో రెండు బ్రేక్‌లు సాధించి 400 పాయింట్లతో ఆధిక్యంలో నిలిచిన పంకజ్ ఆ తర్వాత అదే జోరు కొనసాగించి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. 2016 నుండి పంకజ్ ఈ టోర్నీలో ఓడిపోలేదు. సరిగ్గా 35 ఏండ్ల క్రితం సౌరవ్ తండ్రి, దిగ్గజ క్యూయిస్టు మనోజ్ కొఠారీ ప్రపంచ బిలియర్డ్స్ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు.

## మహిళల గ్రాండ్ ప్రిలో.... భారత్ స్టార్లు

# దివ్య, హంపి విజయం





**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య మహిళల గ్రాండ్‌ప్రి సిరీస్ ఐదో అంచె చెస్ టోర్నమెంట్‌లో నాల్గవ రోజు ప్రపంచ జూనియర్ ఛాంపియన్, భారత్ స్టార్ గ్రాండ్ మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్, మరో గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి మెరిశారు. దివ్య ఖాతాలో మూడో గెలుపు చేరగా, హంపి వరుసగా రెండో విజయం నమోదు చేసింది. భారత్‌కే చెందిన మరో ఇద్దరు గ్రాండ్ మాస్టర్లు ద్రోణవల్లి హారిక, వైశాలి రమేష్‌బాబుల మధ్య జరిగిన మరో ముఖాముఖి పోరు డ్రా గా ముగిసింది. జార్జియాకు చెందిన మెలియా సలోమ్‌తో జరిగిన గేమ్‌లో నల్లపావులతో ఆడిన మహారాష్ట్ర అమ్మాయి దివ్య 77 ఎత్తుల్లో విజయాన్ని అందుకుంది. రష్యాకు చెందిన పోలీనా షువలోవాతో జరిగిన గేమ్‌లో నల్లపావులతో ఆడిన హంపి 33 ఎత్తుల్లో గెలిచింది. ఇక వైశాలి, హారిక మధ్య జరిగిన గేమ్ 34 ఎత్తుల్లో డ్రా అయింది. మంగోలియాకు చెందిన బత్ఖుయాగ్ మున్‌గున్‌తుల్‌తో జరిగిన గేమ్‌లో బల్గేరియాకు చెందిన సుర్గుల్‌సలీమోవా 55 ఎత్తుల్లో, చైనాకు చెందిన జు జినెర్ 39 ఎత్తుల్లో పోలాండ్‌కు చెందిన అలీనా కష్లిన్‌స్కాయాపై గెలుపొందారు. కాగా 10 మంది క్రీడాకారిణుల మధ్య తొమ్మిది రౌండ్ల పాటు ఈ టోర్నీ జరుగనుంది.

# 192% పెరిగిన పసిడి దిగుమతులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** ఓవైపు బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నా దీనిపై మోజు మాత్రం తగ్గడం లేదు. ఆ స్థాయిలో దేశంలో బంగారం దిగుమతులు పెరుగుతున్నాయి. తాజాగా మార్చి నెలకు సంబంధించిన గణాంకాలను వాణిజ్య మంత్రిత్వశాఖ విడుదల చేసింది. అంతకుముందు నెలతో పోలిస్తే దిగుమతుల విలువ 191.13 శాతం పెరిగి 4.47 బిలియన్ డాలర్లకు చేరినట్లు తెలిపింది. అంటే మన కరెన్సీలో దాదాపు రూ.38 వేల కోట్లు అన్నమాట. దిగుమతులు భారీగా పెరగడంతో అదే స్థాయిలో ద్రవ్యలోటు పెరుగుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి మార్చి మధ్య సుమారు 58 బిలియన్ డాలర్ల బంగారం దిగుమతి అయ్యింది. అంతకుముందు ఏడాది ఈ మొత్తం 45.54 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే 27.27 శాతం మేర ఈ పెరుగుదల నమోదైంది. ఈ స్థాయిలో దిగుమతులు పెరుగుదల బంగారంపై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకాన్ని సూచిస్తోంది. ముఖ్యంగా అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, బ్యాంకుల నుంచి డిమాండ్, ధరల పెరుగుదల కారణంగా దిగుమతుల విలువ పెరుగుతోంది. ప్రస్తుతం 10 గ్రాముల మేలిమి పసిడి ధర దేశ రాజధాని ఢిల్లీలో రూ.98 వేలు పైనే పలుకుతోంది. ఇటీవల పెరుగుదలకు అమెరికా అధ్యక్షుడు అనుసరిస్తున్న వాణిజ్య విధానాలే కారణమని అనలిస్టులు పేర్కొంటున్నారు. ఇక వెండి దిగుమతులు మాత్రం 85 శాతం మేర తగ్గి 119.3 మిలియన్ డాలర్లుగా నమోదైనట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. పూర్తి ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 11.24 శాతం మేర తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి. భారత్ దిగుమతి చేసు కుంటున్న బంగారంలో 40 శాతం వాటాతో స్విట్జర్లాండ్ అగ్రస్థానంలో ఉంది. యూఏఈ 16 శాతం, దక్షిణాఫ్రికా 10 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. దేశంలోకి దిగుమతయ్యే మొత్తం దిగుమతుల్లో దీని వాటా 8 శాతం అని వాణిజ్య మంత్రిత్వశాఖ తెలిపింది. టన్నుల్లో చూసుకుంటే 202324 ఆర్థిక సంవత్సరంలో భారత్ 795.32 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకోగా 2024 25 ఆర్థిక సంవత్సరంలో 757.15 టన్నులకు తగ్గింది. ఫిబ్రవరి నెలలో 62 శాతం మేర తగ్గగా.. అంతకుముందు జనవరిలో 40.8 శాతం, 2024 డిసెంబర్‌లో 55.39 శాతం మేర దిగుమతులు పెరగడం గమనార్హం. ప్రస్తుతం చైనా తర్వాత రెండో అతిపెద్ద దిగుమతిదారుగా భారత్ ఉంది. ముఖ్యంగా జువెలరీ ఇండస్ట్రీ నుంచి డిమాండ్



## ఇన్ఫీ నారాయణ మూర్తి మనవడికి రూ.3.3కోట్ల డివిడెండ్

**ముంబై, ఏప్రిల్ 18:** దేశీయ రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ తాజా త్రైమాసిక ఫలితాల సందర్భంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తుది డివిడెండ్‌ను ప్రకటించింది. ఒక్కో షేరుకు రూ.22 చెల్లించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. దీంతో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి మనవడు ఏకాగ్రహ్ రోహన్ మూర్తి ఇన్ఫీ నుంచి రూ.3.3 కోట్లు అందుకోనున్నారు. ఐటీ సంస్థ ఇన్ఫోసిస్‌లో ఉన్న షేర్ల ద్వారా ఈ ఆదాయం సమకూర నుంది. నారాయణమూర్తి కుమారుడు రోహన్ మూర్తి, అపర్ణ కృష్ణన్ దంపతుల సంతానం ఏకాగ్రహ్ రోహన్ మూర్తి. కంపెనీలో తన వాటా షేర్లలో ఏకంగా 15 లక్షల షేర్లను మనవడి పేరు మీద రిజిస్టర్ చేశారు. ఈ షేర్లను రోహన్ నాలుగు నెలల వయసు ఉన్నప్పుడే బహుమతిగా ఇచ్చారు. బహుమతి ఇచ్చే సమయంలో ఈ షేర్ల విలువ రూ.240 కోట్లకు పైగా ఉంది. ఇక తాజాగా ఇన్ఫోసిస్ నాలుగో త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి తుది డివిడెండ్ కింద ఒక్కో షేరుకు రూ.22 చెల్లించేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఏకాగ్రహ్ 15 లక్షల షేర్లు కలిగి ఉండటంతో డివిడెండ్ రూపంలో రూ.3.3 కోట్లు అందుకోనున్నారు. దీంతో ఇప్పటివరకు ఏకాగ్రహ్ అందుకున్న మొత్తం డివిడెండ్ ఆదాయం రూ.10.65 కోట్లకు చేరుకుంటుంది. ఫలితంగా అతిపిన్న వయస్కులైన మిలియనీర్లలో నారాయణమూర్తి మనువడు ఒకడిగా నిలిచాడు. ఇక కుమార్తె అక్షత మూర్తి ఇన్ఫోసిస్‌లో 1.04శాతం వాటా కలిగి ఉన్నారు. ఇన్ఫోసిస్ డివిడెండ్ ప్రకటన ద్వారా రూ.87.51 కోట్ల భారీ ఆదాయం పొందనున్నారు. ఇక నారాయణ మూర్తి రూ.33.3 కోట్లు, ఆయన భార్య సుధామూర్తి రూ.76 కోట్లు అందు కున్నారు. ఇన్ఫోసిస్ మరో 240 మంది ట్రైనీలపై వేటు వేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు వారికి మెయిల్స్‌ను పంపినట్లు కథనాలు వస్తున్నాయి. కంపెనీ నిర్వహించిన అంత గ్రత పరీక్షల్లో విఫలమవడంతో వారిని తొలగించినట్లు సమాచారం. ఇదే కారణంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో 300 మందికి పైగా ట్రైనీలకు లేఆఫ్‌లు ప్రకటించిన విషయం తెలిసిందే.




## శాటిలైట్ టోల్ విధానంపై కేంద్రం క్లారిటీ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** శాటిలైట్ ఆధారిత టోల్ విధానం అమలుపై కేంద్రం క్లారిటీ ఇచ్చింది. మే 1 నుంచి దేశవ్యాప్తంగా అమలు చేయడంపై ఇంకా ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదని స్పష్టం చేసింది. ప్రస్తుత ఫాస్టాగ్ ఆధారిత టోల్‌విధానం స్థానే శాటిలైట్ టోల్ విధానాన్ని మే 1 నుంచే అమలు చేయబోతున్నారంటూ కొన్ని వార్తలు వచ్చాయి. దీనిపై కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రకటన ప్రకారం, ఫీజు వసూలుకు టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆపే అవసరం లేకుండా ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ విధానాన్ని తొలుత ఎంపిక చేసిన టోల్‌ప్లాజాల వద్ద అమరుస్తారు. ఇందులో ఎఎన్‌పిఆర్‌తో పాటు ఫాస్టాగ్ కలగలిపి సేవలందిస్తారు. అంటే ఎఎన్‌పిఆర్ కెమెరాలు వాహనం నంబర్ ప్లేట్లను గుర్తిస్తే, వాహనాలు ఆగకుండానే ఫాస్టాగ్ రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ద్వారా టోల్ వసూలు చేస్తారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఇ-నోటీసులు జారీ చేస్తారు. ఫాస్టాగ్ రద్దు, పెనాల్టీలు విధిస్తారు. ఎప్పటి నుంచి అమలుచేయాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఆ శాఖ తెలిపింది.



# వాణిజ్యం

## ఉద్యోగుల తొలగింపు అవాస్తవం: టిసిఎస్

**వాషింగ్టన్, ఏప్రిల్ 18:** ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)పై పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. అమెరికా ఉద్యోగులపై ఐటీ దిగ్గజం వివక్ష చూపిస్తోందని దక్షిణాసియా యేతర మాజీ ఉద్యోగులు విమర్శిస్తున్నారు. దీనిపై అమెరికాలో సమాన ఉపాధి అవకాశాల కమిషన్ (ఇఇఒసి) దర్యాప్తు చేపట్టింది. ఈ విషయాన్ని కథనంలో పేర్కొంది. ప్రధానంగా 40 ఏళ్ల పైబడిన దక్షిణాసియా యేతర మాజీ ఉద్యోగులు టీసీఎస్ తీరుపై పక్షపాత లే ఆఫ్‌లు అమలు చేస్తోందని ఆరోపణలు చేశారు. హెచ్1 బీ వీసా కలిగిన భారతీయ ఉద్యోగులపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు విమర్శించారు. ఈ ఆరోపణల్ని టీసీఎస్ ఖండించింది. ఈ మాటల్లో వాస్తవం లేదని కేవలం తప్పుదారి పట్టించడానికి చేస్తున్న ప్రయత్నమని స్పష్టం చేసింది. తాము అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపింది. ఇదే తరహా ఆరోపణలు గతంలో బ్రిటన్‌లోని ఓ ఉపాధి ట్రిబ్యునల్‌లోనూ వెలుగులోకి వచ్చాయి. అక్కడ ముగ్గురు టీసీఎస్ ఉద్యోగులు వయసు, జాతీయత ఆధారంగా వివక్షకు గురైనట్లు ఆరోపించారని ది గార్డియన్ నివేదించింది. ఇదిలా ఉండగా, ఇప్పటికే ఫలితాలను ప్రకటించిన టీసీఎస్, అమెరికా కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం గత ఏడాదితో పోలిస్తే 5.3 శాతం పెరిగి రూ.64,479 కోట్లకు చేరిందని పేర్కొంది. నాలుగో త్రైమాసికంలో ఉద్యోగుల తొలగింపు రేటు 13 శాతం నుంచి 13.3 శాతం పెరిగిందని తెలిపింది. అమెరికా టారిఫ్‌ల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన అనిశ్చితి మధ్య 6.07 లక్షల మంది ఉద్యోగులకు వేతన పెంపును వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.




## ఫెడ్ చైర్మన్‌ను తొలగిస్తాం: ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్, ఏప్రిల్ 18:** అమెరికా ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ తొలగింపు త్వరగా జరగకూడదని భావిస్తున్నట్లు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరోక్షంగా హెచ్చరించారు. పావెల్ పనితీరుపట్ల ట్రంప్ మండిపడ్డరు. ఇతర సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్లను తగ్గిస్తున్నా తాను అనుకున్న విధంగా అమెరికా వేగంగా వాటిని తగ్గించడం లేదని అభిప్రాయ పడ్డారు. తీవ్ర అనిశ్చితి పరిస్థితుల నేపథ్యంలో అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగమనంలోకి అడుగుపెట్టొచ్చని ఫెడరల్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ ఇటీవల ఓ సమావేశంలో తెలిపారు. వినియోగదారుల వ్యయంలో మందగమనం సంభవించే అవకాశముందని, ముఖ్యంగా ఆర్థిక పరిస్థితులపై తీవ్ర అనిశ్చితి కొనసాగుతోందని వ్యాపార వర్గాల్లో అంచనాలు నెలకొన్న సమయంలో ఫెడ్ చైర్మన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ ప్రభుత్వ విధానాలు ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతాయో అన్న అంశంపై స్పష్టత వచ్చే వరకు ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించడంలో ఏ మాత్రం తొందర పడబోమని పావెల్ స్పష్టం చేశారు. కానీ ట్రంప్ త్వరగా వడ్డీరేట్ల కోతను కోరుకుంటున్నారు. ఇమిగ్రేషన్, టాక్సేషన్, నియంత్రణలు, టారిఫ్ వంటి విధానపరమైన మార్పుల వల్ల ఆర్థిక వ్యవస్థపై కలిగే ప్రభావం పట్ల ఫెడరల్ రిజర్వ్ స్పష్టత కోరుతోందని పావెల్ పేర్కొన్న మరుసటి రోజే ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు (ఇసిబి)ఎప్పుడో రేట్లు తగ్గించిందని ట్రంప్ అన్నారు. ఇకనైనా పావెల్ రేట్ల కోతకు పూనుకోవాలని సూచించారు. ఫెడరల్ రిజర్వ్ చైర్మన్‌గా జెరోమ్ పావెల్ తొలగింపు త్వరగా జరగకూడదని భావిస్తున్నట్లు ట్రంప్ పరోక్షంగా హెచ్చరిం చారు. పావెల్ పదవీ కాలం 2026 చివరి వరకు ఉంది. ఆయనను 2017లో ట్రంప్ ప్రతిపాదించారు. త్వరలో 2022లో బైడెన్ మరో నాలుగేళ్ల పాటు ఫెడ్ చైర్మన్‌గా కొన సాగించారు.



## సివిలియన్ హెలికాప్టర్లకు డిమాండ్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 18:** భారత్‌లో వచ్చే ఐదేళ్లలో సివిలియన్ హెలికాప్టర్ల సంఖ్య రెట్టింపు అవుతుందని ఎయిర్‌బస్ హెలికాప్టర్స్ అంచనా వేసింది. మెడికల్ ఎమర్జెన్సీలు, డిజాస్టర్ రిలీఫ్, లా ఎన్‌ఫోర్స్‌మెంట్, టూరిజం రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతుండడం ఇందుకు కారణమని తెలిపింది. ఇది కీలకమైన సేవల కోసం హెలికాప్టర్లపై ఆధారపడడాన్ని సూచిస్తుంది. దేశంలో ప్రస్తుతం 250 సివిల్ హెలికాప్టర్లున్నాయి. ఇది ప్రపంచ సివిలియన్ ఫ్లీట్‌లో సుమారు ఒక శాతంగా ఉంది. ఈ వాటా ప్రస్తుతానికి స్వల్పంగానే ఉన్నప్పటికీ, దేశంలోని వైవిధ్యమైన భౌగోళిక పరిస్థితులు కారణంగా ఎయిర్‌బస్ హెలికాప్టర్లకు అపారమైన మార్కెట్ ఉంటుందని అంచనా వేస్తుంది. కొండ రాష్ట్రాలు, మారుమూల ప్రాంతాలు, ప్రకృతి వైపరీత్యాలకు గురయ్యే ప్రాంతాల్లో హెలికాప్టర్ కార్యకలాపాలు అధికంగా ఉండే అవకాశం ఉంది. భారత ప్రభుత్వం కూడా ఈ సర్వీసులను ప్రోత్సహిం చేందుకు అనేక కార్యక్రమాలను ప్రారంభించింది. ప్రాంతీయ హెలికాప్టర్ సేవలతో సహా సరసమైన విమాన కనెక్టివిటీని అందించేందుకు ఉడాన్ పథకాన్ని తీసుకొచ్చింది. ప్రాజెక్టు సంజీవని ద్వారా మారుమూల ప్రాంతాల్లో వేగవంతమైన వైద్య సహాయం అందించేందుకు చర్యలు చేపడుతుంది. కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేకంగా హెలిపోర్టులను ఏర్పాటు చేసేందుకు మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తున్నారు. ఎయిమ్స్ రిషికేశ్‌లోహెలికాప్టర్ అంబులెన్స్ సర్వీసులకు ఆదరణ పెరిగింది. ఇక్కడ ఎయిర్‌బస్ హెచ్125 హెలికాప్టర్ అత్యవసర వైద్య సేవల కోసం సిబ్బందిని, రోగ్యులను తరలిస్తున్నారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.